తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ : fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-9-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 223 పేజీలు: 12 వెల: 6.50




SHOWROOM: ANDHRA PRADESH: RENAULT VIJAYAWADA Ph: 9667333486.



కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మశ్రీ, కలెక్టర్ షణ్మోహన్ తదితరులు

## సముద్ర తీర ప్రాంత గ్రామాలకు రక్షణ గోడ

# రూ. 323 కోట్లు అంచనా: కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** గత నాలుగు రోజులుగా ఉప్పాడ కొత్తపల్లి మండలం సుబ్బంపేట గ్రామంలో సముద్రపు అలల తీవ్రత పెరిగి, గ్రామంలోకి నీరు చేరిన నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్,ఎమ్మెల్యే శ్రీ పద్మశ్రీ ఉప్పాడ శివారు సుబ్బంపేట గ్రామాన్ని సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షి చారు. గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామస్తులకు తాత్కాలిక సహాయం అందించడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి సారించినట్లు తెలిపారు. గ్రామంలో నిలిచిపోయిన నీటిని బయటకు పంపేందుకు ఇప్పటికే అధికారులు చర్యలు చేపట్టారని, ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు తక్షణ పరిష్కారాలపై ప్రత్యేక దృష్టి సారించామని ఆయన తెలిపారు. అలల తీవ్రతకు దెబ్బతిన్న ప్రస్తుత రక్షణ గోడలోని రాళ్లను యుద్ధప్రాతిపదికన తిరిగి ఏర్పాటు చేయడంతో పాటు, అదనంగా కొత్త రాళ్లను వేసి గోడ ఎత్తును పెంచడం ద్వారా అలల ప్రభావాన్ని సమర్థవంతంగా తగ్గించవచ్చన్నారు. సుబ్బంపేట సహా తీర ప్రాంత గ్రామాలకు శాశ్వత రక్షణ కల్పించే లక్ష ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో రూ.323 కోట్లతో పటిష్టమైన రిటైనర్ వాల్ (రక్షణ గోడ) నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయబడ్డాయన్నారు. ఈ రక్షణ గోడ నిర్మాణం పూర్తయితే, సుమారు 3040 సంవత్సరాల పాటు తీర ప్రాంత గ్రామాలకు పూర్తి రక్షణ లభిస్తుందన్నారు. సుమారు 10 కిలోమీటర్ల మేర తీరం పొడవునా అలల ఉధృతి ఉన్నప్పటికీ, ప్రస్తుతం సుబ్బంపేట గ్రామం ఎక్కువగా ప్రభావితమైందని, మాయాపట్నం వద్ద పరిస్థితిని కూడా పరిశీలించామని,గతంలోనూ ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. ఈ అలల ఉధృతికి కారణమైన సాంకేతిక అంశాలను సమీక్షి ంచి, యుద్ధప్రాతిపదికన పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి.కృష్ణారావు, డీపీవో వి.రవికుమార్, ఏడి కరుణాకర్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణన్ పదవీ స్వీకారం

>> 152 ఓట్ల మెజార్టీతో గెలిచిన సంగతి తెలిసిందే. మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ పదవినుంచి దిగిపోయిన కారణంగాజరిగిన ఎన్నికలో రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. ప్రమాణస్వీకారానికి ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా, మాజీ ఉపాధ్య క్షులు హమీద్ అన్సారి, వెంకయ్యనాయుడు, జగదీప్‌థన్‌కడ్ వంటిప్రముఖులు హాజరయ్యారు. పదవినుంచి వైదొలిగిన తర్వాత మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్‌దన్‌ఖడ్ తొలిసారిగా బయటకనిపించారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ ఎంపి లోక్‌సభలో ఇండియా కూటమి నాయకుడు రాహుల్‌గాంధీ హాజరుకాలేదు.

ఆయన ప్రస్తుతం గుజరాత్ పర్యటనలో ఉన్నట్లు తేలింది. ఇదిలా ఉండగా ఉపరాష్ట్రపతి ఎన్నిక ఎన్డీయే అభ్యర్థినే వరిస్తుందని ముందునుంచీ ఊహించినదే. బిజెపిఆధ్వర్యంలోని ఎన్డీయేకు 427మంది ఎంపిలు ఉంటే అదనంగా వైఎస్ ఆర్‌సి ఎంపిలు 11 మంది ఉన్నారు. దీనితో మెజార్టీ మార్కు 377 ను అధిగమించింది. ఉపరాష్ట్రపతిగా ఎన్నికవడంతోనే ప్రస్తుతం కొనసాగుతున్న మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాధాకృష్ణన్ రాజీనామాచేసారు. కోయంబత్తూరునుంచి రెండుపర్యాయాలుఎంపిగాఉన్న రాధాకృష్ణన్, బిజెపి తమిళనాడు చీఫ్‌గాకూడా పనిచేసారు. జనసంఘ్ నుంచి ప్రజాజీవితంలోకి వచ్చిన రాధాకృష్ణన్ ఆర్‌ఎస్‌ఎస్‌కు ముందునుంచి విధేయునిగా ఉన్నారు.



శుక్రవారం గుజరాత్‌లోని కేశోద్ ఎయిర్‌పోర్టులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌కు స్వాగతం పలుకుతున్న కార్యకర్తలు

# బిసిల రక్షణ చట్టం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

>> రాష్ట్రంలోని శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఓసిల్లో చేరుస్తున్నారంటూ వైసీపీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు. కులాల మధ్య చిచ్చు రేపుతూ జగ్గిరెడ్డి అవగాహన రాహిత్యంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సుభాష్ మండిపడ్డారు. వైసీపీ జిల్లా అధ్యకుడిగా ఉన్న వ్యక్తికి కనీస అవగాహన లేకుండా మాట్లాడడం శోచనీయమన్నారు. శెట్టి బలిజల గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీ నాయకులకు లేదని సుభాష్ స్పష్టం చేశారు. బిసిల రక్షణకోసం ప్రత్యేక చట్టం తీసుకు రావాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. బీసీల రక్షణ చట్టంపై ఇప్పటికే పలుమార్లు బిసి మంత్రులు, శాసనసభ్యులతో సమావేశం నిర్వహించామన్నారు. స్థానిక సంస్థల్లో బిసిల రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిన వైసీపీ నేడు బీసీల పట్ల మొసలి కన్నీరు కారుస్తోందన్నారు. బీసీలకు అగ్రతాంబూలం ఇచ్చిన పార్టీ తెలుగుదేశమని, బార్లు, వైన్ షాపుల్లో శెట్టిబలిజలకు 10 అవకాశం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ బంపర్ హిట్ కావడంతో వైసీపీ నాయకులకు దిమ్మతిరిగి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని దుయ్య బట్టారు. యూరియా పై కూడ రైతుల్లో అనవసరం భయాందోళనలు కల్పించి దుష్ప్రచారానికి వైసీపీ తెర తీసిందని మంత్రి సుభాష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనదక్షత వల్ల రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందనడం పూర్తిగా అవాస్తవమన్నారు. కేవలం రైతులను భయాందోళ నలకు గురిచేసి రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ విష ప్రచారానికి తెరలేపిందని సుభాష్ వెల్లడించారు. జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏటా సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ ఖరీఫ్ సీజన్‌లో 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తెచ్చామని ఆయన వివరించారు. ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712 టన్నులు, ఈ నెలలో మరో 94,482 టన్నులు సరఫరా చేశారని తెలిపారు. వాస్తవాలు తెలియకుండా వైసీపీ పేటీఎం బ్యాచ్ తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్ రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ తప్పుడు ప్రచారాలు, డ్రామాలకు తెరలేపింది, ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారన్నారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో కలిపే విషయమై మంత్రి స్పందిస్తూ ప్రజాభిప్రాయాన్ని స్వీకరించి అధిష్టానానికి తీసుకెళ్తానన్నారు. బీసీల ఉన్నతి కోసం ప్రవేశపెట్టిన ఆదరణ పథకాన్ని గత వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, కూటమి ప్రభుత్వం ఆ పథకాన్ని తిరిగి రూ.1000 కోట్లతో పునరుద్ధరించామన్నారు. బీసీలను అన్ని రంగాల్లో రాజకీయంగా సామాజికంగా, ఆర్థికంగా అణగతొక్కి ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. అలాగే గత వైసిపి కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. డూప్లికేషన్ పేరుతో కార్మికులకు దక్కాల్సి న సంక్షేమ పథకాలు అందకుండా చేసిందన్నారు. కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అన్ని జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ డిస్పెన్స రీలు ఏర్పాటుకు కృషి చేస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కుడిపూడి సత్తిబాబు, కూటమిపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భాగస్వామ్యం

>> తెలుగువారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నాఖి అని చంద్రబాబు వెల్లడించారు. ఏ ఏడాదికి ఆ ఏడాది ప్రణాళికలు రూపొందించుకున్నామని తెలిపిన చంద్రబాబు.. ఈ సంవత్సరం డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగామని చెప్పారు.2028-29 నాటికి రూ.29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలం.. 2029-2034 నాటికి రూ.57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు ఉన్నాయి. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుందిఖి అని చంద్రబాబు స్పష్టం చేశారు.2028-29 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5,42,985కి సాధిస్తామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. 2029-2034 నాటికి తలసరి ఆదాయం రూ. 10,55,000కి సాధించగలం. ఇదేమీ అసాధ్యం కాదు.. నిర్దిష్టమైన ఆలోచనతోనే ప్రణాళికలు వేశాం. మెగా డ్రీమ్స్ ఉండాలి సంకల్పం ఉండాలి.. అప్పుడు సాధ్యమే అని చంద్రబాబు అన్నారు. విజన్ 2020 డాక్యుమెంట్ సాకారమయ్యాక కూడా విజన్ డాక్యుమెంట్లపై ఇంకా అనుమానాలు సరికాదని చంద్రబాబు అన్నారు.ఖి భారత్ లాంటి దేశాల్లో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా చేయాల్సి న అవసరం ఉంటుంది.సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం చేస్తున్నాం.. అభివృద్ధికి అదే తరహాలో నిధులిస్తున్నాం. రాజకీయాలు ముఖ్యమే కానీ.. సమాజం గురించి కూడా ఆలోచించాలి. రాజకీయాలే ఆలోచించి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి జరిగేది కాదు.. విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావుఖి అని చంద్రబాబు అన్నారు. హైటెక్ సిటి రాకముందు హైదరాబాద్ ఎకరం రూ.లక్ష ఉండేది.. ఇప్పుడు రూ.100 కోట్లకు చేరింది. పరిశ్రమలు, అభివృద్ధితో భూమి విలువ పెరుగుతుంది. అమరావతి రైతులకు అన్యాయం జరగదు. అమరావతి అభివృద్ధి అనేది కంటిన్యూగా ఉంటుంది. అభివృద్ధిని కొంత మేరకే పరిమితం చేస్తే,అమరావతి ఓ చిన్న మున్సిపాల్టీగా మిగిలిపోతుంది. హైదరాబాద్ తరహాలో అమరావతి కూడా మహానగరంగా మారుతుంది. గుంటూరు-విజయవాడ- తెనాలిగ్రామాలు కలిస్తేనే మహానగరంగా మారుతుంది. భూములిచ్చిన వారిని ఆదుకుంటాం..విస్తరణ విషయంలోనూ ఏ మాత్రం ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తాం. ఇప్పుడు ఉండే భూమి ఇప్పటికే సరిపోతుంది.. అవసరమైన మేరకు రైతులతో మాట్లాడి అమరావతిని అభివృద్ధి చేస్తాం. క్వాంటం వ్యాలీకి శ్రీకారం చుట్టాం... క్వాంటం కంప్యూటింగ్ కు అవసరమైన అనుబంధ సంస్థలు పెట్టడానికి పలు సంస్థలు ముందుకు వచ్చాయి. అలాగే జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ విద్యా సంస్థలు కొన్ని ఉన్నాయి... ఇంకొన్ని రాబోతున్నాయి.ఒకప్పుడు రాయలసీమలో 10 ఏళ్లల్లో 8 ఏళ్లు కరవు ఉండేది. ట్యాంకర్లల్లో నీళ్లు తీసుకెళ్లాల్సి న పరిస్థితి రాయలసీమలో ఉండేది. దేశంలో ఇప్పటికీ అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంతపురం... కానీ నీళ్లను ఇవ్వడంతో అక్కడ పరిస్థితి మారింది. కోస్తా జిల్లాల కంటే అనంతపురం జిల్లానే జీఎస్డీపీలో టాప్ పొజిషన్లో ఉంది. హార్టికల్చర్ సాగు వల్లే ఇది సాధ్యం.నీళ్లు లేకపోయినా ఫర్వాలేదు.. రోడ్లు లేకపోయినా ఫర్వాలేదంటే..మనం ఇక్కడే ఉంటాం. పైగా వృధా జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని చెబుతున్నాం. పెద్ద పెద్ద సంస్థలన్నీ సొంత డబ్బులతో పెడుతున్నారా? బ్యాంకుల నుంచి రుణాలు తెచ్చుకుంటున్నారు.పెట్టుబడులు పెడుతున్నారు. ప్రభుత్వం కూడా అదే తరహాలో ప్రాజెక్టులు చేపడుతోంది. చిన్న చిన్న విషయాల్లో ఆలోచనలతోనే ఆపేస్తే ఇక్కడితోనే ఆగిపోతాం. ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో నాడు నేను తీసుకున్న నిర్ణయాల వల్లే రైతు కూలీల పిల్లలు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు అయ్యారు. పలు అంశాలపైన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు.

# వచ్చే మూడేళ్లలో అన్ని ఇళ్లకు మంచినీరు

>> అమలు చేస్తున్న చెత్త నిర్వహణపై అమలు చేస్తున్న విధానాలు ఇక్కడ కూడా అమలు చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. అందులో భాగమే రాష్ట్రంలో పెద్ద నగరాల్లో డంపింగ్ యార్డులు లేకుండ వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి చెత్తను బర్న్ చేసి విద్యుత్ ను ఉత్పత్తి చేయగలుగుతున్నామని మంత్రి నారాయణ తెలిపారు. మృత స్కీం టెండర్లను త్వరలో పిలవనున్నామని మంత్రి నారాయణ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర డైరక్టర్లు తమ శక్తి మేర పనిచేయాలని, నూతన డైరక్టర్లు వారి ప్రాంతాల్లో వేస్ట్ మేనేజ్ మెంట్‌పై దృష్టి సారించాలని, చెత్త నుండి సంపద సృష్టి పై అవగా హన పెంచుకోవాలని సూచించారు.స్వచ్ఛ ఆంధ్ర ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చెత్త మీద సైతం పన్ను వేసిందని, కాని కూటమి ప్రభుత్వం చెత్త పన్ను తొలగించి ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడానికే ఉందని నిరూపించిందని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం,మంత్రి నారాయణ కృషితో దేశం లోనే అత్యంత ఉత్తమ నగరాలుగా మన రాష్ట్రంలోని ఐదు నగరాలు టాప్ లో నిలిచాయన్నారు. దీంతో జాతీయ స్థాయిలో మన రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. నేపాల్‌లో చిక్కుకున్న మన రాష్ట్ర పౌరులను 48 గంటలపాటు శ్రమించి మన రాష్ట్రానికి విజయవంతంగా తీసుకురాగలగటంలో మంత్రి లోకేష్ చేసిన కృషి మహోన్నతమైనదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రకు పెద్దపీట వేస్తూ తాను సైతం స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలిడమే కాకుండ కార్యక్రమం విజయవంతం చేయడంలో చూపుతున్న శ్రద్ధ ఎనలేనిదని కొనియాడారు. స్వచ్ఛ ఆంధ్ర సాధనలో అందరం ఒక కుటుంబంలా టీమ్ వర్క్ చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెంకటరాజు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఒక విజన్ తో పనిచేస్తాడని, ఆయన ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. స్వచ్ఛత అనేది మన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛతా హీ సేవా అనే కార్యక్రమం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్నా మన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 17న రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించనున్నామని, అలాగే ఈ నెల 25న ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాత్ అనే కార్యక్రమం లో భాగంగా ప్రతి ఒక్కరూ శ్రమదానం చేయాలని కోరారు. అదేవిధంగా అక్టోబర్ 2న స్వచ్ఛ భారత్ దివాస్‌ను పెద్ద ఎత్తున నిర్వహించనున్నామన్నారు.



శుక్రవారం తిరుమలలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు శ్రీవారి చిత్రపటం బహూకరిస్తున్న అదనపు ఇఒ వెంకయ్య చౌదరి

# దేశప్రజలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలి

## శ్రీవారి సేవలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**తిరుమల,సెప్టెంబరు 12ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ అమలుచేస్తున్న సంక్షేమపథకాలతో భారతప్రజలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ఆకాంక్షించారు. దేశప్రజలకు సేవలందించేందుకు మరింత శక్తిని ప్రసాదించాలని తిరుమలేశుని వేడుకున్నారు. దేశప్రజలు సిరిసంపదలతో,సుఖశాంతులతో వుండేలా ఆశీర్వదించాలని స్వామిని కోరుకు న్నారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. సామాన్యభక్తురాలిలాగే వైకుంఠం-1 క్యూకాంప్లెక్స్ నుండి మహాద్వారం వద్దకు విచ్చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ మురళీకృష్ణ, బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్ల, భానుప్రకాశ్‌రెడ్డి,డిప్యూటీ ఇఒలు లోకనాథం, భాస్కర్ స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ఆలయంలోనే కొద్దిసమయం గడిపారు.హుండీలో కానుకలు సమర్పించారు. రంగనాయకులమం డ పంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.ఆలయ అర్చకులు, టిటిడిఅదనపు ఇఒ వెం కయ్యచౌదరి స్వామివారి తీర్థప్రసాదాలుఅందజేశారు.శేషవస్త్రంతో సత్కరించి, చిత్రపటాన్ని బహుకరించారు.

# అదుపులో డయేరియా

>> రాజరాజేశ్వరి పేటలో డయేరియా పూర్తిగా అదుపులో ఉందన్నారు.ఈ ప్రాంతంలో తాను పర్యటించానన్నారు.రోగపీడితులందరికి వైద్య అందుతుందన్నారు.అక్కడ నీటి కాలుష్యం వలన డయే రియా ప్రబలలేదని ప్రాథమిక నివేదికలు తెలిపాయన్నారు.ఆయినా మళ్ళీ నీటి పరీక్షలు నిర్వహిస్తు న్నామన్నారు. డయేరియా వలన ఎవ్వరు మరణిం చలేదన్నారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామ దేవినేని వెంకటరమణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో 100 పడకల విస్తరణ కోసం భూమి పూజ కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్,, విజయవాడ పార్ల మెంటు సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) ఏపీ ప్రభుత్వ విప్, తంగిరాల సౌమ్యతో కలిసి చేసారు. శంకుస్థాపన శిలా పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం పీపీపీ విధానంలో 10 వైద్య కళాశాలలను నిర్మిస్తుందన్నారు.గత సీఎం జగన్ మెడికల్ కళాశాల నిర్మిస్తామని ప్రకటించి,భవన వసతులు,ఇతర మౌలిక సదుపాయాలు లేకుండా చేసారన్నారు.ఫలితంగా పలువురు విద్యార్థులు సీట్లు కోల్పోవాల్సి వచ్చిందన్నారు.మెడికల్ కాలేజీల నిర్మాణానికి తమ ప్రభుత్వం పిలిచిన టెండర్లు ఆపే దమ్ము జగన్‌కు లేదన్నారు.వైద్య రంగానికి సీఎం చంద్రబాబు పూర్తి స్థాయిలో ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. అనతి కాలంలోనే నందిగామ హాస్పిటల్ అభివృద్ధిని శరవేగంగా పరుగులు పెట్టిస్తామని పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు అనునిత్యం అభివృద్ధి కోసం తనతో చర్చలు జరుపుతారని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ,ఈ ఆసుపత్రి శంకుస్థాపన 1998 సెప్టెంబర్ 10న జరిగిందని, ఆనాటి శాసనసభ్యులు స్వర్గీయ దేవినేని వెంకటరమణ దూరదృష్టి మరియు ప్రజాసేవా భావనతో ఈ ప్రాజెక్ట్ మొదలైందని గుర్తు చేశారు. దేవినేని ప్రయత్నాలతో డివిఆర్ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ నిర్మాణం మొదలైంది. కానీ, దురదృష్టవశాత్తు వారు మరణించిన తర్వాత, 1999 డిసెంబర్ 2న ఆసుపత్రి ప్రారంభోత్స వం జరిగింది. ఆనాటి ఎమ్మెల్యే, ప్రస్తుత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు దీనిని ప్రారం భించారని తెలియజేశారు. ముఖ్య అతిథిగా అప్పటి విజయవాడ పార్లమెంట్ సభ్యులు గద్దె రామ్మోహన్ రావు గారు హాజరయ్యారు అని ఆమె తెలిపారు. గత వైసీపీ పాలకుల రాక్షస పాలన కారణంగా 100 పడకల ఆసుపత్రి ప్రాజెక్ట్ అటకెక్కిందని, దానిని తిరిగి ఈ రోజు శంకుస్థాపన చేయడానికి ముఖ్యంగా సహకరించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎంపీ కేశినేని శివనాద్ చిన్నికి పేరుపేరునా ధన్యవాదాల న్నారు. ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని మాట్లాడుతూ, తన సోదరి తంగిరాల సౌమ్య హాస్పిటల్ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ఆమె అని నిత్యం అభివృద్ధికై తన ప్రజల యోగక్షే మాల కోసం పరితపిస్తారు. ఇటువంటి నేత ఉండటం అదృష్టం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, మున్సి పల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి,లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, పిట్టల శ్రీదేవి, వివిధహోదాల్లోగల కూటమి నేతలు, ఆసుపత్రి అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. హాస్పిటల్‌లో రాబోయే కాలంలో కావలసిన సదుపాయాలు, వస తులనిమిత్తం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లేఖతో కూడిన వినతి పత్రాలను మంత్రికి అందజేసారు.

## వారం - వర్జ్యం

13-09-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
షష్ఠి ఉ.7.24, సప్తమి తె.4.05
కృత్తిక ఉ.10.12
వర్జ్యం : రా.1.12-2.43
దు.తె.5.56-ఉ.7.33
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థికంగా చెప్పకోదగిన లాభాలు ఉండకపోయిన లోటు వుండదు.

**వృషభం :** సంతాన పరంగా విశేష శ్రద్ధను కనబరుస్తారు. ఖర్చులు అదుపు చేయలేకపోతారు.

**మిథునం:** బంధువుల రాకపోకలు, పూర్వం మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవలసిన రావల్సివస్తుంది.

**కర్కాటకం :** బాధ్యతలు వరుసగా నిర్వహించవలసి రావడం ఆర్థికంగా వెనుకబాటుకు కారణం అవుతాయి.

**సింహం:** అధిక ప్రయోజనాలు కలిగి చౌకగా వచ్చే వస్తువులను కొనుగులు చేస్తారు.

**కన్య :** చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి.

**తుల :** ఎంతటివారినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుంటారు. వస్త్రాల కొనుగోలు.

**వృశ్చికం:** సన్నిహితుల సాయంతో ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**ధనుస్సు:** చాకచక్యంగా శత్రువులను సైతం మిత్రులుగా మార్చుకుంటారు. శుభవార్తలు.

**మకరం:** నూతన పెట్టుబడులకు తగిన సహాయం అందుతుంది. అనుకోని విధంగా కాంట్రాక్టులు దక్కుతాయి.

**కుంభం:** తగాదాలకు, వివాదాలకు దూరంగా ప్రశాంతతంగా కాలం గడుపుతారు.

**మీనం :**ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వేదాంత ధోరణి అలవరచుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నేతన్నలకు ఆప్కో బకాయిల చెల్లింపు

>>రూ.61,07,690లు, విజయవాడ డివిజన్లో ఉన్న 21 సొసైటీలకు రూ. 48,29,780లు చెల్లించారు.తిరుపతి డివిజన్లో ఉన్న 17 సొసైటీలకు రూ.36,64,628 లు, కడప డివిజన్లో ఉన్న 5 డివిజన్లకు రూ.40,30,894లు బకాయిలు విడుదల చేశారు. కర్నూలు డివిజన్ లో ఉన్న ఏడు సొసైటీలకు రూ.2,98,472ల మొదటి విడత బకాయిలు చెల్లించారు.

# ఎరువుల కొరతలేదు

>> రవాణా దశలోఉందన్నారు. 1,06,412 మెట్రిక్ టన్నుల యూరియా పలు పోర్టులు, తయారీసంస్థల ద్వారా రాష్ట్రా నికి సెప్టెంబర్ నెలాఖరకు చేరుకుంటాయని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించిన కేంద్రం రాష్ట్రానికి మరో 24,894 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించారని, ఈనెల 15 తేదీ నుండి 22వ తేదీ లోపు విశాఖపట్నం పోర్టుకు యూరియా చేరుకుంటుందని తెలిపారు. ఈ యూరియా నిల్వలతో కరీఫ్ సీజన్ కు సరిపడా యూరియా అందరికి లభిస్తుందని, రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరయా కొరత అనే మాట వినిపించదని అచ్చెన్నాయుడు అన్నారు.

# జగన్ మాటల్లో ఆలోచన శూన్యం

>> సవాళ్ళయిన తట్టుకునే దిశలో ఉందన్నారు.చంద్రబాబు ఏపీ అభివృద్ధిని గాడి పెటా ్టరన్నారు.ఆయన తీసుకునే ప్రతి నిర్ణయానికి కూటమి పక్షాలు సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు.ప్రతి అంశంలోనే చంద్రబాబు సమన్వయంతో వ్యవహరిస్తారన్నారు.

# లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం

## మాజీ డిప్యూటీ సిఎం నారాయణ స్వామి మొబైల్‌ను ఎఫ్ఎస్ఎల్‌కి పంపేందుకు ఏసీబీ కోర్టు అనుమతి

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ కీలక నేత నారాయణ స్వామి మొబైల్‌ను ఎఫ్ఎస్ఎల్‌కి పంపేందుకు ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో నారాయణ స్వామి కాల్ డేటాతో పాటు, బ్యాంక్ లావాదేవీలపై ఫోకస్ పెట్టారు సిట్ అధికారులు. గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా పనిచేశారు నారాయణ స్వామి. ఇప్పటికే లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి నారాయణస్వామిని విచారించారు సిట్ అధికారులు. నారాయణ స్వామి మొబైల్‌లో కీలక ఆధారాలు లభిస్తాయని సిట్ అధికారులు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తున్నారు.ఇక ఈ కేసులో నారా యణ స్వామిని సిట్ అధికారులు మూడు సార్లు వరకు వర్చు వల్‌గా విచారణ జరిపారు.ఈ సందర్భంలో సిట్ విచారణకు సహకరిస్తానని స్వామి వెల్లడించారు, విచారణ సందర్భంగా నారాయణ స్వామి తమకు సహకరించలేదని,డొంక తిరు గుడుగా మాట్లాడారని సిట్ అధికారులు ఆరోపిస్తున్నారు.ఈ క్రమంలో సిట్ అభ్యర్థన మేరకు స్వామి మొబైల్‌ను ఎఫ్ఎస్ఎల్‌కి పంపేందుకు ఏసీబీ కోర్టు అనుమతించింది.

# మరో మూడు రోజులు వర్షాలు

**విజయవాడ,సెప్టెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా మీదుగా సముద్ర మట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలియజేశారు. దీని ప్రభావంతో రాబోయే రెండు ,మూడు రోజుల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. ఈ కారణంగా రాష్ట్రంలో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. తీర ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు వాతావరణ శాఖ తెలిపింది. రానున్న రెండు రోజుల్లో ఇది పశ్చిమ వాయవ్యదిశగా పయనించేఅవకాశం ఉన్నట్లు తెలి పారు.అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు ఏపీలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# తురకపాలెం మరణాలపై వారంలోగా నివేదిక అందజేయాలి

## అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశం

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** తురకపా లెంలో మరణాలకు దారితీసిన కారణాలపై సమగ్ర నివేదికను వారంలోగా అందజేయాలని ఉన్నతాధికారులను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. తురకపాలెంలో సీనియర్ వైద్యుల పర్యవేక్షణ కొనసాగుతూనే ఉండాలని సూచించారు. తురకపాలెంలో నమోదైన వరుస మరణాల గురించి జిల్లా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో విఫలం చెందారన్నారు. ఎ.ఎన్.ఎం.లు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లే సమయంలో జ్వరపీడితులు ఎక్కువగా ఉంటే ఆ సమాచారం జిల్లా అధికారుల ద్వారా రాష్ట్ర అధికారులకు వెంటనే అందే వ్యవస్థ (సర్వైలైన్స్) ను శాఖాపరంగా పటిష్టం చేయాల న్నారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మధ్యాహ్నం గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలో మరణాలకు దారితీసిన కారణాలు, స్థానికుల నుంచి సేకరించిన రక్త నమూనాలు, వాటి ఫలితాల గురించి రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్, ఇతర అధికారులు మంత్రి సత్యకుమార్ యాదవ్ కు వివరించారు. తురకపాలెంలో 2018 మంది 18ఏళ్లు పైబడిన వారు న్నారు. వీరిలో 1,501 మంది స్థానికంగా ఉన్నారు. ఉన్న 1501 మందికి 42 రకాల పరీక్షలు చేశాం. 1,501లో 109మంది జ్వర పీడి తుల రక్త నమూనాలు సేకరించాం.

: fb.com/vaartha Digital
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

విజయవాడ
13-9-2025
శనివారం సంపుటి: 31 సంచిక: 223
పేజీలు: 12
వెల: 6.50

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో ప్రజలకు భాగస్వామ్యం

## ఏ వ్యవస్థను ప్రైవేటుకు అప్పగించడం లేదు.. నాలుగోసారి కూడా ప్రధాని మోడీయే.. గుంటూరు, విజయవాడ, తెనాలి గ్రామాలు కలిస్తేనే అమరావతి మహానగరం

## వచ్చే దశాబ్దంలో అద్భుతాలు జరుగుతాయి: సిఎం చంద్రబాబు




**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఏవ్యవస్థను తాము ప్రైవేటు రంగానికి అప్పగించడం లేదని సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.పీపీపీ విధానం అంటే ఆయా రంగాల్లో ప్రైవేటు భాగస్వామ్యం,అంటే ప్రజా సహకారం తీసు కుంటున్నారు.పీపీపీ పద్ధతిలో ఏదీ చేసినా అధిపత్యం,నిర్వహణ ప్రభుత్వానిదన్నారు. అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామన్నారు.మెడికల్ కాలేజీలు కట్టకుండా కట్టేశామని చెబుతున్నారు. మేం వైద్యకళాశాలను ప్రైవేట్ వారికి అప్పజెప్పడం లేదు. పీపీపీ పద్ధతినే నిర్మాణం చేపడుతున్నాం. ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు. నిర్వహణ ప్రభుత్వానిదేనన్నారు. భారతదేశానికి నాలుగోసారీ ప్రధానిగా నరేంద్ర మోదీనే ఉంటారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. వచ్చే దశాబ్దంలో ఏపీతోపాటు, దేశంలో అద్భుతాలు జరుగుతాయని ఆయన అన్నారు. చంద్రబాబు తన మాటల్లో ఇలా వివరించారు. ఒక సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన ఓ సామాజిక మీడియాసంస్థ నిర్వహించిన కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు.

వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ రూపురేఖలు ఎలా ఉండబోతున్నాయనే అంశాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నా. 1999లో గెలిచా. 1999 ప్రభుత్వం వచ్చాక ఓ తపనతో పని చేశా. కొంచెం బ్యాలెన్స్ చేయలేకపోయాం. కానీ ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం.. పేదలకు అందిస్తున్నాం. భారత ప్రధానిగా నాలుగోసారి కూడా మోదీనే వస్తారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది. ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు అని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఏపీలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు. విజన్ రూపకల్పన చేయడమే కాదు.. దాన్ని సాధ్యం చేసే దిశగా పని చేయాలని ఆయన సూచించారు. జాతీయస్థాయిలో వికసిత్ భారత్2047, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్లను సిద్ధంచేశామని తెలిపారు. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్ స్టాపబుల్‌గా మారింది. 2038 నాటికి భారతదేశం నెంబర్1 అవుతుంది. ఇందులో >>2



శుక్రవారం ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం అనంతరం రాష్ట్రపతి ముర్ముకు అభివాదంచేస్తున్న దృశ్యం

## భగవంతుని సాక్షిగా.. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ స్వీకారం

### ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము

### హాజరైన ముఖ్యుల్లో ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్, జెపి నడ్డా, మాజీ ఉపరాష్ట్రపతులు ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, హాజరుకాని రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దేశ 15వ ఉపరాష్ట్రపతిగా మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిపిరాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణ స్వీకారంచేసారు. రాష్ట్రపతిభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాధాకృష్ణన్‌చేత ప్రమాణం చేయించారు. ఎర్రటికుర్తాలో అక్కడకు చేరుకున్న రాధాకృష్ణన్ ఇంగ్లీష్‌లో భగవంతునిసాక్షిగా ప్రమాణం చేసారు. 67ఏళ్ల రాధాకృష్ణన్ ఎన్డీయే అభ్యర్థిగా >>2



## నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీలా కర్కి

### కొద్దిమంది మంత్రులతో వెంటనే ప్రభుత్వం ఏర్పాటు

### వచ్చే మార్చి 5న సార్వత్రిక ఎన్నికలు

**ఖాట్మండు, సెప్టెంబరు 12:** నేపాల్‌లోనెలకొన్న జెన్‌జడ్ కల్లోలానికి తెరపడుతోంది. ఉద్యమకారులు ప్రతిపాదించిన సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీలా కర్కినే తాత్కాలిక ప్రధానమంత్రిగా ఎంపికచేసారు.ఉద్యమకారుల్లో చీలికలు వచ్చినప్పటికీ సుశీలాకర్కి పేరుకు మెజార్టీ మద్దతు లభించడంతో అధ్యక్ష భవన్‌లో అత్యవసరంగా జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు రామచంద్రపౌడేల్ ప్రధానిగా కర్కి చేత ప్రమాణం చేయించారు. రాత్రి 9.30గంటలకు ఆమె ప్రమాణ స్వీకారం చేసారు. కొద్దిమంది మంత్రులతో ఆమె ప్రభుత్వంకూడా ఏర్పాటుచేసారు. ఆ వెంటనే కేబినెట్ సమావేశం నిర్వహించి వచ్చే ఏడాదే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. దేశంలోనే మొట్టమొదటి మహిళా చీఫ్‌జస్టిస్‌గా పనిచేసిన మహిళ గానే కాకుండా నేపాల్‌కు మొట్టమొదటి మహిళాప్రధానమంత్రిగా ఇపుడు సుశీల కర్కి రికార్డు నమోదుచేసారు. వచ్చే ఏడాది అంటే 2026 మార్చి ఐదవ తేదీ నేపాల్ సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. అధ్యక్షుడు రామచంద్రపౌడేల్, ఉపాధ్యక్షుడు రామ్‌సహాయ్‌యాదవ్, చీఫ్‌జస్టిస్ ప్రకాష్ మాన్‌సింగ్ రావత్‌లు కూడా ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. అధ్యక్షుడు పౌడేల్, ఆర్మీచీఫ్ జనరల్ అవోక్‌రాజ్ సిగ్దేల్, జన్‌జెడ్ నిరసన ఉద్యమకారుల ప్రతినిధుల మధ్య ఏకాభిప్రాయానికి రావడంతో సుశీలాకర్కిపేరును ప్రధానిగా ప్రకటించారు. గడచిన వారం రోజులనుంచినిరంతరాయంగా జరుగుతున్న ఉద్రిక్తతలు, హింస, ప్రభుత్వ,మంత్రులు,ప్రజాప్రతినిధుల కార్యాలయాలు దగ్ధమయ్యాయి.



## జగన్ మాటల్లో ఆలోచన శూన్యం

### డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆలోచనా శూన్యతతో మాట్లాడుతున్నారని ఏపీడిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఆయన ప్రజలు ఇచ్చిన తీర్పును సైతం గౌరవించలేని స్థితిలో ఉన్నారన్నారు. వైసీపీ అధినేత జగన్‌పై బడిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆయన ఢిల్లీలో శుక్రవారం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మీడియాతో మాట్లాడారు.అస్సలు జగన్‌కు రాజ్యాంగంపై గౌరవం ఉన్నట్లు లేదన్నారు. శాసనసభకు జగన్ రానంటున్నారు కదా అని మీడియా ప్రశ్నిస్తే అసెంబ్లీకి రానని జగన్ చెప్పారా? అసెంబ్లీకి రాకపోవడానికి వైసీపీకి ప్రత్యేక రాజ్యాంగం ఉందేమో?నని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.రాజ్యాంగంపై గౌరవం లేదు.ప్రజల మంచి చేయాలనే ఆలోచన లేదు.అవినీతిపై ఉన్న శ్రద్ధ ప్రజల క్షేమంపై లేదన్నారు.ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఆయన సద్వినియోగం చేసుకోలేదన్నారు.అందుకే ప్రజలు ఆయనను తిరస్కరించారన్నారు.జగన్ ప్రతిపక్ష హోదా సాధించలేకపోయారని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అంతర్జాతీయంగా ముందుకు దూసుకుని వెళ్తుందన్నారు. ఎటువంటి >>2

## ఎరువుల కొరతలేదు

### మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు. ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. నేడు ఆయన విజయవాడలోని క్యాంప్ ఆఫీస్ లో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా, డీఏపీ,పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్ని రకాల ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని ఆయన తెలిపారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలను పరిశీలిస్తూ, కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులతో ప్రతిరోజూ సమీక్షలు జరుగుతున్నాయి. మార్కెట్‌లో ఎరువుల కొరత లేకుండా,రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరాలు కొనసాగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా చూడటమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే రైతుల సమస్యల పరిష్కారం మా మొదటి కర్తవ్యం అని మంత్రి స్పష్టం చేశారు. ఎరువుల కొరత పేరుతో రైతులను మోసం చేయాలనుకునే డీలర్లు,డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకుం టామని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. రైతులసమస్యలు వెంటనే పరిష్క రించేలా జిల్లాకలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులు 24 గంటలు పనిచేస్తున్నా రని తెలిపారు.రాష్ట్రంలోని సహకార సంస్థలు, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ వ్యాపారుల వద్ద 82,054 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. వివిధపోర్టుల నుండి, తయారీ సంస్థల నుండి 29,236,మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలకు >>2

## అదుపులో డయేరియా



శుక్రవారం నందిగామలో 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సత్యకుమార్. చిత్రంలో ఎంపి కేశినేని చిన్ని, విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తదితరులు

### ఆ వ్యాధితో ఎలాంటి మరణాలు లేవు..

### ఆరోగ్యరంగంలో ప్రయోగాత్మక సంస్కరణలు

### పిపిపి విధానంలో 10 వైద్యకళాశాలలు

### నందిగామలో 100 పడకల ఆస్పత్రికి మంత్రి సత్యకుమార్ శంకుస్థాపన

**విజయవాడ,సెప్టెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆరోగ్యరంగంలో ప్రయోగాత్మకంగా చేపట్టిన సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేసారు.క్షేత్రస్థాయి నుంచి బోధనాస్పత్రుల వరకు రోగులకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయన్నారు. వైద్యరంగంలో మందులకు కొరత లేదన్నారు. తరుణ వ్యాధుల ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విలేజీ క్లినిక్‌ల నుంచి పీహెచ్‌సీలు,సీహెచ్‌సీలు,ఏరియా ఆస్పత్రులకు అత్యాధునీక భవన వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.తురక పాలెంలో అనారోగ్య సమస్యలు.పలువురి మృతిగల కారణాలపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి పెట్టిందన్నారు. అక్కడిప్రజలకు అన్ని రకాల పరీక్షలు చేయిస్తున్నామన్నారు.నివేదికలు రాగానే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విజయవాడ >>2

## నేతన్నలకు ఆప్కో బకాయిల చెల్లింపు

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నేతన్నలకు మేలు చేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. తాజాగా చేనేతలకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఆప్కో ద్వారా నేతన్నలకు పడిన బకాయిల్లో 20 శాతం మేర చెల్లించాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఈ మేరకు రూ.2,00,32,615.41లను ఆప్కో అధికారులు శుక్రవారం విడుదల చేశారు. 2024 సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన సీఎం

### మొదటి విడతగా రూ.2కోట్లు పైగా ఇస్తాం: మంత్రి సవిత

### 7 డివిజన్లలో 84 సొసైటీల బ్యాంకు ఖాతాల్లో బకాయిల జమ



చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేనేత పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొచ్చింది. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయాలు పెంచేలా జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో చేనేత బజార్లు నిర్వహిస్తోంది. టాటా తనేరియా, ఆద్యం బిర్లా గ్రూప్, తమిళనాడుకు చెందిన కో ఆప్టెక్స్ తోనూ ఒప్పందం చేసుకుంది. 93 వేల చేనేత కుటుంబాలుకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 11,488 మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తోంది. 50 ఏళ్లు నిండిన 92,724 మంది చేనేతలకు రూ.4 వేల చొప్పున పెన్షన్ అందజేస్తోంది. నూలు కొనుగోలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తోంది. ఆప్కోకు వస్త్రాలు విక్రయించే నేతన్నలకు అయిదు శాతం జీఎస్టీ మినహాయిస్తోంది. ప్రస్తుత ట్రెండ్ కు అనుగుణంగా రెడీమేడ్ దుస్తుల తయారీలో శిక్షణిస్తూ, ఉత్పత్తులను ఆప్కో, ఈ కామర్స్ ద్వారా విక్రయాలు చేస్తోంది. కేవలం 15 నెలల కాలంలో నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగించేలా, గౌరవప్రదమైన జీవనం సాగించేలా కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. రూ.2 కోట్లకుపైగా బకాయిల చెల్లింపు: రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి, నేతన్నల సంక్షేమానికి కార్యక్రమాలు చేపడుతూనే, ఆప్కో ద్వారా బకాయిలు కూడా చెల్లించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 84 చేనేత సొసైటీల నుంచి ఆప్కోవస్త్రాలను కొనుగోలు చేస్తుంటుంది. నేతన్నల నుంచి కొనుగోలు చేసే వస్త్రాలను ఆప్కో షోరూమ్ లు, ఈ కామర్స్ ద్వారా విక్రయాలు చేస్తోంది. నేతన్నల నుంచి కొనుగోలు చేసిన వస్త్రాలకు సంబంధించి బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ మేరకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత ఆదేశాలు జారీచేశారు.తక్షణమే ఆప్కో ద్వారా నేతన్నలకు పడిన బకాయిలను చెల్లిం చాలని ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు.మంత్రి ఆదేశాలకనుగుణంగా మొదటి విడతగా ఆప్కో అధికారులు రూ. 2,00,32,615.41లను శుక్రవారం విడుదల చేశారు. ఈ నిధులు ఆయా చేనేత సొసైటీల ఖాతాల్లో జమకానున్నాయి. రాష్ట్రంలో ఏడుడివిజన్లలో 84 సొసైటీలు ఉన్నాయి. ఆ సొసైటీలకు మొదటి విడతగా రూ.2,00,32,615.41లబకాయిలు చెల్లించారు.శ్రీకాకుళం డివిజన్లలో ఉన్ననాలుగు సొసైటీలకు రూ.7,57,142లు, విజయనగరం డివిజన్లలో ఉన్న ఏడుసొసైటీలకు రూ. 3,44,007ల బకాయిలు విడుదలచేశారు. రాజమండ్రి డివిజన్లో 27 సొసైటీలకు >>2

## బిసిల రక్షణ చట్టం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



### మంత్రి వాసంశెట్టి సుభాష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** బీసీల రక్షణ చట్టం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి తమ ప్రభ్నుత్వ కట్టుబడి ఉందని, విష ప్రచారాలను చేయడంలో వైసీపీ విష వృక్షంగా తయారైందని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ప్రెస్ క్లబ్లో ఆయనమీడియాతో మాట్లాడుతూ >>2

## వచ్చే మూడేళ్లలో అన్ని ఇళ్లకు మంచినీరు



### రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా మార్చడానికి ప్రజల్లో చైతన్యం రావాలి: మంత్రి నారాయణ

**విజయవాడ,సెప్టెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకార మహోత్సవం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం జరిగింది. ముందుగా మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హజరైన మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రగా మార్చాలంటే ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలని, ఎవరికి వారు తమ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రాష్ట్రమంతా స్వచ్ఛత నెలకొంటుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామ పంచాయితీల్లో ముందుగా స్వచ్ఛమైన తాగునీరు, సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్, లైట్లు, రోడ్లు ఇలా 18 రకాల సేవలు అవసరమని, ప్రజలు అందరికీ ఈ సేవలను అందించడానికి సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీల్లో వచ్చిన ఆదాయంలో సగం గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే సరిపోతుందని, అయినా దార్శనికుడైన సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రజలకు సుపరిపాలన అందించగలుగుతున్నామని తెలిపారు.రాష్ట్రంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు గతేడాది అక్టోబర్ 2న ప్రారంభించడం జరిగిందని, అప్పటికే గత ప్రభుత్వం వదిలివెళ్లిన 85లక్షల టన్నుల చెత్తను ఈ ఏడాది అక్టోబర్ 2 నాటికి క్లియర్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించడం జరిగిందన్నారు. అంత పెద్ద మొత్తంలో చెత్తను క్లియర్ చేయడానికి కనీసం రెండు, మూడేళ్లు పడుతుందని, కాని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్, ఎండీల సహకారంతో ఇప్పటికే 81 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడం జరిగిందని వివరించారు. మరో 20 రోజుల్లో మొత్తం చెత్తను క్లియర్ చేసి అక్టోబర్ 2 నాటికి లక్ష్యాన్ని నూరు శాతం చేరుకుంటామన్నారు. జపాన్, రష్యా, చైనా, ఇలా నేను ఏ దేశం వెళ్లినా మొదట సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ నిర్వహణను పరిశీలిస్తానని తెలిపారు.ఆయా దేశాలు >>2

వార్త

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకిరాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.

-నెహ్రూ

# ఓటర్ల సవరణకు 'సర్' కొత్తదారి!

సర్వసత్తాక ప్రజాస్వామిక దేశంలో ప్రజలు ఓటింగ్ హక్కులను కాపాడే సమగ్ర ఓటర్ల జాబితా తప్పక ఉండాల్సిందే. కానీ రాజ్యాంగ సంస్థగా ఎన్నికల కమిషన్ ఏర్పాటైన నాటి నుంచి ఇంతవరకు ఓటర్ల జాబితాలు కాలానుగుణంగా మారుతూనే ఉంటాయి. దేశకాలమాన పరిస్థితుల ఆధారంగా ప్రతి ఒక వయోజనునికి ఓటు హక్కు ఉండితీరాల్సిందేనన్న లక్ష్యంతో ప్రతి ఎన్నికల సందర్భంలోనూ ఓటర్ల రివిజన్ కొత్త ఓటర్లు చేర్పు చిరునామాల మార్పు, కూర్పు వంటి విషయాల కోసం ప్రత్యేక రివిజన్లు, విస్తృత ఓటర్ల జాబితాలు రూపకల్పన జరుగుతూనే ఉంటుంది. అదొక నిరంతర ప్రక్రియ. ఎప్పటికప్పుడు అదొక సమగ్ర ఓటర్ల జాబితాయే. కాగా తాజాగా ఎన్నికల సంఘం బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్రసవరణ (ఎస్ఐఆర్) పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టి కొన్ని ప్రత్యేక నియమనిబంధనలు చేర్చింది. ఇలాంటి కార్యక్రమాలను ఎన్నడూ రాజకీయ పార్టీలు అడ్డు చెప్పలేదు. చెప్పగలిగిన సందర్భాలూ లేవు. ఎన్నికల కమిషన్ తనపని తాను చేసుకునిపోతుందనే ఓ దృఢఅభిప్రాయంతో రాజకీయ పక్షాలు ముందుకు సాగిపోయేవి. కాగా తాజాగా బీహార్‌లో తాజా సమగ్ర సవరణ ప్రక్రియలో ఎన్నికల కమిషన్ నిబంధనలు సామాన్య ఓటరుకి అసౌకర్యంగా ఉందనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ వంటి ప్రధాన రాజకీయ పార్టీల నుంచి అభ్యంతరాలు వెలువడ్డాయి. అభ్యంతరాల వెంట ఆరోపణలు కూడా. 68లక్షల మంది ఓట్లు గల్లంతు చేయాలనే ఉద్దేశంతోనే ఎన్నికల సంఘం ఎన్‌డిఏ పార్టీ పనుపున జాబితా రూపకల్పనలో అసాధారణ నియమాలు పెట్టిందని ఆరోపించాయి. చివరకు పేచీ దేశ అత్యున్నత ధర్మాసనం ఎదుటకి చేరి ఉభయ వర్గాలకూ మందలింపులు జరిగాయి. అయినా ఇంకా వివాదం పూర్తిగా ఓ కొలిక్కి వచ్చిందని చెప్పలేం. ఈ పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఆర్) చేపట్టేందుకు ఎన్నికల సంఘం ప్రణాళికలు వేస్తోంది. నిజానికి ఇలాంటి ఓటర్ల సర్వే కార్యక్రమాలు భారతదేశ జనాభాకు కొత్తేమీ కాదు. వలస వెళ్లిన ఓటర్లు చిరునామాలు, వారు ఓటు వేసే నియోజకవర్గాలు మారతాయి. ప్రతి ఓటరుకీ ఓటు హక్కు ఎక్కడికీపోదు. తాత్కాలిక కూలి పనులకో, సంచార జీవనానికి అలవాటుపడినవారికో వారి స్వస్థలాల్లోనే ఓట్లు నమోదై ఉంటాయి. ఓట్ల ప్రాంతీయ బదలీలలో కూడా సంబంధిత ఫారమ్‌లలో పూర్తిగా వివరాలన్నీ నింపి ఇచ్చినా కొన్ని చోట్ల ఆ ఓటర్ల పాత ప్రాంతాల్లో ఓట్లు తొలగించకుండా కొత్త ప్రాంతాల్లో ఓట్లు అమల్లోకివచ్చేస్తాయి. ఇక్కడే ఓటర్ల జాబితా తప్పుల తడక అనో, రెండేసిచోట్ల ఓటరు కార్డులు అమలులో ఉన్నాయనో ఆరోపణలు వస్తుంటాయి. ఎన్ని కార్డులున్నా ఒకే ఓటు వేయగలరు.


ఇలాంటి అంశాలనే క్రోడీకరించుకుని కేంద్రప్రభుత్వం 'ఒకే దేశం ఒకే ఓటు'అన్న నినాదాన్నిచ్చింది. అందుకోసం తమ ఓటర్ల నమోదు ప్రక్రియలో తమవంతు భాగస్వామ్యం ఉండేట్లు చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక ఓటరుదీ! ఈఅంశం మీద జాతిలో చైతన్యం రావాల్సి ఉంది. ఎన్నికల సంఘానికి శేషన్ వంటి మహాశయులు అందించిన మార్గదర్శకాలు, సూచనలు అన్ని ఆచరణాత్మకమైనవే. అనుసరణీయమే. తాజాగా ప్రస్తుతం ఎన్నికల సంఘం కేవలం కేంద్ర పాలకుల అడుగులకు మడుగులొత్తే దిశగా 'సర్' నిబంధనలు రూపొందించిందని, ఆ నేపథ్యంలోనే బీహార్‌లో తమకు సానుకూలమైన ప్రజల ఓట్లు గంపగుత్తగా తొలగించారన్న ఆరోపణలు విన్నాము. బీహార్ విషయంలో అటు ఎన్నికల సంఘమూ, కాంగ్రెస్ తదితర విపక్షాలు బాధ్యతారహితంగా వ్యవహరించాయని సుప్రీంకోర్టు దుయ్యబట్టింది. దేశవ్యాప్తంగా 'సర్' ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ మొదలెట్టేస్తే కేవలం బీహార్ ఎన్నికల కోసమే సవరణ ప్రక్రియ మొదలెట్టారన్న ఆరోపణలకు చెక్ బెట్టడం కోసమా?అన్నట్లు ఎన్నికల సంఘం అన్ని రాష్ట్రాలకూ కేంద్ర పాలిత ప్రాంతాలకూ విస్తరిస్తూ 'సర్' బాధ్యతను తలకెత్తుకుంది. సాధారణ స్థాయిలో చాపకింద నీరు చందాన జరిగిపోయే విస్తరణ, సవరణ, ప్రక్రియ జరపాల్సిన ఎన్నికల సంఘం తనప్రత్యేక ఆలోచనలతో ముందుకెళ్లడం విమర్శనాత్మకంగాఉంది. ఓటరు దరఖాస్తు లేకుండా వారి తరపున వీధులకెక్కుదామనుకున్న విపక్షాల తీరును ఎండగట్టినట్లే, ఆధార్ గుర్తింపు కార్డును అనుమతించని ఎన్నికల సంఘం ధోరణినీ సుప్రీం సరికాదంది. బీహార్ పరిస్థితులు చక్కబరచకుండా ఆఘమేఘాల మీద కేంద్ర ఎన్నికలసంఘం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ ఎలక్టొరల్ అధికారులతో కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం నాడు ఢిల్లీ వర్క్‌షాప్‌లో 'సమగ్ర సవరణ' నిర్వహణకు ఆమోదముద్ర వేసింది. అక్టోబరు 1నుంచి ఇందుకోసం సన్నద్ధమవ్వాలని సూచించింది. నిర్దిష్ట విధానాలను క్రోడీకరించకుండా ఈ నిర్ణయం తీసుకుని ఉంటే మళ్లీ బీహార్ తకరారుతప్పదు. రాష్ట్రాల వారీవివాదాలు తలెత్తకుండా సుప్రీంకోర్టు సూచించిన మార్గదర్శకాలకు లోబడి సమగ్ర ఓటర్ల సర్వే, విశ్లేషణ ప్రక్రియ మొదలుకావడం అత్యవసరం. వచ్చే యేడాది తమిళనాడు, ఒడిశా, కేరళ, పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్ శాసనసభలకు ఎన్నికలు జరగనున్నాయి. పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించడం ఎన్నికల సంఘం విధి. గతంలోలా విపక్షాలపై సవాళ్లు, నోటీసులు, వంటి తీవ్ర చర్యల ప్రస్తావనలేకుండా ఎన్నికలసంఘం సమయస్ఫూర్తితో వ్యవహరించాలి. ఇంతక్రితం అన్ని ఎన్నికల సంఘాల బాధ్యులు ఇదేపద్ధతిలో బాధ్యతలు నిర్వహించారు. వారి అనుభవాలే ప్రస్తుత ఇ.సి.కి అనుభవైక వేద్యమే!

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.




స్వామి వివేకానంద

కొంతమందిని అదృష్టం వరిస్తుంది. చిత్రమేమిటంటే వారెప్పుడూ అదృష్టంపై ఆధారపడే వారు కాదు.



ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### నేపాల్‌లో పాలనా సంక్షోభం

**నేపాల్** ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత ( జెన్ జెడ్) చేపట్టిన దేశవ్యాప్త నిరసనలు తీవ్రరూపం దాల్చడం, వారిని అదుపు చేసేందుకు జరిపిన అణిచివేతలో ముప్పై మంది ప్రాణాలు కోల్పోవడం, వందల మంది గాయాల పాలు కావడం బాధాకరం. ప్రస్తుతం అక్కడి ప్రధాని రాజీనామా చేయడం, సైన్యం పరిస్థితిని అదుపులోకి తీసుకోవడంతో కొంతమేరకు శాంతినెలకొంది. సామాజిక మాధ్యమాల్ని ప్రభుత్వం నిషేధించడం, తమ స్వేచ్ఛను నిరోధించడంలో భాగంగా యువత భావించడంతో ఉద్యమం మరింత ముదిరిపోయినా, అంతకు మించి ఎన్నాళ్లుగానో తమలో గూడుకట్టుకున్న అసంతృప్తి, విసుగు నిరసనలు అంతర్లీనంగా అసలుపాత్రవహించాయి. రాజకీయ పక్షాల కుప్రజల్లో పలుకుబడి తక్కువ. ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడిన ముప్పైఏళ్లలో ముప్పైమంది పాలకులు మారారు.

- డా.డి.వి.జి. శంకరరావు,పార్వతీపురం

### దసరా సెలవులు ఈనెల 22 నుంచి ఇవ్వాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోని పాఠశాలలకు సెప్టెంబర్ 24తేదీ నుంచి ఇస్తున్నట్లు అకాడమిక్ క్యాలండర్‌లో తెలిపింది. కానీ సాధారణంగా దసరా పండుగ సెలవులు ప్రతీ సంవత్సరం స్కూళ్లకు మహాలయ అమావాస్య రోజు నుంచి ఇస్తారు. కానీ ఈ విద్యాసంవత్సరం మూడు రోజులు తగ్గించి దసరాసెలవులు అకడమిక్ క్యాలండర్‌లో చూపారు. ప్రభుత్వం సెలవులు కుదించడం తగదని పలు ఉపాధ్యాయ సంఘాలు తెలిపాయి. దసరా పండుగ సెప్టెంబర్ 22నుంచి ప్రారంభమవుతున్నది కాబట్టి ప్రభుత్వం స్కూళ్లకు దసరా పండుగ సెలవులు సెప్టెంబరు 22 నుంచి ఇవ్వాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### సినీ పరిశ్రమను విభజించాలి

**తెలుగు** రాష్ట్రాల విభజన జరిగింది కాబట్టి సినీ పరిశ్రమ కూడా విభజించాలి. తెలంగాణాకు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ఛాంబర్‌లు ఏర్పాటు చేయాలి. అలాగే అవార్డులను రెండు తెలుగు రాష్ట్రాలు ప్రత్యేకంగా ఇవ్వాలి. నటులు ఎక్కడైనా నటించవచ్చుకాని సినీపరిశ్రమలను మాత్రం విభజించాలి. ఆంధ్రప్రదేశ్‌లో స్టూడియోల నిర్మాణంసినిమాల నిర్మాణం జరగాలి. ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- డి చాంద్ బాషా,కర్నూలు

### కృత్రిమ మేధస్సు ఉపయుక్తం

**ఈరోజు** వేగంగా మారుతున్న కాలంలో మనం చేసే సమావేశాలు చాలాసార్లు గందరగోళంగానే ముగుస్తున్నాయి. ఏ నిర్ణయం తీసుకున్నామో, ఏంచేయాలో స్పష్టంగా తెలియకపోవడం సాధారణం అయిపోయింది. ఇలాంటి సమయంలో కృత్రిమ మేధస్సు ఒక కొత్త ఆశగా మారుతోంది. ఇది మనం మాట్లాడిన విషయాలను సారాంశంగా రాసి పెట్టడం, ముఖ్యమైన నిర్ణయాలను గుర్తుంచుకోవడం, పదేపదే వచ్చే సమస్యలను చూపించడం చేస్తుంది. ఇలా చేయడంవల్ల సమయం కూడా ఆదా అవుతుంది, పనులు కూడా సులభంగా జరుగుతాయి. మన దేశంలో వ్యాపారాలు, కార్యాలయాలు అనేక ప్రాంతాల్లో, భిన్నమైన సమయాల్లో పనిచేస్తున్నాయి. ఈపరిస్థితుల్లో కృత్రిమ మేధస్సు చాలా ఉపయుక్తం. ఇది మన ఆలోచనలకు బదులు కాదు, కానీ మన పనులకు తోడ్పడుతుంది. దాంతో పెద్దలు నిజంగా ముఖ్యమైన విషయాలపై దృష్టి పెట్టగలరు. మరి దీన్ని సరిగ్గా వాడితే, అంటే భద్రతా నియమాలు పాటిస్తూ, మన పనితీరులో కలపగలిగితే, సంస్థల పనితీరు ఇంకా మెరుగవుతుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజాస్వామ్యానికి అడ్డంకి కాకూడదు

**ఇటీవల** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌ల వైఖరిపై సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లినఅంశం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ నిరవధికంగా పెండింగ్‌లో ఉంచడం రాజ్యాంగపరంగా సముచితం కాదని రాష్ట్రం స్పష్టం చేసింది. ప్రజాస్వామ్యంలో శాసనసభ అనేది ప్రజల సంకల్పానికి ప్రతిబింబం. ఆ సభ ఆమోదించిన బిల్లులకు గవర్నర్ తక్షణమే ఆమోదం తెలపాలి లేదా అభ్యంతరం ఉంటే తిరిగి పంపాలి. కానీ దీర్ఘకాలం నిర్ణయం తీసుకోకుండా వాయిదా వేయడం పాలనా ప్రక్రియను అడ్డుకుంటుంది. ఇది ప్రజలమద్దతుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని నిలువరించే ప్రయత్నంగా మారుతుంది.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### కుక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి

**విజయనగరం** జిల్లాలోని అన్ని గ్రామాల్లో మున్సిపల్ కార్పొరేషన్‌ల్లో శునకాల బెడద తీవ్రంగా ఉంది. స్కూల్‌కు వెళ్లే విద్యార్థులకు, ద్విచక్ర వాహనాలపై వెళ్లే వాళ్లకు పాదచారుల వెంటబెడుతున్నాయి. కారు, స్కూటర్‌ల సీట్‌లను కొరికి పాడు చేస్తున్నాయి. కుక్కలకు సంతానోత్పత్తి కలగకుండా ప్రభుత్వం ఇంజెక్షన్‌లు చెయ్యాలి.

-శీరాపు శ్రీనివాసరావు, విజయనగరం

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విస్తరిస్తున్న విష సంస్కృతి

**మమ్మీ డాడీ చదువులుంటే ఉండనివ్వండి వాటితోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయినుంచే పిల్లలు తెలుసుకునేలా విద్యావిధానంలోమార్పు తేవాలి. దశాబ్దాల తరబడి శ్రమించి వడబోసి రచించి జాతికి అందించిన వేమన, సుమతీ, నర్సింహా, దాసరి లాంటి శతకాలకు బోధనలో కాస్త చోటుకల్పించాలి. అలాగే సైబర్ కేఫ్ పబ్లు,నీలిచిత్రాలు, అంగాంగ ప్రదర్శనలపై ప్రభుత్వం ఉక్కుపాదంమోపాలి. ముందుగా చెవులు భరించలేని విధంగా శబ్దకాలుష్యాన్ని పరాకాష్ఠకు చేరుస్తూ ప్రజారోగ్యానికి చేటుతెస్తున్న డిజేలను పూర్తిగా నిషేధించాలి.పండగలన్నీ శుభప్రదంగా జరిగేలా చూడాలి.మాదకద్రవ్యాల వ్యాపారం విస్తరించేందుకు ఈ పండగలను ఉపయోగించుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా పాలకులతోపాటు ప్రజలు,స్వచ్ఛందసంస్థలు ఇందులో భాగస్వామ్యం కావాలి. ప్రధానంగా తల్లిదండ్రులు తమపిల్లలు ఈ విషవలయంలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.**

దామెర్ల సాయిబాబ

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. ఏది మంచో ఏది చెడో గ్రహించే విచక్షణాజ్ఞానం ఈ చదువులతోపాటు పెంపొందాలి. అందుకు విద్యాబోధనే కాదు పరిసరాలు కూడా ఎంతో దోహదపడతాయి. గతంలో రాజులు తమ కుమారుల విద్యాబోధన కోసం ఆశ్రమాలకు పంపించేవారు. ఇతర విద్యార్థులతో పాటు కలిసిమెలిసి చదువుకొని సాధ్యమైనంతవరకు తాము రాజబిడ్డలమనే రాజరిక ప్రభావం వారి మీద పడకుండా జాగ్రత్తపడేవారు. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందాం. విద్యావిధానంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయి. అత్యంత ప్రతిభావంతులైన యువతీయువకులు అహర్నిశలు శ్రమించి అలుపులేకుండా కృషిచేసి దేశ విదేశాల్లో గుర్తింపు తెస్తున్నారు. అందులో సందేహం లేదు. కానీ అదే సమయంలో పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి, సంప్రదాయాలకు మంగళం పాడుతుండడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. జరిగిన, జరుగుతున్న పరిస్థితులు గమనిస్తే రానురాను భారతీయ సంస్కృతి అదృశ్యమైపోతున్నదేమోననిపిస్తున్నది. మొన్న వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా కొందరు యువతీయువకులు చేసిన అల్లర్లు అంతా ఇంతా కాదు. వాహనాలపైన దేవుడి ముందు వెర్రి గంతులు, వేసిన చిందులు, కేరింతలు, వెకిలి చేష్టలతో వెర్రి తలలు వేస్తున్న విషసంస్కృతి పరాకాష్ఠకు చేరిందని చెప్పొచ్చు. ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి. ఈ ఆనందకేళిలో అదుపు తప్పి స్పృహ కోల్పోయినవారు కూడా ఉన్నారు. ఈసారి చెవులు బద్దలయ్యే డీజే (డిస్కో జాకీ) శబ్దాలు పోలీసుల కృషితో కొంత తగ్గినా కళ్లు చెదిరే రంగురంగుల జిలుగు వెలుగులతో వారు చేసిన హడావిడి హంగామా అంతా ఇంతా కాదు. కొన్ని ప్రాంతాల్లో ఆస్పత్రుల్లో రోగులుపడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. భరించలేని శబ్దాలు, గుండెరోగులు, చెవుల సమస్యలున్నవారికి ప్రమాదకరమని డాక్టర్లే చెబుతున్నారు. ఎవరు ఎంత పెద్ద శబ్దాలు చేస్తే కళ్లమిరుమిట్లు గొలిపే లైట్లు కాంతుల్లో నాట్యం చేసుకుంటే ఎంత కష్టంగా వేస్తే అంతగొప్ప అన్నట్లు తెగరెచ్చిపోయారు. అందరూ అలా చేశారని చెప్పడం లేదు. సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించినవారు కూడా ఎందరో ఉన్నారు. జంట నగరాలతోపాటు శివారు ప్రాంతాల్లో ఈ యేడాది దాదాపు రెండు లక్షల అరవైవేలకు పైగా విగ్రహాలు కొలువు తీరాయి. అందులో ఈ డిజేలతో హంగామా చేస్తూ లూటీపవర్ శాట్స్ ఇష్టానుసారంగా వేడుకలుకూ తెరలు కొడుతూ అదే మన నాగరికత అని భావించి అందులో మునిగితేలుతున్నవారు పది,ఇరవై శాతం మందికంటే ఎక్కువ ఉండక పోవచ్చు. కానీ ఆ శోచనీయం మాత్రం తెలిసి ఈ విష సంస్కృతిని చూపిస్తున్నారు. ఈసారి వినాయక నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన బందో బస్తు చేశారు. వేలాది మంది పోలీసు బలగాలు ఏకంగా నలభైగంటలకుపైగా భద్రతా ఏర్పాట్లలలో నిమగ్నమైనారు. రెండులక్షలా అరవై వేలకు పైగా విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా జరగడంలో పోలీసులు పాత్ర విస్మరించలేనిది. కాని రానురాను ఈ పాశ్చాత్య విషసంస్కృతి విస్తరించడం పట్ల సర్వత్రా ఆందోళనలు వ్యక్తమౌతున్నాయి. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోనే కాదు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆ మాటకొస్తే దేశ వ్యాప్తంగా ఇదే తంతు. పాశ్చాత్య సంస్కృతి ప్రభావం ఇప్పుడు నగరాలను దాటి కుగ్రామాలకు సైతం దాటిపోతున్నది. జనజీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే కూచి పూడి,

## ఒక్క మాట

భరతనాట్యం, జానపద కళలు, పాశ్చాత్య నాగరికత వెల్లువలో ఆధునిక ముసుగులో క్రమేపీ కనుమరుగైపోతున్నాయి. కళాసంస్కృతిని కాపాడుకోలేకపోతున్నామేమోననిపిస్తున్నది. గతంలో మనం వినాయక చవితికే కాదు దసరా, దీపావళి సంక్రాంతి ఇలాంటి పండుగలకు అన్నింటికి కూడా ఆయా ఆచార వ్యవహారాలకు అద్దం పట్టే జానపద కళలు, పురాణాలతో, హరికథలు, బుర్రకథలు, ఒగ్గుకథలు, నాటకాలు, పగటివేషాలతో ఎంతో ఆహ్లాదకరంగా నిర్వహించుకునేవారు. ప్రతి కళారూపం మన సంస్కృతికి అద్దం పట్టడమేకాక ప్రజలకు ధర్మాధర్మా వివేచన, ఆలోచనలో ఉజ్జీవనం పెంపొందించేందుకు ఉపయుక్తంగా ఉండేది. తాము వేసే ప్రతి అడుగులోనూ సంస్కృతీ నాగరికతల విశిష్టత పరిణామాలు గుబాళిస్తుండేవి. ప్రతిమాటలోనూ సభ్యతా సంస్కారాలు తొణికిసలాడుతుండేవి. ఇక దసరా గురించి చెప్పక్కర్లేదు. ముఖ్యంగా తెలంగాణలో అత్యంత ప్రధాన పండుగ కొన్ని రోజుల పాటు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు. బతుకమ్మ పాటలు జనజీవనాన్ని అద్దం పట్టే విధంగా ఉంటాయి. ఒక్కొక్కరోజు ఒక్కోరకం పాటలు పాడుతూ ముఖ్యంగా మహిళలు ఆటపాటలతో అలరిస్తారు. చిన్న,పెద్ద తేడా లేకుండా అందరూ ఎంతో ఆహ్లాదకరంగా గడుపుతారు. ఇక సంక్రాంతి అతి పెద్ద పండుగ. ఆంధ్ర ప్రాంతపు ప్రజలు నిర్వహిస్తారు. అక్కడ గొబ్బెమ్మ పాటలు, బోగిమంటలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దు ఆటలు, పారువేటలతోపాటు ఎన్నో కళలు ప్రదర్శించేవారు. అలాంటి వాటిలో కొన్ని నేటికీ కొనసాగుతున్నా రానురాను కనుమరుగవుతున్నాయి. ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసే కోడిపుంజుల పోటీలు,పందాలు ఇప్పుడు ఒక జూదంగా మారిపోయింది. కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. మొత్తం మీద ఆనాటి కళలు అన్నీ కనుమరుగవుతూ వాటి స్థానంలో ఇప్పుడు డిస్కో, రికార్డింగ్ డాన్సులు ప్రత్యక్షమవుతున్నాయి. ప్రజల ముందు అంగాంగ ప్రదర్శన చేస్తున్నారు. కొందరు ప్రజాప్రతినిధులు కూడా తమ హోదా, వయసు మరిచి స్టేజీలు ఎక్కి తైతక్కలాడుతూ జుగుప్సాకరంగా వ్యవహరిస్తున్నారు. పండగలైనా, శుభసందర్భాల్లోనే కాదు విషాద సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు కూడా ఇలాంటి కుప్పిగంతులు వేస్తున్నారు. పండుగల్లో మద్యం వినియోగం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. పాలకులు కూడా ఈ పండుగలను తమకు ఆదాయవనరుగా మార్చుకుంటున్నారనే ఆరోపణను కొట్టివేయలేం. దసరా పండుగ దినాల్లో మద్యం రికార్డుస్థాయిలో అమ్మకాలు జరుగుతున్నాయి. ఆ మత్తులో వారు ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక గ్రామంలో జాతర సందర్భంగా అమ్మవారికి పొట్టేల్‌ను బలి ఇచ్చేందుకు గ్రామస్తులు నిర్ణయించారు. ఆ మేరకు పొట్టేల్‌ను తీసుకువచ్చి అమ్మవారి ముందు నిలబెట్టారు. పొట్టేల్‌ను నరికే మనిషి పూర్తి మైకంలో తాను ఎవరిని నరుకుతున్నాడో తెలియని పరిస్థితిలో పొట్టేలుకు బదులు ఆ పొట్టేల్‌ను పట్టుకున్న యువకుడి తలను నరికివేశాడు. ఇలాంటి ఎన్నో విషాద సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వ పరంగా కూడా మనసంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు అవసరమైన కృషి జరగడం లేదనే చెప్పొచ్చు. కొత్తగా ఇటీవల క్యాషినో సంస్కృతికి కూడా శ్రీకారం చుడుతున్నారు. పబ్‌లు, క్లబ్‌లు పెరిగిపోతున్నాయి. ఈ సంస్కృతి గతంలో పురుషులకే పరిమితమయ్యేది. క్రమేపీ యువతులు కూడా భాగస్వాములు కావడం ఆందోళన కలిగించే విషయం మధ్యతరగతి యువతీయువకులు ఏదో విధంగా వాటిలో ప్రవేశానికి ఆరాటపడుతున్నారు. ఇందులో మాదకద్రవ్యాలను చొప్పించడంతో యువత బలైపోతున్నది. అసలు మన సంస్కృతి, సంప్రదాయాల గురించి కార్యక్రమాలు జరగడం లేదని చెప్పొచ్చు. మమ్మీ డాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి వాటితో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయి నుంచే పిల్లలు తెలుసుకునేలా విద్యావిధానంలో మార్పు తేవాలి. దశాబ్దాల తరబడి శ్రమించి వడబోసి రచించి జాతికి అందించిన వేమన, సుమతీ, నర్సింహా, దాసరి లాంటి శతకాలకు బోధనలో కాస్త చోటు కల్పించాలి. అలాగే సైబర్ కేఫ్ పబ్‌లు, నీలి చిత్రాలు, అంగాంగ ప్రదర్శనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి. ముందుగా చెవులు భరించలేని విధంగా శబ్దకాలుష్యాన్ని పరాకాష్ఠకు చేరుస్తూ ప్రజారోగ్యానికి చేటు తెస్తున్న డిజేలను పూర్తిగా నిషేధించాలి. పండగలన్నీ శుభప్రదంగా జరిగేలా చూడాలి. మాదకద్రవ్యాల వ్యాపారం విస్తరించేందుకు ఈ పండగలను ఉపయోగించుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా పాలకులతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ఇందులో భాగస్వామ్యం కావాలి. ప్రధానంగా తల్లిదండ్రులు తమ పిల్లలు ఈ విషవలయంలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చివరిగా ఒక్కమాట వృద్ధాప్యంలో తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించేది పిల్లలకు వారు ఇచ్చిన ఆస్తిపాస్తులు కాదు. సభ్యతాసంస్కారాలు. ప్రజల భాగస్వామ్యమే సంస్కృతి సంప్రదాయాలకు పరిరక్షణకు ఏకైక మార్గం. ●

# ఇంటికో ఇంకుడు గుంత ఇంకెప్పుడు!


పూసాల సత్యనారాయణ

భాగ్యనగరం సొగసులు చూడతరమా? ఒంపులు సొంపులతో వర్షాకాలాన్ని వాటేసుకుంది. రోడ్లు సెలఏరులైదుముకు చౌరస్తాలు నదులై పొంగి పొరలుజలదిగ్బంధనలో చిక్కి పోయేరు. మ్యాన్ హోల్స్‌లో మునిగిపోయేరు. ఆ దృశ్యాలు అదృశ్యం కాని చరిత్రలో నిలిచిన గాయాలు. శతాబ్దాలు గడిచినా రోడ్ల గతిఇంతేనా! ఇంతకు ప్రజలు ఎన్నుకున్న పాలకులు ఏమి చేస్తున్నట్లు. ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకోవడమేనా! ప్రజాధనం ఎక్కడ జారిపోతుంది. నీటి సమస్య సమస్యగానే ఉండిపోవాలా? ప్రజా సంక్షేమం కాలుష్య కోరల్లో చిక్కుకొని మరణం అంచున ఉండాలా? అరచేతిలో స్వర్గం చూపెట్టే ఈ రాజకీయ నాయకుల మత్తు ఎప్పుడు వదిలేది? ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడుకొని అమెరికాలోని రోడ్ల మాదిరిగా చేయలేరా? ప్రభుత్వ ఆదాయం కార్పొరేట్ దిగ్గజాల జేబుల్లోకి బడా నాయకుల ఇంటిలోకి పరుగులు పెడుతుందని సోషల్ మీడియా కోడై కూస్తుంది. తెలంగాణ రాష్ట్రసంపద మిషన్ భగీరథ పైప్‌లలో లీకై అక్రమ నల్లా కనెక్షన్‌లతో వీకై నీటిఎద్దడి తీర్చేనా ! మరోపక్క జి.హెచ్.ఎం.సి అధికారులు నియమ నిబంధనలు తుంగలో తొక్కి అవినీతి పంట పండించి భవన నిర్మాణ కార్మికుల నిండుప్రాణాలు తీస్తున్నారే తప్ప ఇంటికో ఇంకుడు గుంత ఉండేలా శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేస్తున్నారా? మచ్చుకైనా కానరాని అజమాయిషీ. నీటి వినియోగదారులలో కూడా ఆలోచన విధానం మారాలి. ఇంటి పైకప్పు నుండిపడే ప్రతివాన చినుకును ఒడిసి పట్టి ఇంకుడు గుంతలద్వారా భూమిలో ఇంకిపోయేలా చేయాలి. వాటర్ ట్యాంకర్లు ఇంకెందుకు? బహిరంగ ప్రదేశాలలో వర్షపు నీరుకు కళ్లెం వేసి గుంతలలోకి మళ్లిస్తే రోడ్లపైకి నీరు వచ్చేనా! చిన్న పెట్టుబడితో నీటి సమస్య పరిష్కారం అయ్యేది ట్యాంకర్లు తెప్పించుకొని లక్షలుఖర్చుపెట్టడం ఎందుకు?అదే డబ్బుతో పొదుపు చేయవచ్చు కదా ! మైండ్ సెట్ మారినప్పుడే ఫలాలు అందిపుచ్చుకోవచ్చు. సంస్కృతి, సంప్రదాయాల, పేరిట డబ్బు వృధా చేసేవారు, కల్తీఫుడ్ ఆన్‌లైన్‌లో తెప్పించుకొని రుగ్మతలు కొని తెచ్చుకొనువారు, లక్షలు ఖర్చు పెట్టి పుణ్యక్షేత్రాలు దర్శించువారు, ప్రాణం నిలిపే నీటి కొరకు వర్షపు నీటిని ఒడిసిపట్టి ఇంకుడు గుంతలలోకి మరల్చలేకపోతున్నారే! ఇదేమీ విడ్డూరం! ప్రగతికి కడు దూరం. చెట్లు పెట్టిపోషించ లేరా? నీరు వృధా కాకుండా చూడలేరా? మరో వైపు చూస్తుంటే మన పాలకులు ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసి ఉచిత పథకాలతో అప్పులుచేసి వడ్డీలు కడుతూనే ఉన్నారు. ప్రజల కిచ్చిన హామీలు నెరవేర్చలేక పథకాలు అమలు చేయలేక ప్రతిపక్షాలు ప్రశ్నించితే సరైనసమాధానం ఇవ్వలేక అయోమయ పరిస్థితిలో ఉండడం ప్రతిరోజుమనం దినపత్రికలలో చూస్తూనే ఉన్నాం. ఇటీవల కురిసిన కుండపోత వర్షాలు జనజీవనాన్ని స్తంభింపచేసినాయి. గండిపేట, హిమాయత్ సాగర్ జలాశయాలు పొంగి పొరలినా భూగర్భ జలాలు ఇంకా అడుగంటే ఉన్నాయి. వెయ్యిఅడుగుల లోతు తవ్వినా బోర్లలో నీటి చుక్కఉంటే ఒట్టు. ఈ పాపం మనిషి చేసిందే కదా ! అడవులను నరకడం ఇష్టారాజ్యంగా బోర్లతో భూమి చిల్లులు చేయడం. ప్రకృతిని ఏడిపించడం మొదలైన వాటికి బ్రేక్ వెంటనే పడాలి. బాధ్యత ఒక్క ప్రభుత్వానిదే కాదు ప్రజలపై కూడా ఉన్నదన్న సంగతి మరచిపోరాదు. ఏదిఏమైనా భూగర్భ జలాలు అడుగంటకుండా చూడాల్సిన బాధ్యత జలమండలి పరిధిలోకి వస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించే ఇళ్లలో ఇంకుడు గుంతలు ఉంటేనే నల్లా కనెక్షన్‌తో క్యాన్ నెంబర్ కేటాయించబడుతుంది. చుట్టు పక్కల పడిన వర్షపు నీరు ఆ ఇంకుడు గుంతలోకి చేరే విధంగా పైపుల ద్వారా ఏర్పాటు చేయాలి. ●

# పిల్లలను నేరస్తులను చేస్తున్నదెవరు?

డాక్టర్ నీలం సంపత్

మన దేశం తరతరాలుగా మాతృ దేవోభవ ,పితృ దేవోభవ, ఆచార్య దేవోభవ, అతిథి దేవోభవ అనే ఆర్యోక్తిని త్రికరణ శుద్ధిగా అమలు పరుస్తూ భిన్నత్వంలో ఏకత్వానికి నిలువెత్తు నిదర్శనంగా కొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే. నిన్న మొన్నటి వరకూ బలమైన ఉమ్మడి కుటుంబ వ్యవస్థ తోడ్పాటుతో ప్రభుత్వ విద్యా వ్యాసంగం పునాదిగా పసితనం నుండే నేటి బాలలు అత్యున్నతమైన మానవీయ విలువలతో కూడిన రేపటి పౌరులుగా తీర్చిదిద్దబడేవారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. బాల్యంనుండి శైశవ దశకూ,ఆ తదనంతరం యుక్తవయస్సుకూ ఎదిగే పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తప్పులు చేస్తే వాటిని సరిచేస్తూ వారిలో సత్ప్రవర్తనకుఊపిరులూదుతూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో కుటుంబ సభ్యులు ఎంతగానో కృషిచేసేవారు. ఆదర్శ సమాజంలో పిల్లల ఎదుగుదలపై సమాజం సైతం నిరంతర నిఘాని కొనసాగించేది. ఎక్కడైనా ఒకరో ఇద్దరో జన్యులోపాల రీత్యా ఒకటీ అరా తప్పులో, నేరాలో చేస్తే సదరు సమాచారాన్ని తల్లిదండ్రులకూ, కుటుంబానికి చేరవేయడం ద్వారా నాడే వారిని గుర్తించి భవిష్యత్‌లో అలాంటి తప్పులు మళ్ళీ చేయకుండా నిరోధించి మంచి నడవడికతో జీవించేలా తగు చర్యలను తీసుకోవడానికి వెనుకాడకపోయేదని చెప్పక తప్పదు. ఈ సమాజంలో ప్రతి మనిషికీ తల్లే తొలి గురువు. కుటుంబమే మొదటి పాఠశాల అనే నానుడి ఉమ్మడి కుటుంబాల్లో అక్షర సత్యంగా భావించబడేది. ఐతే నేటితరం పిల్లలకు ఈ సౌలభ్యం అందుబాటులో లేదనే చేదు నిజాన్ని జీర్ణించుకోక తప్పదు. వయస్సుతోపాటు వారిలో వచ్చేశారీరక, మానసిక మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిని సన్మార్గంలో నడిపించే గురుతరమైన బాధ్యతను నిర్వర్తించే ఉమ్మడి కుటుంబం దాదాపు అంతరించే దశకు చేరువలో వుంది. ఆకాశాన్నంటుతున్న ధరల్లో ఓ కుటుంబం తన కనీస అవసరాలను తీర్చుకోవాలన్నా భార్యాభర్తలు ఇద్దరూ ఏదో ఒక ఉద్యోగం చేయక తప్పడం లేదు. మరికొన్ని కుటుంబాలు మంచి సౌకర్యవంతమైన లేదా భోగ లాలసతతో కూడిన జీవనాన్ని గడపడం కోసం ఇద్దరూ ఉద్యోగాలు చేయడం తప్పని సరిగా మారుతోంది. ఇక మూడో కోవకు చెందిన కుటుంబాలు అత్యంత పేదరికంతో ఇద్దరి రెక్కాడితే గాని ఆ కుటుంబం ఆకలి తీరని పరిస్థితుల్లో వారి పిల్లలు ఇంటి వద్ద ఒంటరిగా జీవించాల్సివస్తున్న నేపథ్యంలో సాంకేతికత వెన్నుదన్నుగా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లే అందరి పిల్లల సర్వస్వంగా మారిపోతున్నాయి. కోట్లున్న కోటేశ్వరుల దగ్గర నుండి మధ్యతరగతి వారే కాదు పేదవారు సైతం మొబైల్ ఫోన్లను స్టేటస్ సింబల్‌గా భావించి తమ పిల్లలకు వాటిని సమకూరుస్తున్నారు. తద్వారా పిల్లలు ఆన్‌లైన్‌కి అడిక్ట్‌అవుతూకొన్ని



సందర్భాలలో కొంత మంది పిల్లలు మొబైల్ కొనివ్వని తమ తల్లిదండ్రులను చంపుతుంటే మరికొంత మంది పిల్లలు మొబైల్ కోసం మారాం చేస్తూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నిన్న జగిత్యాల జిల్లాలో ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసగా మారిన పిల్లవాడిని వారించినందుకు ఆత్మహత్య చేసుకున్నవైనం ఈధోరణికి ఓ ఉదాహరణగా భావించకతప్పదు. కృత్రిమ మేధస్సు ఆవిష్కరణ తోడ్పాటుతో నేటి సమాజ పురోభివృద్ధికి విజ్ఞానపు గవాక్షంగా మారిన ఆండ్రాయిడ్ ఫోన్ దాని వినియోగదారులకు అది లేని మానవ జీవనమే అసాధ్యమనే స్థాయిలో వారి దైనందిన జీవనాన్ని ఎంతో సౌకర్యవంతంగా మార్చిందనేది తిరుగులేని సత్యమే. ఐతే నాణానికి మరో వైపుగా ఫోక్సో చట్టంతో పాటు హిందూ న్యాయ సంహిత తదితర చట్టాలను బేఖాతర్ చేస్తూ అంచనాలకు అందకుండా ఇంటర్ నెట్ ఓ ఘోర విలయాన్నే సృష్టిస్తోంది. స్మార్ట్ ఫోన్ సున్నితంగా టచ్ చేయడం ద్వారానో, లేదా అది కూడా కష్టమనిపిస్తే వాయిస్ కమాండ్ ద్వారానోమనిషిని మృగంగా మార్చే క్రైమ్ కంటెంట్‌తోపాటు అత్యంత జుగుప్సాకరమైన పోర్న్ సైట్‌ల ద్వారా, వాటితో సరిసమానమైన అశ్లీలాన్ని ప్రసారం చేస్తున్న నెట్‌ఫ్లిక్స్, ఒటిటిలూ, క్రైమ్ సీరియళ్ల తమకు అత్యంత ప్రీతిపాత్రమైన ఆండ్రాయిడ్ స్క్రీన్‌పై నాట్యం చేస్తూ ఆకర్షిస్తుంటే వాటిని చూస్తున్న పిల్లల మనస్సుల్లో విషం నిండుతుందనడానికి సజీవ సాక్ష్యాలుగా నేడు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో స్మార్ట్ ఫోన్ల సావాసంలో పిల్లలు కరడుగట్టిన నేరస్తులుగా మారుతున్న దృష్టాంతాలు కోకొల్లలు. పెద్ద వారి దుష్కృత్యాల బారి నుండి మైనర్లను రక్షించడం కోసం జారీ చేయబడిన ఫోక్సో చట్టాలను సవరిస్తూ నేరస్తులుగా మారుతున్న మైనర్లను శిక్షించాల్సిరావడాన్ని బట్టి మైనర్ల ప్రవృత్తి ఎంత ప్రమాదకరంగా మారుతుందో గమనించాల్సిఉంది. ఈ నేపథ్యంలో పోయినేడాది మన పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలలో అశ్లీల వీడియోల మైకంలో మునిగిన ముగ్గురు మైనర్ బాలురు ఓ తొమ్మిదేళ్ల బాలికను అత్యంత కిరాతకంగా రేప్‌చేసి హత్యచేసినారనేది పోలీసుల అభియోగం. ఇవన్నీ సమీప గతానికి సంబంధించిన ఘోర నేరఘటనలైతే నిన్న గాక మొన్న హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలోసహస్ర అనే చిన్నారిని ఆమెసోదరుడి స్నేహితుడైన మైనర్ బాలుడు ఓ క్రికెట్‌బ్యాట్ దొంగతనం కోసం ఆమె ఇంట్లో ప్రవేశించి అడ్డుకున్న ఆమెను అత్యంత కిరాతకంగా హత్యచేసినకథనం దిగ్భ్రాంతిని గొలిపేదే. ఇలా పోలీస్ స్టేషన్ల గడప తొక్కినవి కొన్నైతే అక్కడ వరకూ చేరని దురంతాలు మరె న్నోననే నిజం గుర్తుకొస్తే గుండె ముక్కలౌతోంది. ఓ అధ్యయనం ప్రకారం మొత్తం బాలనేరస్తులుగా మారుతున్న వారిలో ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలు, తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు మద్యం,గంజాయి తదితర మాదకద్రవ్యాలకు అలవాటుపడి నేరస్తులుగా జీవనాన్ని కొనసాగిస్తున్న వారు కేవలం పది శాతమే. ఇది జరగకుండా వుండాలంటే తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులంతా వారి పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి. ముఖ్యంగా ఎలక్ట్రానిక్‌గ్యాడ్జెట్లు ఓ.టి.టీలు, నెట్‌ఫ్లిక్స్ తదితర రకరకాల సోషల్ మీడియాల నుంచి పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత నిస్సందేహంగా తల్లిదండ్రుల దీ, సమాజానిదేనని చెప్పక తప్పదు. ●

అమరావతి వార్త



# రాష్ట్రంపై బురదజల్లి పోతున్న జగన్‌రెడ్డి

**17 మెడికల్ కళాశాలల పరిశీలనకు పోలీసు రక్షణతో తీసుకెళ్లటానికి నేను రెడీ**

**-నువ్వు రెడీయేనా జగన్‌రెడ్డి? : మీడియా సమావేశంలో హోం మంత్రి అనిత**

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 12:** 2027 నాటికి కళాశాలల నిర్మాణాన్ని పూర్తి చేసి వైద్య విద్యను యువతకు అందించే లక్ష్యం తో పీ3 మోడల్‌ను అనుసరిస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మెడికల్ కాలేజీల నిర్మాణంపై జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..."ఫుల్ టైమ్ బెంగుళూరు ప్యాలెస్‌లో కూర్చొని, పార్ట్ టైమ్‌గా తాడేపల్లికి వచ్చి రాష్ట్రంపై బురద జల్లే జగన్‌కు ఈ రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. లండన్ మెడిసిన్ మానేసి మెడికల్ కళాశాలల నిర్మాణంపై ఏదేదో మాట్లాడుతున్నారని, ప్రజలను భయపెట్టి రాజకీయ లాభం పొందడమే జగన్ లక్ష్యం" అని స్పష్టం చేశారు. 17 మెడికల్



కాలేజీలు కట్టాం అని అబద్ధాలు అల్లుతున్న జగన్ రెడ్డి వాస్తవానికి శంకుస్థాపన రాళ్లు, బోర్డులు తప్ప జగన్ కట్టానని చెప్పిన్న 17 మెడికల్ కాలేజీల్లో మరేమి లేవు. 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి అయ్యే రూ.8,500 కోట్లలో ఐదేళ్లలో జగన్ ఖర్చు పెట్టింది కేవలం 1,450 కోట్లు మాత్రమే. జగన్ కట్టిన మెడికల్ కాలేజీలను చూసి ప్రజలు ఆహా అంటున్నారు అని వైసీపీ నేతలు అనడం హాస్యాస్పదం అన్నారు. మదనపల్లి, మార్కాపురం, బాపట్ల, పాలకొల్లు, నర్సీపట్నం, మదిలిపట్నం, ఏలూరు ఇలా ఎక్కడ చూసినా జగన్ స్థాపించిన మెడికల్ కాలేజీలు అంటే మసిపూసిన మారేడుకాయలే.అని అన్నారు. ఈ కాలేజీల్లో బోర్డును చూసి జనం ఆహా అనుకుంటున్నారు. వీటన్నింటిలో జగన్ ఏదైనా పర్మిషన్ గా కట్టింది మాత్రం శిలాఫలకాలే. ఎటువంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయలేదన్నారు. పునాదులకే మెడికల్ కాలేజీలను పరిమితం చేశారన్నారు.. తరగతి గదులు, ల్యాబ్‌లు, బోధన సిబ్బందులు ఇలా ఏమి లేకుండా కేవలం బోర్డులు పెడితే మెడికల్ కాలేజీలు నిర్మించడం అయిపోదు.. అవి పూర్తి చేసి యువతకు వైద్య విద్యను అందించాలి. జగన్ హయాంలో కట్టాలనుకున్న మెడికల్ కాలేజీ పరిశీలనకు 2024 జూన్‌లో వచ్చిన వివిధ ప్రతినిధులు తన ఆహా కట్టడాలు చూసి సీట్లు ఇవ్వడానికి నిరాకరించింది. మీరు చేసిన పాపానికి నేడు యువతకు వైద్య విద్య దూరం అయ్యింది" అని మండిపడ్డారు. పీపీపీ అంటే జగన్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ కాదు పీపీపీ మోడల్‌ను జగన్ తప్పుగా చిత్రీకరిస్తూ ప్రజల్లో భయం పుట్టిస్తున్నారన్నారు. పీపీపీ విధానం అంటే జగన్ ఎందుకు ఉలిక్కి పడుతున్నారో అర్థం కావట్లేదన్నారు. పీపీపీ విధానంలో కళాశాల యాజమాన్య హక్కులు అంతా ప్రభుత్వానిదే అని అన్నారు. నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటివి ప్రైవేట్ భాగస్వామ్యంతో జరుగుతాయన్నారు. జీరో ప్రాఫిట్‌తో ప్రైవేట్ సంస్థలు ఈ కళాశాలలను అభివృద్ధి చేస్తాయని, 33 సంవత్సరాల తర్వాత మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధీనంలోకి వస్తాయని, కానీ జగన్ మాత్రం పుకార్ల వ్యాపారం చేస్తున్నారన్నారు. నల్ల నోటు జగన్ రెడ్డి ఎంత అబద్ధాలు చెప్పినా 2027 నాటికి మెడికల్ కాలేజీలు నిర్మించి యువతకు వైద్య విద్యను అందిస్తామని, జననేనా బురద జల్లడం ఆపి అభివృద్ధికి సహకరిస్తే ప్రజలు క్షమిస్తారు" అని మంత్రి అనిత పేర్కొన్నారు.

## దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి: కమీషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబరు 12 ,ప్రభాతవార్త: దసరా నవరాత్రుల సందర్భంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని, దేశ,విదేశాలతో పాటు నలు మూలల నుండి వచ్చే భక్తులకు అమ్మవారి దర్శనంలో ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా ఉండేందుకు పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి సల్పుతున్నామనారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఉత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయన్నారు. శుక్రవారం ఉదయం పర్యటనలో భాగంగా దసరా శరన్నవరాత్రుల ఉత్సవ వేడుకల ఏర్పాట్లలో వీఎంసి మెయిన్ ఆఫీస్ వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న హోల్డింగ్ ఏరియాను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ఆదేశాల మేరకు



వీఎంసి మెయిన్ ఆఫీసు వద్ద ఉన్న ఎపిసిపిడిసిఎల్ ఆఫీస్ ప్రాంగణంలో హోల్డింగ్ ఏరియాను ఏర్పాటు చేసేందుకు అక్కడ పెరిగి ఉన్న చెట్లను,పిచ్చి మొక్కలను తొలగించే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా భక్తులకు ఎటువంటి లోపం లేకుండా విజయవాడ నగరపాలక సంస్థ త్రాగునీరు, మరుగుదొడ్లు, ఉచిత చెప్పుల స్టాండ్ వంటి ఏర్పాట్లు చేస్తోందని,39 ప్రాంతాల్లో 25 లక్షల వాటర్ బాటిల్స్,35 లక్షల వాటర్ ప్యాకెట్లను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. 19 ప్రాంతాల్లో 405 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మరోవైపు పారిశుద్ధ్య నిర్వహణకు,పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు 1490 సిబ్బందితో 24 గంటలు మూడు షిఫ్ట్‌లలో పారిశుద్ధ్య నిర్వహణ,ప్రజల సౌకర్యార్థం ఆరు ప్రాంతాల్లో ఉచిత చెప్పుల స్టాండ్లు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.వీఎంసి మెయిన్ ఆఫీసులోని కమాండ్ కంట్రోల్‌లో నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా ఎప్పటికప్పుడు నివేదికలను సేకరిస్తూ,మౌలిక సదుపాయాలలో ఎటువంటి అవసరమైనా వెంటనే కంట్రోల్ రూం ద్వారా అందేటట్లు 24 గంటలు మూడు షిఫ్ట్‌లలో సిబ్బంది పనిచేస్తారని,అంతే కాకుండా మోడల్ గెస్ట్ హౌస్‌లో శాఖల సమన్వయంతో అక్కడ కూడ సిబ్బంది పనిచేయడానికి ఏర్పాట్లు చేసామని తెలిపారు.

## నవరాత్రుల వ్రతాల్లో కాలిఫోర్నియా బాదంతో పోషకాహారం

విజయవాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : సుఖదాన, కాలిఫోర్నియా బాదం వంటి పోషకాలు అధికంగా వుండే పదార్థాలు మెరుగైన శక్తినిస్తే, జీర్ణక్రియకు సహాయం చేస్తాయని మాక్స్ హెల్త్‌కేర్ వద్ద డైటెటిక్స్ రీజనల్ హెడ్ రితికా సముద్దర్ వెల్లడించారు. ఉపవాసాన్ని ఆరోగ్యంగా చేయడానికి సహజమైన బాదం, సబుదాన, బక్వీట్, సమకేరిక్‌లను తీసుకోవాలన్నారు.


## 18 నుండి అసలటికా ల్యాబిండియా, ఫార్మాప్రో, ప్యాక్ ఎక్స్పో

విజయవాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : ఈనెల 18 నుండి 20 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో ప్యాక్ ఎక్స్‌పో 2025 నిర్వహిస్తామని అసలటికా ల్యాబిండియా, ఫార్మాప్రో సంస్థల ప్రతినిధులు వెల్లడించారు. ప్రయోగశాల సాంకేతికత ఫార్మా ఆవిష్కరణలతో కలిసి ఒక కూడలిగా వుండే ఈ ఎక్స్పో పరిశోధన భాగస్వామ్యాలు, భవిష్యత్తుకు సిద్దంగా వున్న పరిష్కారాలకు నాందిగా నిలుస్తాయన్నారు.

## నెట్‌ఫ్లిక్స్ దిగ్రేట్ ఇండియన్ కపిల్‌షోలో ఎన్నో రహస్యాలు

విజయవాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : ఈశనివారం ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో ఎపిసోడ్‌లో ఎన్నో హాస్యపు జల్లులుంటాయని ప్రేక్షకులు తప్ప వీక్షించాలని నెట్‌ఫ్లిక్స్ ప్రతినిధులు వెల్లడించారు. శ్రియ శరణ్, జగపతిబాబు, రితికాసింగ్ లతో తనకు వచ్చిన ఏకైక తెలుగు పదం తెలుగు అని కపిల్ చెప్పడంద్వారా ప్రారంభమయ్యే హాస ్యం తన అతిథులకు హిందీ తెలియకపోవడంతో బాకీ బాచీ ఇంగలీష్, దేఖ్‌తేహై కబ్‌తక్ బచీహై ముజ్‌సే అని నవ్వులు పూయిస్తారన్నారు. హృదయంలో ప్రేమ నింపుకున్న వ్యక్తి జగపతిబాబు అని తేజ సజ్జ చెప్పడం, ప్రతి ఒక్కరు రజనికాంత్ నృత్యానుకరణతో అలరిస్తుందన్నారు.

## వర్సిటీలో ఆన్ క్యాంపస్ డ్రైవ్



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు12, ప్రభాతవార్త: వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం క్యాంపస్ డ్రైవ్ (ఆన్‌లైన్ అసెస్‌మెంట్) నిర్వహిం చారు. బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, బయో కెమిస్ట్రీ విభాగాల విద్యార్థులకు డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీ ఈ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. రెడ్డీస్ నుంచి హెచ్‌ఆర్ వై.నైనా, గ్రేస్ ఆమోర్‌ల పర్యవేక్షణలో డ్రైవ్ జరిగింది. వర్సిటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆఫీసర్ డాక్టర్ తౌసిఫ్ అహ్మద్, సైన్స్ కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ఆఫీసర్ డాక్టర్ సూర్యకామేశ్వరి ఈ క్యాంపస్ డ్రైవ్ ను పర్యవేక్షించారు.

## మంగళగిరిలో కాన్ క్లేవ్-2025

గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో వే-2 న్యూస్ నిర్వహించిన ప్రతిష్టాత్మక కాన్ క్లేవ్-2025 కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని, రాష్ట్రాభివృద్ధి, పారదర్శక పాలన, సాంకేతిక ఆవిష్కరణలు, ప్రజా సంక్షేమం గురించి వివరించారు. కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి, శ్రీభ్రమర టౌన్‌షిప్స్ అధినేత గళ్ళా రామచంద్రరావు కూడా హాజరై ముఖ్యమంత్రి విజన్‌కు మద్దతు తెలిపారు.

## మంత్రి నారా లోకేష్ చొరవతో

# సురక్షితంగా బయటపడ్డ నేపాల్ లో చిక్కుకున్న తెలుగు ప్రజలు

**-ఖాట్మాండూ విమానాశ్రయం నుంచి రాష్ట్రానికి బయలుదేరిన 144 మంది**

**-బీహార్ సరిహద్దు ద్వారా భారత్ లోకి ప్రవేశించిన 22 మంది**

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్12:** నేపాల్ దేశంలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న రాష్ట్రానికి చెందిన వారిని సురక్షితంగా తీసుకువచ్చేందుకు విద్య, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ చూపిన ప్రత్యేక చొరవ ఫలించింది. గత రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులు, కేంద్ర ప్రభుత్వం, నేపాల్ రాయబార కార్యాలయం, రాష్ట్రానికి చెందిన మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు. ఖాట్మాండూ, హేటౌడా, పోఖరా,



సిమికోట్ తదితర ప్రాంతాల్లో తెలుగువారు తలదాచుకున్నారు. వీరందరినీ ప్రత్యేక విమానాలు, రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రానికి తీసుకువస్తున్నారు. మంత్రి లోకేష్ కృషి కారణంగా నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారు సురక్షితంగా బయటపడ్డారు. ఖాట్మాండూ విమానాశ్రయం నుంచి రాష్ట్రానికి బయలుదేరిన 144 మంది ఏపీ వాసులుఇప్పటికే ఖాట్మాండూ విమానాశ్రయం నుంచి ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక విమానంలో 144 మంది బయలుదేరారు. వీరిలో 104 మంది విశాఖ విమానాశ్రయానికి చేరుకోనుండగా.. మరో 40 మంది తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. విశాఖ, తిరుపతి విమానాశ్రయాల్లో తెలుగువారికి స్వాగతం పలకాలని మంత్రి లోకేష్ కూటమి ఎమ్మెల్యేలకు ఆదేశాలు జారీ చేశారు. ఆయా విమానాశ్రయాల నుంచి వారిని స్వస్థలాలకు చేర్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. మరోవైపు నేపాల్ లోని హేటౌడా నుంచి బస్సులో బయలుదేరిన 22 మంది తెలుగువారు బీహార్ సరిహద్దు ద్వారా భారతదేశంలోకి ప్రవేశించారు. అటు నేపాల్ సిమికోట్ నుంచి ప్రత్యేక విమానం ద్వారా 12 మందిని భారత సరిహద్దులోని నేపాల్ గంజ్ కు తరలించారు. అక్కడి నుంచి వీరిని వాహనాల ద్వారా లక్నోకు తరలించారు. లక్నో నుంచి ప్రత్యేక విమానంలో వీరు రాష్ట్రానికి చేరుకోనున్నారు. నేపాల్ లో చిక్కుకున్న ప్రతి తెలుగువ్యక్తిని సురక్షితంగా స్వస్థలాలకు చేర్చే బాధ్యత తీసుకున్న మంత్రి లోకేష్ కు ఈ సందర్భంగా ఏపీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. చివరి తెలుగు వ్యక్తిని రాష్ట్రానికి తీసుకువచ్చే వరకు కొనసాగనున్న హెల్ప్ లైన్ సెంటర్నేపాల్ లో చిక్కుకున్న చివరి తెలుగు వ్యక్తిని రాష్ట్రానికి సురక్షితంగా తీసుకువచ్చేంత వరకు ఏపీ భవన్, ఆర్టీజీఎస్ కేంద్రంలో ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ సెంటర్ కొనసాగనుంది. వారిని తీసుకువచ్చే బాధ్యత కూడా కూటమి ప్రభుత్వం తీసుకోనుంది. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగింది.

## అతిసార వ్యాధి రాకుండా నివారణ చర్యల గురించి

# అవగాహన కల్పించాలి

విజయవాడ కార్పొరేషన్, సెప్టెంబరు 12 ,ప్రభాతవార్త: 56,57,58 డివిజన్‌లలో 11 సచివాలయాల పరిధిలో గల స్పెషల్ ఆఫీసర్లు ప్రతి ఒక్కరికి అతిసార వ్యాధి రాకుండా నివారణ చర్యల గురించి అవగాహన కల్పించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం



మధ్యాహ్నం కొత్త రాజరాజేశ్వరీపేటలో పర్యటించి త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ నిర్వహణ అంశాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త రాజరాజేశ్వరీపేట లని ఆహార దుకాణాలన్నింటిని మూసివేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరికి త్రాగునీరు బుబుల్స్, ట్యాంకర్ల ద్వారా సప్లై చేయాలని, ఆ నీరును కాచి చల్లార్చి మాత్రమే తాగాలన్నారు. నగర పరిధిలోని ఆర్వో ప్లాంట్ల ద్వారా నీటి సరఫరా వ్యాపారం చేస్తున్న ప్రతి ఒక వ్యరికి ఖచ్చితంగా ట్రేడ్ లైసెన్స్, బిఎస్ఐ సర్టిఫికేషన్ ఉండాలని, లేకపోతే వారి దుకాణాలను మూసేయాలని, చికెన్, మటన్ ఆహార దుకాణాలన్నీ మూసివేయాలని, హోటలన్నింటికి ట్రేడ్ లైసెన్స్ ఖచ్చితంగా ఉండాలని, లేకపోతే వాటిని మూసివేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ కె.ప్రభుదాస్, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జయప్రద ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం



వత్సవాయి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : వత్సవాయిలో రాజకీయ కార్యదర్శి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో "జయప్రద ఫౌండేషన్" సౌజన్యంతో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 293మందికి షుగర్, రక్త పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించగా 163 మందికి కళ్ళజోళ్ళు, మరొక 82మందిలో 72మందికి కంటి శుక్రములు, 10మందికి పొరలు ఉన్నట్లు నిర్ధారణ అవ్వడంతో ఆపరేషన్లు అవసరమని తేల్చారు. కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు, పెద్ది రామారావు పెంటాల శ్రీను, కట్టా వేణు, సాగర్ల కృష్ణవేణి, అన్నదేవర రామారావు, ఉప్పుగుండ్ల రాధా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ముందే బిసిల వాటా నిర్ణయించాలి: బిసి సంక్షేమ సంఘం డిమాండ్

విజయవాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : స్థానిక ఎలక్షన్స్ కంటే ముందుగా స్థానిక సంస్థల్లో బిసిల వాటా ఎంతనేది నిర్ణయించాలని, బిసిల రక్షణ చట్టం అమలు, కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ సబ్‌ప్లాన్‌పై తక్షణ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిసి సంక్షేమ సంఘం ఎన్టీఆర్ జిల్లా మేకా వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా లక్ష్మీషాకు వెంవెూరాండంను శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా మేకా వెంకటేశ్వరరావు



మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఆదేశాల మేరకు తాము ఈరోజు మెమొరాండం ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సంఘం విజయవాడ అధ్యక్షులు చిప్పాడ చందు, జిల్లా ఉపాధ్యక్షులు జానకీరాం ప్రసాద్, , బిసి ఉద్యోగ సంఘం రాష్ట్రాధ్యక్షుడు ఎంవిఎస్ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులు ఎం కనకారావు, కల్లుగీత కార్మిక శాఖ నాయకులు వాకా వెంకటేశ్వరరావు, బిసి నేతలు పునుగుపాటి శ్రీనివాస్, పలువురు బిసి నేతలు పాల్గొన్నారు.

## 'అమరావతి - మలేషియా' ఇన్వెస్టర్ మీటింగ్ విజయవంతం

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 12:** 2025 సెప్టెంబర్ 11న మలేషియాలోని సెలాంగోర్ స్టేట్ సెక్రటేరియట్‌లో అమరావతి - మలేషియా ఇన్వెస్టర్ మీటింగ్ విజయవంతంగా జరిగింది. ఈ సమావేశాన్ని సెలాంగోర్ రాష్ట్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మానవ వనరులు పేదరిక నిర్మూలన శాఖ వైబి తువాన్ పప్పా రాయుడు, క్లాంగ్ పార్లమెంట్ సభ్యులు వైబి తువాన్ గణపతిరావు వీరమన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ తరపున దిళిదీతి కమ్యూనికేషన్స్ విభాగ డిప్యూటీ డైరెక్టర్ దక్షిణాసియా ఇన్వెస్ట్మెంట్ ఇన్‌ఛార్జ్ మందపాటి



సిద్ధార్థ వర్మ నాయకత్వం వహించారు. ఆయనతో పాటు మలేషియా ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరఫున రవీంద్రన్ వెంకటసామి, సతీశరావు వేంకటేశలం పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన 20కిపైగా మలేషియా కంపెనీలు, డెవలపర్లు, బిజినెస్ ఛాంబర్ ప్రతినిధులకు పప్పా రాయుడు హృదయపూర్వక స్వాగతం తెలిపారు. అనంతరం సిద్ధార్థ వర్మ అమరావతి రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్‌పై సమగ్రమైన ప్రజెంటేషన్ సహాయంతో వివరించారు. మలేషియా కంపెనీలకు అమరావతిలో లభ్యమయ్యే విస్తృత పెట్టుబడి అవకాశాలను వివరించారు. సమావేశానికి ఇన్వెస్ట్ సెలాంగోర్ ప్రతినిధులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్- సెలాంగోర్ రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, పెట్టుబడి సహకారం మరింత విస్తరించడానికి ఉన్న అవకాశాలను చర్చించారు. మలేషియా ప్రతినిధులు అమరావతి నగరాన్ని సందర్శించాలని అధికారికంగా ఆహ్వానించారు. సమావేశంలో ద్వైపాక్షిక సహకారం బలోపేతం, అమరావతిలో నూతన పెట్టుబడి అవకాశాలను గురించి విస్తృత చర్చలు జరిగాయి.

## అమరావతిలో పర్యావరణ, సామాజిక రక్షణ కార్యకలాపాలపై సంతృప్తి వ్యక్తం చేసిన డబ్ల్యూఅండ్ ఎడిబి బృందం

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 12:** ప్రజారాజధాని అమరావతి నగర అభివృద్ధి, మౌలిక వసతుల ప్రాజెక్టు కింద అమలవుతున్న పర్యావరణ, సామాజిక రక్షణ కార్యకలాపాలను పరిశీలించేందుకు 2 రోజులపాటు వరల్డ్ బ్యాంక్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ బృందం అమరావతిలో చేపట్టిన పర్యటన శుక్రవారంతో ముగిసింది. అమరావతిలో నిర్మాణ పనులు చేపట్టిన ప్రోగ్రాం మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీల ప్రతినిధులు తమ క్యాంపు సైట్‌లలో అమలు చేస్తున్న పర్యావరణ, సామాజిక రక్షణ కార్యకలాపాలను, కార్మికుల భద్రతకై అమలవుతున్న విధానాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమం తుళ్ళూరులోని సిఆర్‌డిఎ కళ్యాణవేదికలో జరిగింది. అమరావతిలో కార్యకలాపాలు అమలవుతున్న తీరు పట్ల బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. శిలీదిల ప్రతినిధులకు ఈ సందర్భంగా బృందం పలు సూచనలు చేసింది. అమరావతిలో లింగవివక్షకు, బాలకార్మికులకు తావులేకుండా కార్మికుల సంరక్షణకు అధికారుల సూచనలమేరకు రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు చేపట్టినట్లు గుత్తేదారు సంస్థలు, శిలీదిల ప్రతినిధులు వివరించారు. తుళ్ళూరులోని దిళిదీతి కార్యాలయంలో అమరావతి అభివృద్ధి ప్రాజెక్టులో విజయవంతంగా అమలు చేసిన భూసమీకరణ విధానం , అలాగే నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీ, భూసేకరణ విధానాల గురించి..ఈ ప్రక్రియలలో అనుసరించిన పర్యావరణ, సామాజిక రక్షణ కార్యకలాపాల గురించి అధికారులు ఈ బృందానికి వివరించారు. రాజధాని అమరావతి అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా నిర్వహించిన సోషల్ ఆడిట్ ప్రక్రియ, సిటిజన్ అడ్వైజరీ గ్రూప్ నుంచి వచ్చిన సలహాలను గురించి బృందానికి వివరించడం జరిగింది. రాజధాని రైతులు, రైతు కూలీల సమస్యలను పరిష్కరించేందుకు అర్జీలు స్వీకరించి ఆయా అర్జీల పరిష్కారానికై సమగ్రంగా ఏర్పాటు చేసిన గ్రీన్స్ రిడ్రెస్సల్ మెకానిజం గురించి వివరించగా ఈబృందం సంతృప్తి వ్యక్తం చేసింది.

## క్రీడాస్ఫూర్తితోనే ఆటంకాలకు అడ్డుకట్ట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు12, ప్రభాతవార్త: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని నిలిపి జీవితంలో ఎదురయ్యే ఆటంకాలకు అడ్డుకట్ట వేసుకోవాలని ఏఎన్‌యు ఇన్‌ఛార్జి వీసి ఆచార్య కె.గంగాధరరావు అన్నారు. వర్సిటీ పరిధిలో వివిధ క్రీడల్లో ప్రతిభ కనబర్చి వర్సిటీకి పతకాలు తీసుకొచ్చిన క్రీడాకారులకు వ్యాయామ విద్య విభాగం శుక్రవారం నగదు పురస్కారాలను అందజేసింది. ఈ కార్యక్రమానికి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.పిఎస్.పాల్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ జనాభాపరంగా మన దేశం రెండో స్థానంలో ఉన్నా ఒలింపిక పతకాల జాబితాలో చాలా వెనుకబడి ఉన్నామన్నారు. ఒలింపిక పతకాలు సాధించాలంటే నిరంతరం శ్రమ, కృషి, పట్టుదల, అంకితభావం, గెలవాలనే తపన, పతకం సాధించాలనే కోరిక ఉండాలన్నారు.





తద్వారా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి పతకాలు సాధించాలనిన క్రీడాకారులను సూచించారు. సౌత్ వెస్‌జోన్ 2024-25 అంతర వర్సిటీల మహిళల వెయిట్‌లిఫ్టింగ్ 76కె.జిల విభాగంలో తెనాలి ఏఎస్ఎన్ కళాశాలకు చెందిన టి.రేణుక బంగారుపతకం, ఆలిండియా ఇంటర్ జోనల్ ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్‌షిప్ పోటీలలో సిల్వర్ పతకం సాధించారు. ఆమెకు రూ.40వేలు అందజేశారు. 71కె.జిల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన గుంటూరు మహిళా కళాశాలకు చెందిన బి.నాని కి రూ.12,500, సౌత్ వెస్‌జోన్ 2024-25 అంతర వర్సిటీల వెయిట్‌లిఫ్టింగ్ 61కె.జిల విభాగంలో సిల్వర్ మెడల్, ఆలిండియా ఇంటర్ జోనల్ ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్‌షిప్ పోటీలలో బ్రాంజ్ పతకం సాధించిన నిడుబ్రోలు పిబిఎన్ కళాశాలకు చెందిన డి.మౌలాలి కి రూ.32,500, సౌత్ వెస్‌జోన్ 2024-25 అంతర వర్సిటీల పురుషుల వెయిట్‌లిఫ్టింగ్ 96కె.జిల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించిన నగరంలోని ఎస్‌విఆర్‌యం కళాశాల విద్యార్థిని ఎ.అరుణేష్‌బాబు కు రూ.10వేలు అందజేశారు.

**క్రీడా కార్యక్రమాల షెడ్యూల్**

వర్సిటీ పరిధిలో ఈ ఏడాది నిర్వహించిన వివిధ క్రీడా పోటీల నిర్వహణపై స్పోర్ట్స్ బోర్డ్ మీటింగ్ జరిగిందని వ్యాయామ విద్య విభాగండైరెక్టర్ ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో బోర్డ్ సెక్రటరి క్రీడా నివేదికను అందజేశారు. అంచనా బడ్జెట్ ను సభ్యులు ఆమోదించారు. క్రీడా అధ్యాపకులకు సంబందించిన అలవెన్స్‌ల పెంపుకు స్పోర్ట్ బోర్డ్ ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.

## స్టేట్ బెస్ట్ టీచర్ ఆవార్డు గ్రహీతకు సన్మానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు12, ప్రభాతవార్త: వర్సిటీ నుంచి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్‌గా, వ్యాయామ విద్య డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆచార్య పి.పిఎస్.పాల్‌కుమార్ ఈఏడాది స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డును సీయం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖా మంత్రి నారా లేకేష్‌ల నుంచి అందుకున్నారు. ఈ సంద ర్భాన్ని పురస్కరించకుని శుక్రవారం జరిగిన వ్యాయామ విద్యా అధ్యాపకుల సమావే శంలో వ్యాయామ విద్య అధ్యాపకుల కార్యవర్గం పాల్‌కుమార్‌కు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి వీసి ఆచార్య కె.గంగాధరరావు ముఖ్య అతిధిగా పాల్గొని పాల్‌కుమార్ దంపతులను ఘనంగా సత్కరించారు.




నిర్యాణం

ది.06-09-2025 శనివారం

కీ॥శే॥ సందిపాము మాణిక్య నిర్మల కుమారి గారు

తెలుగు పండిట్ ZPHS కృష్ణా జిల్లా

స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.

ది.13-09-2025 శనివారము జ్ఞాపకార్థ కూడిక జరుపబడును. కావున తెలియపరచటమైనది.

సమయం : మధ్యాహ్నం 11.30 ని॥లకు

స్థలం : ఐశ్వర్య గ్రాండ్ క్లబ్ హౌస్, ఇబ్రహీం పట్నం, విజయవాడ.



కీ॥శే॥ సందిపాము మాణిక్య నిర్మల కుమారి గారు

భర్త : సందిపాము యోహాన్ గారు

జననం: 22-09-1955 మరణం: 06-09-2025

ఇట్లు :

కుటుంబ సభ్యులు

చరవాణి సంఖ్య : 9494191284

## అక్రమంగా తరలుతున్న 30 బస్తాల యూరియా స్వాధీనం

విజయపురిసౌత్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: మాచర్ల మండలం ఏకోనాంపేట జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై ఎలాంటి బిల్లులు లేకుండా ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 30 బస్తాల యూరియాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



వివరాల్లోకి వెళితే మాచర్ల నుంచి ఏకోనాంపేట వైపు వెళ్తున్న ఆటో ఏపీ 39 డబ్ల్యూఈ 3472 నంబరు గల ఆటోలో సుమారు రూ.7995 విలువగల 30 యూరియా బస్తాలను విజయపురిసౌత్ పోలీసులు తనిఖీ చేశారు. వాటి బిల్లులు చూపించాలని కోరగా ఎలాంటి రసీదులు చూపించకపోవడంతో ఎరువుల బస్తాలను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో మాచర్ల వ్యవసాయ అధికారి డి.పాపకుమారి, విజయపురిసౌత్ ఎస్సై డి.అశోక్, వ్యవసాయ విస్తరణాధికారులు మార్కండేయులు, విజయపురిసౌత్ గ్రామ రెవెన్యూ అధికారి ఎం.రవికుమార్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## గణపవరం స్పిన్నింగ్ మిల్లుల వద్ద గంజాయి తెచ్చి అమ్ముతున్న ఇద్దరు అరెస్ట్

నాదెండ్ల, సెప్టెంబర్12, ప్రభాతవార్త: మండలంలోని గణపవరం స్పిన్నింగ్‌మిల్లులు మరియు చుట్టుప్రక్కల ఏరియాలో అక్రమంగా గంజాయి తరలించడం, కలిగి ఉండటం, అమ్మటం, గంజాయి తాగటం జరుగుతున్నట్లురాబడిన సమాచారం మేరకు రూరల్ సిఐ బి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో నాదెండ్ల ఎస్‌ఐ జి పుల్లారావు తన సిబ్బందితో



కలసి దాడులు నిర్వహించారు. వీరితో పాటు నాదెండ్ల తహసిల్దార్, గణపవరం విఆర్‌ఓలు కలసి శుక్రవారం నూతనంగా నిర్మించిన జాతీయ రహదారి 16బైపాస్ రోడ్డు వద్ద, గణపవరం నుండి కావూరు వైపు వెళ్లే డొంక రోడ్డు దగ్గర ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతుండగా వారిని పట్టుకున్నారు. వారివద్ద నుంచి గంజాయి, అది అమ్మగా వచ్చిన డబ్బులను స్వాధినం చేసుకున్నారు. వారు అరెస్ట్‌చేసిన వారిలో ఒరిస్సా రాష్ట్రానికి చెంది, గణపవరం స్పిన్నింగ్ మిల్ కార్టర్స్‌లో నివాసం ఉంటున్న ఉత్తమ మాలిక్‌ను, ఒరిస్సా రాష్ట్రానికి చెంది గణపవరం మరో స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్న బి బెహరాలను అరెస్ట్ చేశారు. వారి వద్దనుంచి 700 గ్రాములు గంజాయి, రూ 400 నగదును స్వాధినం చేసుకున్నారు. వారిద్దరిని అరెస్ట్‌చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు.

## 'వాహనమిత్ర' పథకం - ఆటోవాలకు 'కూటమి' ప్రభుత్వం ఇచ్చిన దసరా పండుగ



చిలకలూరిపేట,సెప్టెంబర్12,ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రతి వర్గం సంతృప్తిని కాంక్షిస్తూ కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సమిష్టి పోరాటంతో వైసిపి విధ్వంసపాలనకు చరమగీతం పాడిన కూటమి ప్రభుత్వం, ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తుందని వెల్లడించారు. సంక్షేమానికి, అభివృద్ధికి సమప్రాదాన్యత ఇస్తూ జవాబుదారితనంతో కూడిన పారదర్శకపాలనకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. స్త్రీశక్తి ఉచిత బస్ పథకం అమలుతో మహిళా ప్రయాణీకుల సంఖ్య తగ్గి ఆదాయం కోల్పోతున్న ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర కింద సాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షణీయమని అన్నారు. వీరికి దసరాకు రూ 15వేల చొప్పున అందిస్తామని ప్రకటించడం అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్న విషయాన్ని స్పష్టం చేస్తుందని అన్నారు.

## పండరీపురం రోటరిక్లబ్ ఆధ్వర్యంలో కస్తూర్బా పాఠశాలలో ఉచిత దంతవైద్య శిబిరం



చిలకలూరిపేట,సెప్టెంబర్12,ప్రభాతవార్త: పండరీపురం రోటరిక్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని పోతవరం గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధి బాలికల పాఠశాలయందు శుక్రవారం ఉచిత దంత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ దంతవైద్య నిపుణులు పేర్ని కృష్ణమోహన్ పాల్గొని విద్యార్థినిలకు దంతాలు ఎలా శుభ్రపరుచుకోవాలి, వాటిని ఎలా సంరక్షించుకోవాలి అనే విషయాలను తెలియచేశారు. అనంతరం విద్యార్థినీలకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బోనం వెంకటేశ్వరరావు, క్లబ్ డైరక్టర్లు కొల్లా సుబ్బారావు, బి చెంచుపున్నయ్య, రాఘవయ్య, డి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్ కాలేజీలో ఫ్లక్స్‌టెక్ కంపెనీచే ప్రాంగణ నియామకాలు - 9మంది విద్యార్థుల ఎంపిక

నాదెండ్ల, సెప్టెంబర్12, ప్రభాతవార్తం మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న చుండి రంగనాయకులు కళాశాలలో శుక్రవారం ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు, నిఖిల డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఫ్లక్స్‌టెక్ కంపెనీ వారితో ప్రాంగణ నియామకాల కార్యక్రమాన్ని




నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు కళాశాలలకు చెందిన 60మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. సిఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఎటిని మనోహర్ పర్యవేక్షణలో ఈ నియామకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఫ్లక్స్‌టెక్ కంపెనీ మేనేజర్ పి చంద్రశేఖర్, హెచ్‌ఆర్ పి గోపినాథ్ కె రమేష్‌లు నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో సిఆర్ కళాశాలకు చెందిన 9మంది విద్యార్థులు ఎంపిక కాబడ్డారు. వీరందరిని కళాశాల అధ్యక్షులు మరియు కరస్పాండెంట్ చుండి వేణుగోపాల్, కళాశాల డైరక్టర్ చుండి రంగనాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ కళాశాల ఇన్‌చార్జి నిరంజన్, కంప్యూటర్ అధ్యాపకులు చందన, ఎన్‌కె ఫైజులు పాల్గొన్నారు.

## దండమూడిలో 'పొలం పిలుస్తోంది'



చిలకలూరిపేట, సెప్టెంబర్12,ప్రభాతవార్త: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని దండమూడి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఓ సిహెచ్ సరిత మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ 2025-26 సంవత్సరంలో రుతుపవనాలు ఆలస్యం అయినది అని అన్నారు. గత సంవత్సరంలో ఖరీఫ్ సీజన్‌లో 6,800 ఎకరాలు సాగుచేశారని, ప్రస్తుతం 6,500 ఎకరాలు సాగుచేశారని తెలిపారు. అందులోనూ ఇప్పటికి 4,000 ఎకరాలు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. గత సంవత్సరం రబీ సీజన్‌లో షుమారు 4,000 ఎకరాలు పొగాకు సాగు అయిందని, ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు పొగాకు సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసుకొని వేరే పంటలను అమితంగా కల్పిస్తున్నట్లు తెలిపారు. డిఎఎటిటి కోఆర్డినేటర్ మరియు ప్రధాన శాస్త్రవేత్తలు కూడా ఆహ్వానించి క్షేత్రస్థాయిలో రైతులు పొలాలను పరిశీలించి వారికి అత్యాధునికమైన సలహాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు సేవా కేంద్రంలో యూరియా బ్రోకెన్ ప్రోగ్రాం గ్రామకమిటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ ప్రవీణ్, నాగరాజు, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.


## సీనియర్ సిటిజన్లకు టిడిఎస్ అందించాలి



చిలకలూరిపేట, సెప్టెంబర్12, ప్రభాతవార్త: నరసరావుపేట పోస్టల్ డివిజన్ పరిధిలో సీనియర్ సిటిజన్ డిపాజిట్లపై కట్ చేసిన టిడిఎస్‌ను తిరువాత వారి అకౌంట్లకు జమ చేయలేదని, అంతేకాకుండా ఇదే సమస్యలను పోస్టల్ ఏజెంట్లు కూడా ఎదుర్కొంటున్నారని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్‌లోని హెడ్ పోస్ట్‌మాస్టర్ తోట రామకృష్ణకు ఏజెంట్లతో కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం నరసరావుపేట పోస్టల్ ఎస్‌పికి ఈ సమస్య గురించి మాట్లాడారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని డివిజన్ ఎస్‌పి సాధిక్ హామీ ఇచ్చారు.

## వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన మల్లెం అంజమ్మకు ఘనసత్కారం

చిలకలూరిపేటటౌన్, సెప్టెంబర్12: వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన మల్లెం అంజమ్మని బిజెపి నాయకులు సత్కరించారు. పట్టణంలోని ఎన్‌ఆర్‌టి సెంటర్‌లో ఉన్న బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మల్లెం అంజమ్మని దుశ్శాలువాలతో నాయకులు సత్కరించారు.



ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కోట పవన్‌కుమార్ గాంధీ, పట్టణ ప్రధాన కార్యదర్శి సింగరేసు పోలయ్య, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివనాగేశ్వరరావు, కార్యదర్శి గట్టా "హేమకుమార్, బిజెపి నాయకులు బందారు నాగరాజు, స్టేట్ యువమోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పులుగుజ్జు మహేష్, ఓబిసి నాయకులు ఉప్పాల భాస్కరరావు, దడవల పుల్లయ్య, అప్పుకోల మురళీకృష్ణ, బండెల శ్రీనివాసరావు, ఏనుగంటి నరేష్, పోతవరం సుభాని, ఎపి సమైక్య వడ్డెర సంఘం అధ్యక్షుడు వల్లపు శివయ్య, వేముబాబు, బందారు వెంకటేశ్వర్లు, మల్లెం శివగణేష్, వల్లా శ్రీనివాసరావు, వెంకయ్య, ఏడుకొండలు, బత్తుల ఏసుబాబు, శ్రీహరి, అన్నయమ్మ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై చర్చకు రావాలి:

## 'పిన్నెల్లి'కి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి సవాల్

మాచర్ల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి యూరియా కొరతపై పంపిణీపై చర్చకు రావాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం స్థానిక కేసీపీ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



రాష్ట్రంలో ఎరువుల కొరత ఉందని కృత్రిమ పోరాటం చేస్తూ వైసీపీ రైతులను తప్పుదోవ పట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో అన్ని సొసైటీలు, మార్కెట్ యార్డులు, మార్క్‌ఫెడ్, గ్రోమోర్ సెంటర్లలో వందల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మించకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న పిన్నెల్లి.. రైతుల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ, అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ సమర్థవంతంగా అమలు చేసి రైతు బాంధవుడుగా సీఎం చంద్రబాబు నిలిచారన్నారు.

**ఎరువుల కుంభకోణంపై సవాల్‌కు సిద్ధమా?**

వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే పదవిని అడ్డం పెట్టుకుని మీ తండ్రి వెంకటేశ్వరరెడ్డి, పిన్నెల్లి హనిమిరెడ్డిలు చేసిన ఎరువులు, యూరియా కుంభకోణంపై సవాల్‌కు సిద్ధమా అంటూ పిన్నెల్లిని నిలదీశారు జూలకంటి బ్రహ్మానందరెడ్డి. వేల మెట్రిక్ టన్నుల యూరియా, ఎరువులు ఎలా బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకునా్రఁ లెక్కలు బయటపెట్టమంటావా అంటూ ప్రశ్నించారు. మీ ప్రభుత్వ హయాంలో పత్తి, కంది పంటల అమ్మకాల్లో జరిగిన అవినీతిపై త్వరలో రామకృష్ణారెడ్డి అండ్ కోపై ఆధారాలతో ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి రైతులను అన్ని విధాలుగా సర్వనాశనం చేసి, కృత్రిమ పోరాటాలు చేస్తున్నారని, రైతు సంక్షేమాన్ని గాలికొదిలేసి దుర్మార్గపు పార్టీ వైసీపీ అని ఎద్దేవా చేశారు.

**త్వరలో వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన**

వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణ పనులను వచ్చే అసెంబ్లీ సమావేశాలు ముగియగానే సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని, త్వరలో తేదీలు ప్రకటిస్తామని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు. ఏడు దశాబ్దాలకు పల్నాటి ప్రజల కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. మొదటి దశ పనులకు సంబంధించి రూ.340.26 కోట్లు ఇప్పటికే విడుదల చేశారని, రెండో దశకు సంబంధించి అటవీ పర్యావరణ అనుమతులకు పత్రాలు సిద్ధం చేసి కేంద్రానికి పంపామని వివరించారు. లక్ష ఎకరాల సాగు స్థిరీకరణే లక్ష్యంగా వరికపూడిసెల ప్రాజెక్టు రూపకల్పన జరుగుతుందని జూలకంటి ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ మధు, పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు వెంకటరామిరెడ్డి, గోగుల వెంకటరామిరెడ్డి, గుండా శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు కృష్ణవేణి, మంజుల అంజి, పీర్ తదితరులు పాల్గొన్నారు.

## తుదిశ్వాస విడిచేవరకు ప్రజాసేవకు అంకితమై ఉంటా

### కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురామ్

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :తన 41 సంవత్సరాల రాజకీయ జీవితం అంతా నిజాయితీగా ప్రజాసేవకే అంకితమయ్యిందని, తాను చివరి శ్వాస వరకు ప్రజలకు అందుబాటులోనే ఉంటూ సేవకు కట్టుబడి ఉంటానని సీనియర్ నాయకులు, మాజీమంత్రి, కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం



రఘురామ్ అన్నారు. జగ్గయ్యపేట పట్టణ శివారులోని ఒక వేడుక మందిరంలో పలు సహకార సంఘాల పాలకులు శుక్రవారం ఏర్పాటుచేసిన అభినందన, ఆత్మీయ సదస్సులో రఘురామ్‌కు అద్వితీయ సన్మానం జరిగింది. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు తన పట్ల చూపుతున్న ఆప్యాయత, ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా తనపైగల ప్రజల గౌరవాభిమానాలను గమనిస్తుంటే ఎంతో తృప్తి కలిగిందని, చెప్పేందుకు మాటలు కూడా రావటం లేదంటూ రఘురామ్ భావోద్వేగంతో తన హృదయ స్పందనను ఆవిష్కరించారు. తనకు శక్తి, ఓపిక ఉన్నంతవరకు ఈ నియోజకవర్గ ప్రజల కోస ం పనిచేస్తూనే ఉంటానన్నారు. తనకు సిఎం చంద్రబాబు కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ పదవి అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానంటూ దేశంలో ప్రస్తుతం రెండో స్థానంలోవున్న కెడిసిసి బ్యాంక్‌ను రాబోవు రోజుల్లో



నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తా నన్నారు. రైతులకు సకాలంలో రుణాలు అందించటం తన ప్రధాన లక్ష్యమని, అందుకే నియోజకవర్గంలోని అన్ని సొసైటీలకు రూ.12 కోట్లు మంజూరు చేశామన్నారు. విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల అనుభవంతో మాలాంటి వారందరికి పెద్దగా ఉన్న రఘురామ్‌కు సన్మానం చేయటం తమ అదృష్టమన్నారు. జగ్గయ్యపేటకు అవసరమైనన్ని ప్రాజెక్టులు, వాటికి సరిపడ నిధులను తాను సమకూరుస్తానన్నారు. సీనియర్ నేత వేగినేటి గోపాలకృష్ణమూర్తి పోలంపల్లి ప్రాజెక్టు విషయంలో అధికారులు మోసం చేస్తున్నారని ఎన్ని సంవత్సరాలైనా సమస్య పరిష్కారం కావటంలేదని సభలో ఎంపి ప్రసంగానికి అడ్డుతగిలి తన ఆవేదన వ్యక్తంచేశారు. అందుకు స్పందించిన ఎంపి చిన్ని రేపు



ప్రతిపాదనలు పెట్టండి వెనువెంటనే ఎంపి గ్రాంటు మంజూరు చేస్తానంటూ సభలో వాగ్దానంచేశారు. స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ రఘురామ్‌తో కలిసి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటానన్నారు. ఎంపి సహకారంతో మరింత అభివృద్ధికి పాటుపడతామన్నారు. మాజీ ఎంఎల్‌సి టిడి జనార్ధన్ మాట్లాడుతూ దశాబ్ధకాలం తర్వాత ఇలాంటి సభలో పాల్గొనటం సంతోషం కలిగిస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నావంతు సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. రఘురామ్ రాజకీయ జీవిత నేపథ్యం గురించి నాలుగు దశాబ్దాల విషయాలను సభలో మననచేసి కార్యకర్తలను జనార్ధన్ ఆకట్టుకున్నారు. కాగా సభలో డ్వాక్రా పొదుపు సంఘాలకు రూ.12.30 కోట్ల రుణాలు పంపిణీచేశారు. సభలో స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ ఎమ్మెల్సీ, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు టిడి జనార్ధన్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ పోతుల బాలకోటయ్య, నేతలు కట్టా నరసింహారావు, మేకా వెంకటేశ్వర్లు, ధూళిపాళ లక్ష్మణరావు, 26 సొసైటీలకు కొత్తగా పర్సన్‌ఇన్‌ఛార్జిలుగా నియమితులైన వారు, వడ్లమూడి రాంబాబు, చింతల సీతరామయ్య, తొండెపు జగన్మోహనరావు, మల్లెల గాంధీ, నూకల కుమారరాజ, మన్నె కళావతి, కన్నెబోయిన రామలక్ష్మి, పెద్ద సంఖ్యలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 139 మంది లబ్ధిదారులకు రూ.66 లక్షల సిఎంఆర్‌ఎఫ్ నిధులు మంజూరు

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :జగ్గయ్యపేట నియోజకవర్గంలో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 139 మంది లబ్ధిదారులకు శుక్రవారం ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీమున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు రూ.66 లక్షల సిఎంఆర్‌ఎఫ్ నిధుల ఆమోదపత్రాలను పంపిణీచేశారు. పట్టణానికి చెందిన 29 మంది లబ్ధిదారులకు రూ.15,56,730



విలువైన చెక్కులను తమ నివాసంలోని కార్యాలయంలో పంపిణీచేసినట్లు ఎంఎల్‌ఏ కార్యాలయ ప్రతినిధులు మీడియాకు సమాచారం చేరవేశారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని, అనారోగ్యంతో బాధపడేవారికి సహాయపడటం తమ కర్తవ్యమని ఈసందర్భంగా రాజగోపాల్ వ్యాఖ్యానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీమున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావుతోపాటు పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్లు-నేతలు సంగెపు బుజ్జిబాబు, ఇర్రి నరసింహారావు, మల్లెల కొండయ్య, కర్రి చిన్నా, మారేపల్లి శౌరి, పున్నా ఉపేంద్రరావు, గింజుపల్లి కృష్ణ, మారేపల్లి బాష, త్రిపురనేని మురళి తదితరులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

## రైతు బాంధవుడు ఎమ్మెల్యే 'జూలకంటి' : 'యాగంటి'

మాచర్ల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: గత 70 సంవత్సరాలుగా పల్నాడు ప్రజలు మరీ ముఖ్యంగా మాచర్ల, వినుకొండ నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్న వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణ



ఆవశ్యకతను సీఎం నారా చంద్రబాబుకు వివరించి ప్రాజెక్టు నిర్మించడానికి 1930 కోట్లు కేటాయించేలా చేసిన ఘనత రైతు బాంధవుడు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికే దక్కిందన్నారు మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకున్న వ్యక్తి మా ఎమ్మెల్యే అని బ్రహ్మానందరెడ్డిని కొనియాడారు. వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటికే 350 కోట్లు కేటాయించారన్నారు. పనులు మొదలుపెట్టి లక్ష ఎకరాలకు నీరందేలా చేయడమే కాకుండా, పల్నాడు ప్రాంత ప్రజలకు తాగునీరు, సాగునీరు సమృద్ధిగా అందించడమే ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి, కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**సూపర్‌సిక్స్.. సూపర్‌హిట్:** దసరా పండగ రోజున ఆంధ్రరాష్ట్రంలో ఉన్న 2 లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున రూ.450 కోట్లు వాహనమిత్ర కింద వారి అకౌంట్లో నగదు జమ చేయనున్నారు. ఇచ్చిన హామీలే కాకుండా కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల అభ్యుదయానికి కూటమి ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. మంచి మనసున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని యాగంటి కొనియాడారు.

## మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి భరోసా

మాచర్ల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: మాచర్ల 31వ వార్డు, పోలీసు క్వార్టర్స్ లైన్‌లో తెలుగుదేశం పార్టీ కార్యకర్త మందా గురవయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పార్థీవదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మట్టి ఖర్చుల కోసం రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. అలాగే 28వ వార్డు నాగిరెడ్డి బజారులో అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ నాయకులు పూలకొట్టు షేక్ రబ్బాని పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.



## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే చంద్రబాబు ధ్యేయం: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్ల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 30వ వార్డులో ఉన్న 11వ బ్లాక్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధునికీకరణ, పునఃప్రారంభం వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన వసతులు అందుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యారథ్థులకు పాఠ్యపుస్తకాలు, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం, దుస్తులు, బ్యాగులు



అదేవిధంగా తల్లికి వందనం పేరుతో ప్రతిఒక్కరి తల్లుల ఖాతాల్లో రూ.15 వేలు జమ చేస్తున్నారన్నారు. శిథిలావస్థలో ఉన్న 11వ బ్లాక్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను బాగుచేసి దేవాలయంగా తీర్చిదిద్దిన హెచ్‌ఎం కామిరెడ్డి విజయలక్ష్మి పండిట్, కిరీటిరెడ్డిని ఆయన అభినందించారు. మూడు నెలలక్రితం పాఠశాల హెచ్‌ఎంగా బాధ్యతలు చేపట్టి, పాఠశాల దుస్థితిని చూసి చలించి తన కుమార్తె గాదె వేళాంగిణి విజయకీర్తి పేరుతో సుమారు రూ.3 లక్షలు పైచిలుకు వెచ్చించి పాఠశాలను ఆధునికీకరించారు. నూతన దేవాలయంగా తీర్చిదిద్దారు. మదర్‌థెరిస్సా సేవా సంస్థ అధ్యక్షులు గాదె కిరీటిరెడ్డి స్వయంగా గత మూడు నెలల నుంచి పర్యవేక్షిస్తూ ఈ పనులను పూర్తి చేశారు. శుక్రవారం జరిగిన పునఃప్రారంభ వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ప్రముఖ కంటి వైద్యనిపుణులు రామలింగారెడ్డి, డాక్టర్ గుర్రం రాజశేఖరరెడ్డి, ఎంఈఓలు డి.జ్యోతి, అల్లి సురేష్, ఆర్సీఎం చర్చి ఫాదర్ జె.బాలస్వామి, సీనియర్ జర్నలిస్టు మాగులూరి రాంబాబు, 30, 31 వార్డు టీడీపీ ఇన్‌ఛార్జిలు మాచర్ల బాబు, కంభంపాటి దానంబాబు, లయన్స్ క్లబ్ పూర్వపు అధ్యక్షులు బచ్చు సుబ్బారావు, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, హెచ్‌ఎంలు కంభంపాడు, మాచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎంలు విజయకుమారి, ఉషారాణి, విశ్రాంత ఉపాధ్యాయులు ముత్యాల పాపిరెడ్డి, అందుగుల చంద్రయ్య, పల్చూరి నరసింహారావు, రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి, పలు పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. టీచర్లు భవానీ, మాధవీ, రజనీకాంతం, చరితలను అభినందించారు.

## ఇస్లాంలో 5మూల స్థంబాల ఫర్జ్‌ను ముస్లీంలు తప్పనిసరిగా ఆచరించాలి: ముఫ్తీ అస్లింరజాఖాద్రీ

ఎ కొండూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : జగత్ ప్రవక్త హజరత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైమివ సల ం జన్మదిన వేడుకలు ఇస్లాం మిజరీ క్యాలెండర్ నెల బారా రబీవుల్ షరీఫ్ పురస్కరించుకుని జష్నే ఈద్ మీలాద్ ఉన్ నబీ ప్రాముఖ్యతను ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన





సూఫీయిజం పండితుడు ముఫ్తి హజరత్ అస్లం రజాఖాద్రీ సాహెబ్ శుక్రవారం ఈద్ ఉల్ మోమినీన్‌నమాజ్ సందర్భంగా ఇస్లాం మతం నమాజ్ రోజా 1 ఉపవాసం జకాత్ (దానదర్మం) హజ్ (మక్కాయాత్ర) కల్మా (విశ్వాసం) 5 మూల స్థంబాలపై ఆవిర్భవించిందని ఈ 5మూల స్థంబాలపై ప్రతి ఒక్క ముస్లీం తప్ప జగత్ ప్రవక్తకు మనమిచ్చే నిజమైన నివాళి అని ముఫ్తీ అస్లం రజాసాహెబ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ పీఠాదిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ వాస్తుశిల్పి జాఫర్ షరీఫ్, మదీనా మస్జీద్ ఇమాం షాహనూర్, తాజ్ ఖాదర్ బాబు మౌజన్, ఎండి ఇస్మాయిల్, మత పెద్దలు అబ్దుల్ ఖాదర్, కరీముల్లా, షౌకత్, మీర్జావలి, సయ్యద్ రసూల్, అమీన్ సాహెబ్, మహబూబ్ సుభాని, కన్నం సాహెబ్ ముస్లీం యూత్ కమిటీ పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. అతావుల్లా బాబా దర్గాకు వెళ్లి దువా (వేడుకోలు) చేశారు.

## వీధి కుక్కల దాడి: 7గురు గిరిజన లంబాడాలకు తీవ్రగాయాలు

ఎ కొండూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం పంచాయతీ పరిధిలోని మాన్‌సింగ్ తండా గ్రామంలో రెండు వీధి కుక్కలు 7గురు గిరిజన లంబాడాలపై దాడి జరిపి తీవ్రంగా గాయపర్చాయి. ఈ తండా సెంటర్‌లో ఈ వీధి కుక్కలు వెంబడించి కరుస్తుండటంతో పగలు రాత్రి రహదారి వెంట వెళ్లే గిరిజనులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఈ వీధి కుక్కల నిర్మూలనకు గ్రామ ంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండటంతో ప్రజలు గిరిజన లంబాడాలు తీవ్రంగా ఆక్షేపించారు. ఇటీవల వీధి కుక్కల దాడిలో గాయపడ్డ బాధితులు ఎ కొండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యాంటీ రాబిస్ వ్యాక్సిన్ ఇంజక్షన్‌లతో చికిత్స పొందారు. ఒకపక్క కుక్కల బెడద మరోపక్క కోతుల బెడద వల్ల ఇళ్లలోని గృహిణులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధి కుక్కల వల్ల గాయపడిన భూక్యానాగేశ్వరరావు భూక్యా రాముడు, కేలావతు జీనా, కరోతు స్వామి, జె పుల్లయ్య, భరోతు స్వామి చికిత్స పొందుతున్నారు. శునకాల మర్కటాల నివారణకు చర్యలు తీసుకుని ఆదుకోవాలని ఈ గిరిజన తండాలోని గిరిజనులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత

తిరువూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : తిరువూరు టౌన్ విద్యుత్ వినియోగదారులకు శనివారం 11కెవి టౌన్-1 ఫీడర్ నందు లైన్‌ల మరమ్మతులు నిర్వహించుచున్న సందర్భంగా ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది కావున మునుకొల్ల రోడ్డు, కుమ్మరి బజార్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఏరియా, జై బావి సెంటర్ ఏరియా, బోసు బొమ్మ సెంటర్ మెయిన్ రోడ్డు నుండి బాంబే డయింగ్ వరకు, గవర్నమెంట్ హాస్పిటల్ నుండి ఫైర్ స్టేషన్ వరకు, పోలీస్ స్టేషన్ ఏరియాల వినియోగదారులు అంతరాయమునకు సహకరించవలసినదిగా తిరువూరు టౌన్ విద్యుత్ శాఖ వారు కోరుచున్నారు.

## జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు



తిరువూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : తిరువూరు బైపాస్ సెంటర్ నాగుబండి రామారావు సామ్రాజ్యం వి కన్వెన్షన్‌లో 14 ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తున్న సందర్భంగా జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు అభిమానులు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా నిర్వాహకులు కోరారు.

## ఏపిలో జాతీయ పోషకాహార వారోత్సవం

విజయవాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ పోషకాహార వారోత్సవాన్ని విజయవంతంగా అపోలో డయాలసిస్ క్లీనిక్స్ నేతృత్వంలో నిర్వహించారు. సెప్టెంబర్ 1 నుండి 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో పోషకాహారం, మూత్రపిండ ఆరోగ్యం మధ్య వున్న కీల సంబంధాన్ని నిర్వహకులు వివరించారు.

## ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ గోల్డ్‌లోన్ తో మీ కలలు నిజం చేసుకోండి

విజయవాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : సప్నా, ఆప్కా, గోల్డ్‌లోన్ హమారా ఈ ప్రధాన విశ్వాసంతో తమ కలల సాకారానికి లక్షలాది మంది భారతీయులు ఆర్థిక భాగస్వామిగా ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ గోల్డ్‌లోన్‌ను విశ్వసిస్తున్నారని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## మస్కిటో కాయిల్స్‌లో చట్టవిరుద్ధ రసాయనాలు

విజయవాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : భారతదేశంలో దోమల నిర్మూలనకు ఇళ్లల్లో వినియోగించే మస్కిటో కాయిల్స్‌లో వాడే చట్టవిరుద్ధ రసాయనాల వల్ల పెనుముప్పు పెరుగుతుందని పురుగుమందుల యొక్క సురక్షిత వినియోగాన్ని ప్రోత్సహించే లాభాపేక్ష లేని పరిశ్రమ సంఘం హోం ఇన్సెక్ట్ కంట్రోల్ అసోసియేషన్ (హికా) ఏపి తెలంగాణ ప్రజలను మస్కిటో కాయిల్స్ వల్ల ముప్పు ఏర్పడుతోందని హెచ్చరిస్తోంది.

# బాపట్ల జిల్లా వార్త



## పట్టణ పరిశుభ్రతలో ప్రజలు భాగస్వామ్యం కావాలి: ఎంహెచ్ఓ



తెనాలి మునిసిపాలిటీ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: పట్టణ పరిశుభ్రతలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలనిపట్టణ ఆరోగ్యాశాఖధికారి మొవ్వ ఏసుబాబు పిలుపునిచ్చారు.శుక్రవారం పట్టణంలోని 11వ వార్డు పూలే కాలనీలో మున్సిపల్ ఆరోగ్యశాఖాధికారి మొవ్వ యేసుబాబు పారిశుధ్య పనులు పరిశీలించి సిబ్బందికి పలుసూచనలు చేశారు.ఆ ప్రాంతంలో రోడ్డు వెంబడి ఉన్న చెట్ల కొమ్మలను,ట్రాక్టర్ జెసిబి ల ద్వారా తొలగించి,ఆయా ప్రాంతాలను శుభ్రం చేయించారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు,డి. శ్రీనివాసరావు, లక్ష్మీ నారాయణ,గుమ్మడి ప్రసాద్,టివిఎస్.ప్రసాద్, శానిటరీ మేస్త్రి నక్కా శివయ్య, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పట్టణంలో మునిసిపల్ కమీషనర్ విస్తృత పర్యటన:



తెనాలి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: పట్టణంలోని పలువార్డుల్లో మున్సిపల్ ఇంచార్జి కమీషనర్ పి.శ్రీకాంత్ విస్తృతంగా పర్యటించి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రతల గురించి అధికారులకు సూచనలు చేశారు.శుక్రవారం పట్టణములోని 4వ వార్డును సందర్శించిన సమయములో నూతనముగా నిర్మించిన మెటల్ డస్ట్ రోడ్డును పరిశీలించారు.తదుపరి11వ వార్డు నందలి గల 10 యం.యల్.డి ఫీగిశి ప్లాంట్ ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమములో సంబంధిత వార్డు సచివాలయ సిబ్బంది మరియు మునిసిపల్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## రేషన్ షాపు సీజ్



తెనాలి టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: పట్టణంలోని సాలిపేటలో ఉన్న 39వ నెంబర్ రేషన్ షాపును సీజ్ చేసినట్లు తహశీల్దార్ కేవీ.గోపాలకృష్ణ తెలిపారు. ప్రజల నుండి అందిన ఫిర్యాదుల మేరకు తహశీల్దార్ కె వి.గోపాలకృష్ణ శుక్రవారం సంబంధిత 39వ నెంబర్ రేషన్ షాపులో తనిఖీలు నిర్వహించగా,నో స్టాక్ బోర్డు ఉండటంతో పాటు డీలర్ మీద పలు ఫిర్యాదులు ఉన్నట్లు గుర్తించామన్నారు.పట్టణంలో, మండల పరిధిలోని రేషన్ షాపులపై కూడా పలు ఫిర్యాదులు వస్తున్నాయని, కార్డుదారులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## మమ్మల్ని ఎన్నిసార్లు కోర్టుల చుట్టూ తిప్పుతారు?

### ఆయేషామీరా తల్లిదండ్రుల ఆవేదన

తెనాలి టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: గత 18 ఏళ్లగా న్యాయం కోసం పోరాడుతున్నామని, ఇంకా ఎన్నిసార్లు మమ్మల్ని కోర్టులు చుట్టూ తిప్పుతారని, ఆయేషామీరా తల్లిదండ్రులైన ఇక్బాల్ బాషా, శంషాద్ బేగం తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయేషా మీరా హత్య కేసులో ఆమె తల్లిదండ్రులకు సిబిఐ కోర్టు నోటీసులు పంపించిన దృష్ట్యా సెప్టెంబర్ 19వ తేదీన విజయవాడలోని సిబిఐ కోర్టులో హాజరు కావలసిందిగా కోరుతూ సిబిఐ నోటీసులు పంపించగా వారు తిరస్కరించారు. బిడ్డను కోల్పోయి ఆవేదనలో ఉన్న



తమకు ఈనాటికి న్యాయం జరగకపోగా తిరిగి తమనే కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని బాధితులైన తమను కోర్టులు చుట్టూ ఎన్నిసార్లు తిప్పుతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసలైన నిందితులను నేటికీ గుర్తించలేక, కేసును నీరుగార్చు స్తున్నారని వారు వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి,తమకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి,అసలైన నిందితులను శిక్షించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

## సచివాలయ ఉద్యోగుల నిరసన



తెనాలి టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: ఇటీవల రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన క్లస్టర్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, పట్టణంలోని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా తెనాలి మండల ఎంపీడీవో అత్తోట దీప్తికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ప్రభుత్వం సూచించిన విధంగా కౌన్సెల్యం నమోదు,పురమిత్ర నమోదు,ఈ కేవైసీ అప్డేట్ చేయటం,డిజిటల్ రైస్ కార్డులు అందజేయటం,హౌస్ ప్రాపర్టీ టాక్స్ లు అలాగే ఈ వెరిఫికేషన్ లు లాంటి విధుల కోసం ఇంటింటికి వెళ్లి అవమానాలకు గురవుతున్నామని, సచివాలయ ఉద్యోగుల జేఏసీ నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.తమ విద్యార్హతల ఆధారంగా పనులు నిర్ణయించాలని కోరుతున్నామన్నారు.ఈకార్యక్రమంలో పట్టణ మరియు రూరల్ గ్రామాల సచివాలయ ఉద్యోగులు,జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## 14న స్కాలర్‌షిప్పుల పంపిణీ



గుంటూరు విద్య, ప్రభాతవార్త: స్థానిక అరండల్ పేట లోని ఆవోప కార్యాలయములో ఆవోప అధ్యక్షులు కేవీ బ్రహ్మం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తటవర్తి రాంబాబు మాట్లాడుతూ ఆవోప ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 45 లక్షల రూపాయలు స్కాలర్షిప్పు ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ, ఎన్ డి ఆర్ ఎఫ్ కమాండెంట్ ప్రసన్నకుమార్, బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి క్రేన్ సంస్థల అధినేత కాంతారావు, నందనపాటి రామాంజనేయులు, దూంది రాకేష్ తదితరులు పాల్గొంటారని తెలిపినారు. గార్లపాటి సత్యనారాయణ, రావపూడి సుబ్బారావు, వెంకటేశ్వరరావు, మహాలక్ష్మి శ్రీనివాసరావు, మద్ది సాయి రమేష్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'స్థానిక సంస్థల సమస్యలను వెంటనే పరిష్కరించాలి'

పెదనందిపాడు సెప్టెంబరు12. (ప్రభాతవార్త).మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొని ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సి.పి.ఎం .పార్టీ పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు ప్రభుత్వ అధికారులను కోరారు.శుక్రవారం పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో జరిగిన సి.పి.ఎం.పార్టీ మండల కమిటీ సమావేశంలో రమేష్ బాబు పాల్గొని మాట్లాడారు . కాపు వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు. పెదనందిపాడు లోని నల్లమడ వాగు మీద నివసిస్తున్న ఎస్టీలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు అర్హులైన అందరికీ అందజేయాలని కోరారు .అన్నదాత సుఖీభవ కొంతమందికే వచ్చిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని కోరారు. పొగాకు రైతులు పొగాకు కొనుగోలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతుల వద్ద ఉన్నటువంటి పొగాకును పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. రైతులకు ఎరువులు అవసరం మేరకు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే రైతులకు అవసరం మేరకు ఎరువులు యూరియా ,డి .ఏ .పిలుఅందించాలనికోరారు. పార్టీ నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, నల్లమోతు రాజేంద్ర, ఫణిదపు భువనేశ్వరి, మర్రి లక్ష్మి, షేక్ షమ్మి, జంపని రామారావు లు పాల్గొన్నారు.



## సీతారాం ఏచూరి కి ఘన నివాళులు

పెదనందిపాడు సెప్టెంబర్ 12. (ప్రభాతవార్త): పీడిత ప్రజల సమస్యల పరిష్కారమే ఆశయం గా పనిచేయడమే ఏచూరికి మనమిచ్చే ఘనమైన నివాళి అని సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం పెదనందిపాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రంలో సి.పి.ఎం.పార్టీ ఆధ్వర్యంలో ప్రజా నాయకుడు సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సభ .పార్టీ మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు అధ్యక్షతన జరిగింది. తొలుతసీతారాం చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు జంపని రామారావు, కాపు వెంకట సుబ్బారావు లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, జంపని రామారావు, నల్లమోతు రాజేంద్ర, ఫణిదపు భువనేశ్వరి, షేక్ షమ్మి, మర్రి లక్ష్మి,కొర్రపాటి లక్ష్మి, వాసవి తదితరులు పాల్గొన్నారు.



## 'సంతృప్తితో పని చేయాలి'

బాపట్ల,సెప్టెంబర్12,ప్రభాతవార్త: ఉద్యోగులు క్రమశిక్షణ, నైపుణ్యాలతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరిస్తూ సంతృప్తితో పనిచేయాలని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ కమిషనర్ రేవు ముత్యాలరాజు అన్నారు. శుక్రవారం స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం శిక్షణ పొందు తున్న ఎంపిడిఓలు మరియు డిప్యూటీ ఎంపీడీవోలతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధులను నిర్వర్తించే ప్రతి దశలోనూ సవాళ్లు ఎదురవుతాయని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని




పరిష్కరించాలన్నారు. ఏ వనరులు లేని వారికి, ప్రభుత్వ ఉద్యోగుల సహాయం, అవసరం ఉన్నవారికి, ఎక్కువ గుర్తింపు నోచుకోని వారికి ప్రభుత్వ సేవలు అందచేయుటం ద్వార ఉద్యోగ జీవితం సంతృప్తికరంగా ఉంటుందన్నారు. ఈ శిక్షణ ద్వారా పరిపాలన నియమావళిపై స్పష్టంగా అవగాహన పెంపొందించి మార్పులతో కూడిన మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. అనంతరం విస్తరణ శిక్షణా కేంద్రం నిర్వాహణ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించారు. జివిస్ డబ్ల్యూఎస్, వైద్య, విద్య, ఇంజనీరింగ్ తదితర విభాగాల శిక్షణ ఈ కేంద్రంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇటిసి ప్రిన్సిపల్ డి. వెంకటరావు, ప్రొఫెసర్ జెడి అడ్మిన్ ఏపీ ఎస్ ఐ ఆర్ డి. కె. ఎస్ వరప్రసాద్, గుంటూరు జడ్పి సిఇఒ జ్యోతి బసు , డిపిఓ పల్నాడు.ఎస్ వి నాగేశ్వర్ నాయక్, పిడి డిఆర్డిఏ బాపట్ల కె శ్రీనివాసరావు, ఇటిసి వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి పి పద్మజ, డిడిఒ సి.హెచ్ విజయలక్ష్మి, ఏపీడి డ్వామ బి. సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధి పట్ల అవగాహన కల్గిఉంగాలి



బాపట్ల,సెప్టెంబర్12,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ టి.బి వ్యాది పట్ల అవగాహన కల్గి ఉండాలని వసతి గృహ ఇన్‌చార్జ్ పి.ప్రసాద్‌రావు అన్నారు. బాపట్ల పట్టణంలోని రైలుపేట దైతావారి వీదిలో నిరాశ్రయుల వసతి గృహంలో శుక్రవారం టి.బి వ్యాది (క్షయవ్యాది) పైఅవగాహన,సాంపిల్ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాది నివారణ,జాగ్రత్తలు పై ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు పాటిస్తూ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల టిబి హెల్త్ విజిటర్ డి.ధనుంజయరావు,ఎఎన్ఎం,ఆశవర్కర్లు తదితరులు పల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు



కర్లపాలెం,సెప్టెంబర్12,ప్రభాతవార్త: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాకుమాను మండలం కొమ్మూరు గ్రామంలోని శుక్రవారం ఒక నిరు పేద కుటుంబాలకు 20 కేజీలు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇబ్రహీం,షేక్ జిలాని,షేక్ అమీన్ ,షేక్ నాగురా తదితరులు పాల్గొన్నారు

## 15న డివిజన్ స్థాయి ఆటల పోటీలకు ఎంపిక



బాపట్ల,సెప్టెంబర్12,ప్రభాతవార్త: బాపట్ల మండల స్థాయి ఆటల పోటీలను స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 15వ తేదిన నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి 2 డి.ప్రసాదరావు తెలిపారు.స్థానిక మండల విద్యావనరులకేంద్రంలో శుక్రవారం వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలీబాల్, కబాడీ ,షటిల్, బ్యాడ్మింటన్, కోకో, చదరంగం, యోగ సంబంధించిన పోటీలను బాపట్ల డివిజన్ స్థాయిలో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.దీనిలో భాగంగా అండర్ 14 17 బాలికలకు, 17 వ తేదిన, అండర్ 14 17 బాలురకు, బాలురు మరియు బాలికలకు 18 వ తేదిన అథల్టిక్స్ మున్సిపల్ హైస్కూల్ బాపట్ల నందు జరుగుతాయన్నారు.ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎం వర్సిటీలో ఫ్రెషర్స్ డే

మంగళగిరి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: ఏపీ ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో గురువారం సాయంత్రం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇంజనీరింగ్ లిబరల్ ఆర్ట్స్ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వారి ఉజ్వల భవిష్యత్తు కోసం అధునాతన పాఠ్యాంశాలతో కూడిన విద్యను అందుబాటులో ఉంచామన్నారు ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో తరగతి గదులు, హాస్టల్ సదుపాయం, రవాణా సౌకర్యాలు తదితరువన్నీ విద్యార్థులకు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హాస్టల్, మెస్ ఏరియాలో క్యూఆర్ కోడ్ ను అందుబాటులో ఉంచనున్నామనినీ, ఇకమీదట విద్యార్థులు తమ సమస్యలు సూచనలు దీని ద్వారా తెలియపరిచే అవకాశం ఉందన్నారు ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ అలోహ పేరిట విద్యార్థులు



నిర్వహిస్తున్న నూతన విద్యార్థుల పరిచయ కార్యక్రమాన్ని ప్రారంభించారు అదేవిధంగా స్టూడెంట్ కౌన్సిల్ ఉద్భవ్ పేరిట తయారుచేసిన మ్యాగజైన్ని ఆవిష్కరించారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్ స్టూడెంట్ అఫైర్స్ డైరెక్టర్ మేజర్ జనరల్ గురుప్రీత్ సింగ్ అసోసియేట్ డైరెక్టర్ రేవతి బాలకృష్ణ స్టూడెంట్ కౌన్సిల్ ప్రెసిడెంట్ నివేద శ్రీరామ్ హెచ్ఆర్ డైరెక్టర్ ఐజక్ సామల తదితరులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే నరేంద్ర



పొన్నూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వమని, రైతులకు అన్ని విధానల మేలు చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రధా నోద్దేశమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో మన గ్రోమోర్ నూతన ఎరువుల దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత రైతాంగానికి ఎరవులు, పురుగుమందులు, విత్తనాలు నాణ్యమైనవి అందించాలనే ఉద్దేశంతోనే ఇక్కడ ఈ దుకాణాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ప్రాంత రైతులందరూ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అలాంటి రైతులకు మన గ్రోమోర్ కేంద్రం నిర్వాహకులు అధిక దిగుబడులు వచ్చేవిధంగా, నాణ్యమైన పంటలు పండేందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను అందించాలని సూచించారు. గ్రామంలోని మన గ్రోమోర్ ఎరువుల కేంద్రాని న్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఎడిఎ వి.రామకోటేశ్వరి, వ్యవసాయాధికారి ఆర్.వెంకటేశ్వరరావు, మొవ్వా వెంకటకృష్ణ, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ-ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



పొన్నూరు, సెప్టెంబరు 12,ప్రభాతవార్త: ఉద్యోగ, ఉపాధ్యాయుల అపరిష్కృత, దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎపిటిఎఫ్ అధ్యక్షుడు ఎంఎం ఖుద్దూస్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శుక్రవారం సాయంత్రం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అర్జీని అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఆర్థిక బకాయిలు విడుదల చేయడంలోనూ, ఉద్యోగులకు సమయానుకూలంగా జరగాల్సిన ఆర్థిక ప్రయోజనాల విషయంలో కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతన సవరణలు కానీ, కరువు భత్యం మంజూరు కానీ చేయడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఇంత వరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి పెట్టలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎలను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, మెమో నెం.57తక్షణమే అమలు చేయాలన్నారు. 12వ పిఆర్సీ కమిషన్‌ను నియమించి, ఐఆర్ ప్రకటించాలని, అన్ని రకాల బకాయిలు చెల్లించాలని, ఈహెచ్ఎస్ పరిమితిని రూ.25లక్షలకు పెంచాలని, యాప్‌లను, అసెస్మెంట బుక్‌లెట్ విధానాలను రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకటేశ్వర్లు, ఆర్.వెంకట్రావు, కె.ఆదినారాయణ, ఎం.జాన్‌విల్సన్, ఎ.శ్రీనివాసరావు, జి.శివరామకృష్ణయ్య, జె.ఉమాదేవి, బి.శివకుమారి, ఎంఎస్ఆర్ ఆంజనేయులు తదితరులున్నారు.

## 'మృతిచెందిన ఆశావర్కర్ కుటుంబానికి పరిహారం ఇవ్వాలి'

పొన్నూరు, సెప్టెంబరు 12,ప్రభాతవార్త: చేబ్రోలులో గత నాలుగు రోజులుగా జ్వరంతో భాధపడుతూ మరణించిన ఆశావర్కర్ సులోచన కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి దండా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. మృతి చెందిన ఆశావర్కర్ సులోచనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మృతి చెందిన సులోచన కుటుంబాన్ని ఆదుకోవడంతోపాటు ఆ కుటుంబంలో సభ్యులు అర్హతను బట్టి ఉద్యోగం ఇవ్వాలని డిఎంఅండ్‌హెచ్‌ఓను కోరారు. చేబ్రోలులో అధికారులు అనుసరిస్తున్న నిరంకుశ వైఖరి విధానాలవల్లే ఇటువంటి ప్రమాదం జరిగిందన్నారు. కనీసం ఆరోగ్యం సరిగాలేదని చెప్పినా సెలవు ఇవ్వడానికి నిరాకరిస్తూ ప్రాణాల మీదకు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, ఆఫీస్ సిబ్బంది తదితరులు నివాళులర్పించినవారిలో ఉన్నారు.



## నేడు మండలంలో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేత



కొల్లిపర,సెప్టెంబరు 12 ప్రభాతవార్త: మండలంలోని గ్రామాల్లో విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ నిలిపివేస్తున్నట్లు సబ్‌ఇంజనీర్ సత్యన్నారాయణ తెలిపారు.శుక్రవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి ఒంటి గంట వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలియజేసారు.విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

## 'సరిపడా ఎరువులు అందించండి...బ్లాక్ మార్కెట్‌ను అరికట్టండి'

కొల్లిపర,సెప్టెంబరు 12 ప్రభాతవార్త: రైతులకు ఎరువులు సకాలంలో అందకపోవటంతో బ్లాక్ మార్కెట్‌లో కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర సంఘటనా కార్యదర్శి కొండబాబు పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రం కొల్లిపర తహశీల్ధార్ కార్యాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు సరిపడా ఎరువులు అందించాలన్నారు.భారతీయ కిసాన్ సంఘ్ కార్యవర్గ సభ్యులు వంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ ఎరువులు కొరత కారణంగా రైతులు ఎరువులు షాపులు వద్ద పడిగాపులు పడాల్సి వస్తుందన్నారు.భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అద్యక్షుడు కొండా కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో 15 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలను రైతులు పండిస్తున్నారని..రైతులకు యూరియా సక్రమంగా అందకపోవటంతో అధిక ధరలకు బ్లాక్ మార్కెట్‌లో కొనాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఎరువులను అధిక ధరలకు అమ్ముతున్న ఎరువుల షాపుల యజమానులపై తగిన చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు తహశీల్ధార్ సిద్ధార్థకు వినతి పత్రం అందజేసారు.కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు భీమవరపు బ్రహ్మానందరెడ్డి,వింతా వేణుగోపాలరెడ్డి,కన్నెగంటి విజయకుమార్,విస్సారపు నాగేశ్వరరావు,గుడిబండి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 'పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలి'



కొల్లిపర,సెప్టెంబరు 12 ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలని..సీపీఎస్ రద్దు చేయాలని..అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ మండల శాఖ అద్యక్షుడు టి.ఏసుబాబు అన్నారు.శుక్రవారం ఆర్థిక ఇతర డిమాండ్స్ నెరవేర్చాలని కోరుతూ ఏపీటీఎఫ్ రాష్ట్ర పిలుపు మేరకు మండల కేంద్రం కొల్లిపర తహశీల్ధార్ కార్యాలయం ఎదుట ఏపీటీఫ్ సంఘ సభ్యులు నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఏసుబాబు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అణుగుణంగా వేతన సవరణలుగాని..కరువు భత్యం మంజూరు గాని జరగటంలేదన్నారు.అనంతరం డిప్యూటి తహశీల్ధార్ రాజేష్‌కు ఏపీటీఎఫ్ సంఘ్ సభ్యులు డిమాండ్లుతో కూడిన వినతి పత్రాన్ని అందజేసారు. ఏపిటీఎఫ్ సంఘ సభ్యులు ఏ.గోపి,వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఫ్రైడే డ్రైడే...

తెనాలి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: : పట్టణంలోని చినరావూరు తోటలోని మదర్ థెరిస్సానగర్ నందు ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మలేరియా శాఖ వారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ నీటి నిలువ లేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమల నిర్మూలన సాధ్యమని ప్రజలు ఎక్కడ నీటిని నిలువలు లేకుండా చూసుకోవడం ద్వారా దోమల యొక్క ఉత్పత్తి తగ్గి దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్ గునియా, మెదడువాపువంటి వ్యాధుల వ్యాప్తిని అరికట్టడానికి అవకాశం కలుగుతుందన్నారు. పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ ప్రజలు ఇంటి లోపల ఇంటి బయట నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, మలేరియా ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్తలు షేక్ రషీద్, సయ్యద్ కరీముల్లా, మహిళా ఆరోగ్య కార్యకర్త పాముల అన్నపూర్ణ, ఆశా కార్యకర్తలు, బళ్ళ సుధారాణి, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తెనాలి, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త) : 11కెవి లైన్‌లు మరమ్మతులు మరియు లైన్‌లకు అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించుటకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్‌కుమార్ తెలిపారు. మరమ్మత్తులు, చెట్టు కొమ్మలు తొలగించుపనులు జరుగుతున్న కారణంగా నేడు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా అంతరాయం కారణంగా వినియోగదారులు సహకరించాలని కోరారు.

## చర్మకారులు పిఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గుంటూరు విద్య, ప్రభాతవార్త: ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా చర్మకారులు, పాదరక్షల తయారీ కళాకారులు తగిన లబ్ధి పొందాలని భారత ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్వర్ణాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా చర్మకారులు లబ్ధి పొందే అంశాలలో పిఎమ్ విశ్వకర్మ డాట్ జివోవి డాట్ ఇన్ వెబ్సైట్ ద్వారా మరిన్ని వివరాలు పొందుకోవటమే కాకుండా దరఖాస్తులు సమర్పించుకోవడానికి కూడా అవకాశం ఉందన్నారు. లబ్ధి పొందాలనుకున్న చర్మకారులు ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్, బ్యాంకు ఖాతా వివరాలు, రేషన్ కార్డు తదితర అవసరమైన పత్రాలను ముందుగా సిద్ధం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. లబ్ధి పొందాలనుకునేవారు 18 సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకునికి డాక్టరేట్

పొన్నూరు, సెప్టెంబరు 12,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.ప్రవీణ్‌కుమార్ అనే అధ్యాపకుడికి సీఎస్ఈ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌ఫార్మర్-బేస్డ్ డీప్ లెర్నింగ్ మోడల్స్ ఫర్ ఎమోషన్ రికగ్నిషన్ ఇన్ ఇంగ్లీష్ పొయిట్రీ అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని సీఎస్ఈ డిపార్టుమెంట్‌కు చెందిన ప్రొఫెసర్ ఎస్వీ ఫణికుమార్



గైడ్‌గా వ్యవహరించారని చెప్పారు. ఈయన తన పరిశోధనలో భాగంగా 1ఎస్‌సీఐ, 3స్కోపస్ పేపర్లు పబ్లిష్ చేశారని తెలిపారు. పీహెచ్‌డీ పట్టా పొందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.ప్రవీణ్‌కుమార్‌ను వర్సిటీ వీసి పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# 19న 'అందెలరవమిది' గ్రాండ్‌గా విడుదల



నాట్యమార్గం ప్రొడక్షన్స్ బ్యానర్ పై శివ బట్టిప్రోలు సమర్పణలో ఇంద్రాణి ధవళూరి నిర్మాతగా దర్శకురాలిగా తెరకెక్కించిన చిత్రం అందెల రవమిది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ తెలుగు సినిమా ప్రముఖుల మధ్య ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో దర్శకురాలు ఇంద్రాణి దవళూరి మాట్లాడుతూ, ఇలాంటి ఒక గొప్ప సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. తెలుగులో వచ్చిన ఎన్నో అద్భుతమైన సినిమాలు ముఖ్యంగా స్వర్ణకమలం సినిమా ఎంతో ప్రత్యేకం అని, ఆ సినిమా నుంచి ఎంతో స్ఫూర్తి పొందినట్లు చెప్పారు. విశ్వానాథ్ సినిమాలు కూడా ఎంతో ఇష్టమని పేర్కొన్నారు. ఈ సినిమా ఇంత బాగా రావడానికి ఎంతో మంది కృషి ఉంది అని పేర్కొన్నారు. తెలుగు ఇండస్ట్రీలో ఎంతోమంది తనకు ఇన్స్పిరేషన్ అని చెప్పారు. తెలుగు సినిమా నిర్మాత కేఎస్ రామారావు, దాము లాంటి పెద్దలు ఈ సినిమానుప్రోత్సహించడానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సినిమా పాటలు ఆదిత్య మ్యూజిక్ లో ప్లే అవుతున్నాయని, ఈ సందర్భంగా ఆదిత్య మ్యూజిక్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. కేఎస్ రామారావుమాట్లాడుతూ, ఇంద్రాణి ధైర్యాన్ని మెచ్చుకోవాలి, ఇలాంటి క్లాసికల్ టైటిల్ తో ఈ రోజుల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చినందుకు అని చెప్పారు. ఒక గొప్ప ఆర్ట్ సినిమాను తీయడమే కాకుండా ఇంద్రాణి నిర్మాత, దర్శకురాలు, లీడ్ యాక్టర్ కావడం సంతోషం అని చెప్పారు. అలాగే ఈ సినిమాలో మ్యూజిక్ అలాగే పాటలు కూడా చాలబాగున్నాయి అన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సినిమా పూర్తిగా కమర్శియల్‌గా మారిపోయిందని, ఇలాంటి సమయంలో సాంప్రదాయ సంగీతం, నాట్యంతో మళ్లీ ఇండస్ట్రీకి ప్రాణం పోయడానికి అమెరికా నుంచి వచ్చారు అని కొనియాడారు. అలాగే ట్రైలర్ చూస్తే.. డ్యాన్స్ మాత్రమే కాదు నటన కూడా చాలా బాగుంది అన్నారు. ఈ సినిమాను ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిమీద ఉందన్నారు. నిజమైన ప్యాషన్ అంటే ఇదే అని దాము ప్రసాద్ అన్నారు. చాలామంది ఇండస్ట్రీకి ఎందుకు వస్తున్నారు. అంటే ప్యాషన్ అంటారు కానీ ఇంద్రాణి ఫ్యాషన్ అంటే ఏంటో చూపించారు. ఒక సినిమాని హార్ట్ ఫామ్‌లో తీయడం ఉంటే మామూలు విషయం కాదు అందులోనూ నాట్యం అనే ఆటో ఫార్ములా ఎంచుకొని ఇంత చక్కగా ఒక సినిమాను ప్రేక్షకులకు అందించిన ఇంద్రానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తారు. అందెల రవమిది సినిమా కోసం ఇంద్రాణి ఎంత కష్టపడిందో అంతే ఇష్టపడి చేసింది అన్నారు ఇలాంటి సినిమా ఈ రోజుల్లో వస్తుంది. అని ఎవరు అనుకోరు కానీ ఇది కచ్చితంగా ప్రజలకు నచ్చుతుంది అని ఆశిస్తున్నాను. కచ్చితంగా ఈ సినిమా కోసం అందరూ చాలా మనసుపెట్టి చేశారు ప్రతి ఒక్కరికి సినిమా చేరువవుతుంది అని అన్నారు. అందెల రవమిది సినిమా, ఈ టైటిల్ పోస్టర్ చూస్తుంటే సాగరసంగమం సినిమా గుర్తుకు వస్తుందని యూఎఫ్ఓ లక్ష్మణ్ అన్నారు. ఆ ఇన్స్పిరేషన్‌తో చిన్నప్పుడు కొన్ని రోజులు డ్యాన్స్ నేర్చుకున్నట్లు తెలిపారు. ఇక ఈ సినిమా గురించి మాట్లాడితే.. ఇప్పటి వరకు 11 అంతర్జాతీయ అవార్డులను గెలుచుకుంది అన్నారు. అలాగే బెస్ట్ యాక్టర్ అవార్డు కూడా రానుందని తెలిపారు. సినిమాను తెలుగులో రిలీజ్ చేద్దామని అనుకున్నప్పుడు ఎవరు సపోర్ట్ చేస్తారు. డిస్ట్రిబ్యూటర్స్ ఎలా అనుకున్నామని, కానీ ఈ రోజు చాలామంది ఇండస్ట్రి పెద్దలు సపోర్ట్ ఇస్తున్నారని తెలిపారు. ఇక సినిమా కచ్చితంగా మంచి ఆదరణ పొందుతుంది అని లక్ష్మణ్ చెప్పారు. ఈస్ట్ వెస్ట్ అధినేత రాజీవ్ మాట్లాడుతూ, ఈ సినిమా ఎంతో ప్రత్యేకం అన్నారు. ఈ రోజుల్లో ఇలాంటి సినిమా అంటే మాములు విషయం కాదు అంతే కాదు ఇంద్రాణి తన చిన్నతనం అంటే 8 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు 1000కి పైగా డ్యాన్స్ ఫర్ఫార్మెన్సులు ఇచ్చారు అని చెప్పారు. అలాగే అమెరికాలో డ్యాన్స్ స్కూల్ ఏర్పాటు చేయడం, అక్కడ స్టూడెంట్స్‌ను తయారు చేయడం గ్రేట్ అని చెప్పారు. అలాగే ఈ సినిమాఅంతర్జాతీయంగా ఎన్నో అవార్డులు గెలుచుకుంది అని చెప్పారు. సెప్టెంబర్ 19 న థియేటర్లోకి వస్తుందని చెప్పారు. ఓటీటీలో 1800 సినిమాలు చేసినట్లు చెప్పారు. సినిమాను ప్రోత్సహించాలని కోరారు. సినిమా పేరు: అందెల రవమిది నటీనటులు: ఇంద్రాణి దావలూరి, విక్రమ్ కొల్లూరు, తనికెళ్ల భరణి, ఆదిత్యమీనన్, జయలలిత, ఆది లోకేష్, నిర్మల తదితరులు. నిర్మాత దర్శకుడు: ఇంద్రాణి దావలూరి, బ్యానర్ : నాట్యమార్గం ప్రొడక్షన్స్, డిఓపి: ఎస్కె భూపతి, హర్ష్ మహదీశ్వర్ ఎడిటర్: ఆవుల వెంకటేష్, సంగీతం: కార్తీక్ కొడకండ్ల, కొరియోగ్రఫీ: స్వర్ణ మాస్టర్, ఇంద్రాణి దావలూరి స్క్రీన్ ప్లే: వేణు నక్షత్రం, గంటారా మోహనరావు, సాయిరామ్ పల్లె పోస్ట్ ప్రొడక్షన్: డిజిపోస్ట్యు. కళ్యాణ్ చక్రవర్తి, డి. రఘు, వర్మ పబ్లిసిటీ డిజైన్లు: అనిల్‌భాను, కథ: వేణు నక్షత్రం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : సురేష్ ఉత్తారాది కోడైరెక్టర్: సాయిరామ్ పల్లె
పి ఆర్ ఓ : హరీష్ దినేష్

# 'చాయ్‌వాలా' నుంచి విడుదలైన తొలిపాట



వైవిధ్యమైన సినిమాలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న యంగ్, ప్రామిసింగ్ యాక్టర్ శివకందుకూరి హీరోగాచాయ్ వాలా అనే చిత్రాన్ని హర్షికప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాధా విజయలక్ష్మి, వెంకట్ ఆర్. పాపుడిప్పు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రమోద్ హర్ష రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్, టీజర్‌లకు ప్రేక్షకుల నుంచిఅమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో మేకర్స్ గురువారం రోజున తొలి పాటను విడుదల చేశారు. 'సఖిరే'అంటూ సాగే ఈ మెలోడీ సాంగ్ హృదయాలను హత్తుకుంటోంది. క్యాచీ ట్యూన్‌తో మ్యూజిక్ డైరెక్టర్ ప్రశాంత్ ఆర్. విహారి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. సురేష్ బనిశెట్టి రాసిన ఈ పాటను కపిల్ కపిలన్ పాడారు. ప్రేయసిపై గుండెలనిండా స్వచ్ఛమైన ప్రేమను నింపుకున్న హీరో తన భావాలను అందంగా ఈ పాట రూపంలో వ్యక్తం చేస్తున్నారు. హీరో శివ కందుకూరి స్టన్నింగ్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్నారు. హీరోయిన్ తేజు అశ్విని బ్యూటీతో చూపులు తిప్పుకోనీయటం లేదు. ఈ మెలోడీలో రొమాంటిక్ మూమెంట్స్ విజువల్ ట్రీట్‌లా ఉంది. పాట అందరూ పాడుకునేలా ఉంది. కపిల్ కపిలన్ గొంతు నుంచి వచ్చిన ఈ పాట మరింత మాధుర్యంగా అనిపిస్తోంది. ప్రేమించేవాళ్లకు, మ్యూజిక్ లవర్స్‌కు ఈ పాట బాగా కనెక్ట్ అవుతుంది. ప్రమోద్ హర్ష దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు ప్రశాంత్ ఆర్. విహారి సంగీతాన్ని అందిస్తున్నారు.

# ఫ్యాషన్‌కి కేరాఫ్ అడ్రస్‌గా జాన్వీ 'ప్రాడాశారీ'

ఫ్యాషన్‌కి కేరాఫ్ అడ్రస్‌గా జాన్వీ 'ప్రాడాశారీ'తో అందరి దృష్టి తన వైపే! జాన్వీ కపూర్ తాను వేసుకున్న డ్రెస్ తో భారతీయ సంప్రదాయం ఎలాంటిదో ప్రపంచ దేశాలకు చాటి చెప్పింది. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తాజాగా టొరంటో అంతర్జాతీయ చలన చిత్రోత్సవం (టిఐఎఫ్ఎఫ్)లో మెరిసింది. అక్కడ ఈమె వేసుకున్న బంగారు రంగు 'ప్రాడా శారీ' అందరి దృష్టిని ఆకర్షించింది.. ఈ (టిఐఎఫ్ఎఫ్ )లో అందరికంటే జాన్వీ కపూర్ సెంటరాఫ్ అట్రాక్షన్ గా నిలవడంతో జాన్వీకపూర్ వేసుకున్న ఆ బంగారు వర్ణపు ప్రాడాసారీ గురించి సోషల్ మీడియాలో ఎన్నో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. జాన్వీకపూర్ తాను వేసుకున్న డ్రెస్‌తో భారతీయ సంప్రదాయం ఎలాంటిదో ప్రపంచ దేశాలకు చాటి చెప్పింది. ఓవైపు ఫ్యాషన్‌గా ఉంటూనే మరోవైపు తన డ్రెస్‌తో భారతదేశ గొప్పతనాన్ని టిఐఎఫ్ఎఫ్‌లో ప్రదర్శించింది. రియాకపూర్ స్టైల్ చేసిన జాన్వీ కపూర్ వేసుకున్న ఈ ప్రాడా స్ప్రింగ్ 2004 కలెక్షన్‌నుండి బంగారు దుస్తులలో బయటికి వచ్చింది.. జాన్వీకపూర్ వేసుకున్న ఈ ప్రాడాశారీ లుక్ డీకోడింగ్ శారీతో ప్రేరణ పొంది పట్టుతో తయారు చేయబడిన స్ట్రాప్ లెస్ బంగారు వర్ణం శారీ ఇది. అలాగే జాన్వీకపూర్ తన భుజాలపై ధరించిన మ్యాచింగ్ కోటు ఆమె అందాన్ని మరింతగా పెంచింది.. తక్కువ మేకప్.. అందమైన జుట్టుతో జాన్వీ కపూర్ అందర్నీ ఆకర్షించింది. అలాగే ఐకానిక్ కొల్హాపురి చప్పల్‌నీ రీ క్రియేట్ వెర్షన్ అయిన అప్రజిత టూర్ రూపొందించిన బంగారు పట్టి చెప్పులు. ఆమె వేసుకున్న డ్రెస్‌కి మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి. జాన్వీకపూర్ స్టైల్ చేసిన ఈ ప్రాడా స్ప్రింగ్ 2004 కలెక్షన్ గురించి చూసుకుంటే. భారతీయ వారసత్వానికి ప్రతీక అయిన మియాసియు ప్రాడా స్ప్రింగ్ ..2004లో దీన్ని ఆవిష్కరించారు.. ఇది సాంస్కృతిక సూచనలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. జాన్వీకపూర్ వేసుకున్న ఈ గోల్డెన్ దుస్తులు 1950 నాటి డిజైన్‌తో స్ఫూర్తి పొందింది. ఈ ప్రాడా శారీ. 2004 సేకరణకు చెందిన శారీ సిల్హౌట్ ను గుర్తుకు తెస్తోంది అని ఫ్యాషన్ ప్రియులు కూడా కామెంట్లు చేస్తున్నారు.



# 'కిష్కింధపురి'కి అద్భుతమైన రెస్పాన్స్ రావడం ఆనందంగా ఉంది: బెల్లంకొండ సాయి శ్రీనివాస్



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ లేటెస్ట్ థ్రిల్లింగ్ బ్లాక్ బస్టర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రాన్ని కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. అద్భుతమైన ప్రీమియర్స్ తో మొదలైన ఈ చిత్రం సెప్టెంబర్ 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ లో నిర్వహించారు.

ప్రెస్ మీట్ లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇది చాలా హ్యాపీ మూమెంట్. మూడు ప్రీమియర్ షోలు వేద్దామనుకుని మొదలైన మా సినిమా 66 షోలు పడ్డాయి. ఆర్గానిక్‌గా మా సినిమా ఆడియన్స్ కి రీచ్ అయింది. ఆడియన్స్ ఇచ్చిన ప్రేమ ఆదరణ అంత ఇంతా కాదు. మేము చాలా జెన్యూన్ గా ప్రేమను సంపాదించాం. ఈ ప్రేమ కొనసాగుతుంది. తెలుగు ప్రేక్షకులు చాలా గొప్పోళ్ళు. గొప్ప సినిమాని కాపాడుతారు. ఒక కొత్త జోనర్, ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని చాలా కృషి చేసి సినిమా చేశాం. దీనికి సాహుఎంతగానో సపోర్ట్ చేశారు. ఈ సినిమా ఖచ్చితంగా చాలా మంచి రేంజ్ కి వెళుతుంది. చేతన్ భరద్వాజ్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఈ సినిమా తర్వాత తను చాలా గొప్ప స్థాయికి వెళ్ళిపోతున్నారు. ఈ సినిమాని థియేటర్లో చూసిన ప్రతి ఒక్కరూ చాలా గొప్ప రెస్పాన్స్ ఇచ్చారు. ఇది అందరికీ నచ్చే సినిమా. కళ్యాణ్‌ఓజీ వచ్చేంతవరకు మా సినిమా వెళుతూనే ఉంటుంది. 1400 మంది క్రౌడ్ తో సినిమా చూశాను. రెస్పాన్స్ మామూలుగా లేదు. ఈ సినిమాని చూసి ఎలా ఉందో జెన్యూన్ గా చెప్పండి. ఇది ప్రేక్షక దేవుళ్ళని మెప్పించే సినిమా.

నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ, ఈ సినిమాని సపోర్ట్ చేసిన అందరికీ థాంక్యూ. మీడియా వారు ఈ సినిమాని ప్రేక్షకులకు దగ్గరగా తీసుకువెళ్లారు. డిస్ట్రిబ్యూటర్స్ నుంచి ఆడియన్స్ నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. మేము అనుకున్న దాని కంటే డబల్ ఇంపాక్ట్ రెస్పాన్స్ వస్తుంది. ఇండస్ట్రీ నుంచి కూడాచాలా మంది ఫోన్ చేసి విష్ చేశారు. మా బ్యానర్ లో చాలా మంచి సినిమా పడింది.

మా హీరో సాయికి డైరెక్టర్ కౌశిక్ కి హీరోయిన్ అనుపమకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. వారి సహకారంతోనే ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చాను. ఇది వెరీ ప్రౌడ్ మూమెంట్. డైరెక్టర్ కౌశిక్ మాట్లాడుతూ, అందరూ కలిసి మా సినిమాని మంచి సక్సెస్ఫుల్ ఫిలిం చేసినందుకు థాంక్యూ సో మచ్. ఫస్ట్ టైం హిట్ కొట్టినప్పుడు ఆ మూమెంట్ లైఫ్ లాంగ్ గుర్తుండిపోతుంది. ఈ మూమెంట్ ని నేను లైఫ్ లాంగ్ గుర్తుపెట్టుకుంటాను. సాహు, సాయి సపోర్ట్ తోనే పాజిబుల్ అయింది. సినిమాకి వచ్చిన రెస్పాన్స్ చూస్తుంటే చాలా హ్యాపీగా ఉంది. ఈ మూమెంట్ ని ఎప్పటికీ సెలబ్రేట్ చేసుకుంటాను. మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ భరద్వాజ్ మాట్లాడుతూ, చాలా హ్యాపీ మూమెంట్ ఇది. సినిమాకి పాజిటివ్ రెస్పాన్స్ ఉంది. ఆడియన్స్ రెస్పాన్స్ మాకు గొప్ప బలాన్ని ఇచ్చింది.

# 'టన్నెల్ టీం' స్పెషల్ అభినందనలు

పండంటి బిడ్డకు జన్మను ఇచ్చిన లావణ్య త్రిపాఠి, వరుణ్ తేజ్‌లకు అభినందనలు తెలిపిన అథర్వ మురళి 'టన్నెల్' టీం.. సెప్టెంబర్ 19న గ్రాండ్ రిలీజ్ మెగా జంట వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి బుధవారం (సెప్టెంబర్ 10) పండంటి బిడ్డకు జన్మను ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మెగా ఫ్యామిలీ, మెగా ఫ్యాన్స్ అంతా కూడా సంతోషం లో మునిగి తేలుతున్నారు. అభిమానులు, శ్రేయోభిలాషుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతుండగా.. ఈక్రమంలో లావణ్య త్రిపాఠి నటించిన 'టన్నెల్' టీం స్పెషల్ విషెస్‌ను అందించింది. తల్లిదండ్రులు గా ప్రమోట్ అయిన వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠిలకు 'టన్నెల్' మేకర్స్ కంగ్రాట్స్ తెలిపారు .రవీంద్ర మాధవ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అథర్వ మురళి, లావణ్య త్రిపాఠి జంటగా నటించారు. సెప్టెంబర్ 12న విడుదల కావాల్సి ఉండగా..ప్రస్తుతం ఓ వారం వాయిదా వేశారు. అలా ఈ మూవీని సెప్టెంబర్ 19న గ్రాండ్‌గా థియేటర్లోకి తీసుకు వచ్చేందుకు నిర్మాత సన్నాహాలు చేస్తున్నారు. టన్నెల్ యాక్షన్‌థ్రిల్లర్ మూవీ అని టీజర్, ట్రైలర్ చూస్తే అర్థం అవు తుంది. అడ్రినల్ రష్ ఇచ్చేలా, ఉత్కంఠ రేకెత్తించేలా సస్పెన్స్, థ్రిల్లిం గ్ మూమెంట్స్ ఉన్నాయని తెలుస్తోంది. మరీ ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు అందరినీ సర్ ప్రైజ్ చేసేలా ఉన్నాయి. క్రైమ్‌లు చేస్తున్న సైకోని పోలీస్ ఆఫీసర్ ఎలా పట్టుకున్నాడు? అనే పాయింట్‌తో 'టన్నె ల్' రాబోతోంది. టన్నెల్ టీజర్, ట్రైలర్ ఇప్పటికే ప్రేక్షకుల్లో అంచ నాల్నిపెంచేశాయి. లచ్చురామ్ ప్రొడక్షన్స్ మీద టన్నెల్ మూవీని తెలుగులో రాజు నాయక్ గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు.



# మంచు మనోజ్ పెర్‌ఫార్మెన్స్‌కు ప్రేక్షకులు ఫిదా



రాకింగ్ స్టార్ మంచు మనోజ్ ఎలాంటి కమ్ బ్యాక్ మూవీ కోసం ఇన్నాళ్లు వేచి చూశాడో అది "మిరాయ్" రూపంలో దక్కింది. ఈ రోజు థియేటర్స్ లోకి వచ్చిన ఈ చిత్రంలో బ్లాక్ స్వార్డ్ గా మంచు మనోజ్ పర్ ఫార్మెన్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. మనోజ్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎలక్ట్రిఫైయింగ్ యాక్షన్ స్టంట్స్ "మిరాయ్" సినిమాకు హైలైట్ గా నిలుస్తున్నాయి. ఇన్నాళ్లు మనోజ్ లాంటి యాక్టర్ ను స్క్రీన్ మీద మిస్ అయ్యామంటూ ప్రేక్షకులు సోషల్ మీడియా పోస్ట్ లు చేస్తున్నారు. అద్భుతమైన పర్ ఫార్మర్ దొరికితే విలన్ క్యారెక్టర్స్ హీరోను కూడా డామినేట్ చేస్తాయనేందుకు మనోజ్ చేసిన బ్లాక్ స్వార్డ్ ఎగ్జాంపుల్ అంటూ నెటిజన్స్ ప్రశంసిస్తున్నారు. మనోజ్ ప్రతి సీన్ లో కనబర్చిన ఇంటెన్స్ పర్ ఫార్మెన్స్, ఎమోషన్, డైలాగ్ డెలివరీకి ప్రతి ఒక్కరూ ఫిదా అవుతున్నారు. సినిమా చూస్తున్నంత సేపూ మనోజ్ బ్లాక్ స్వార్డ్ క్యారెక్టర్ తో ట్రావెల్ చేశామని, ఆయన చేసిన ప్రతి సీన్ ను రియల్ గా ఫీల్ అయ్యామని, వన్ మ్యాన్ షో లా మంచు మనోజ్ పర్ ఫార్మెన్స్ ఉందని నెట్టింట అప్రిషియేషన్స్ వస్తున్నాయి. తన కెరీర్ కు ఒక టర్న్ లా మారుతుందని మనోజ్ భావించిన "మిరాయ్" ఆయన ఆశించిన సక్సెస్ ను, ఫేమ్ ను తీసుకొస్తోంది.

# కెరీర్‌లో తప్పనిసరిగా రిస్క్ తీసుకోవాలన్న సమంత..

కెరీర్‌గురించి మాట్లాడినప్రతీసారి టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అందరిలోనూ ఆసక్తిని కలిగిస్తకెరీర్‌గురించి మాట్లాడిన ప్రతీసారి టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అందరిలోనూ ఆసక్తిని కలిగిస్తూ ఉంటారు. సినీ ఇండస్ట్రీలో 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సమంత తాజాగా ఓవీడియోను షేర్‌చేస్తూ ఆవీడియోలో పలు ఇంట్రెస్టింగ్ విషయాల గురించి ప్రస్తావించారు .సమంతతనకెరీర్లో ఎన్నో సక్సెస్‌లు, ఫెయిల్యూర్లు, కష్టాలు, సవాళ్లు ఎదుర్కొని స్ట్రాంగ్‌గా నిలిచారు. స్టార్‌డమ్ పర్మినెంట్ కాదుఅయితే తాజాగా సమంత షేర్ చేసిన వీడియోలో తన కెరీర్లో కొత్త ఛాప్టర్ మొదలైందని, ఆజర్నీద్వారాఇతరులకు స్ఫూర్తిని ఇవ్వాలనితాను కోరుకుంటున్నట్టు చెప్పారు. స్టార్‌డమ్‌మని నేదిపర్మినెంట్ కాదని, నటీనటుల లైఫ్‌లో నేమ్, ఫే మ్‌కొంతకాల మాత్రమే ఉంటాయని, ఒకానొకదశలోఆడియన్స్ కొత్త మొఖాలను స్వాగతిస్తూ, కొత్త తతరహా కథలపై ఇంట్రెస్ట్ చూపిస్తారన్నారు. .అయినప్పటికీ, తాను అందు కున్న సక్సెస్‌లు ఎంతోమంది ఆదర్శంగా నిలుస్తాయని సమంత చెప్పారు. అలాంటి వాళ్లేసక్సెస్ అవుతారు స్టార్‌గాఉ న్నప్పుడుకొందరికి స్ఫూర్తిగా ఉండటం, కనీసం ఒకరికి అయినామార్గ దర్శకురాలిగా ఉండగల గడం నిజమైన సంతృప్తి నిస్తుందనిసమంత పేర్కొన్నారు. ప్రతీ మహిళా ధైర్యంగాముందుకుఅడుగు వేయాలని, ఏవిషయంలోనైనా భయంలేకుండారిస్క్‌తీసుకుని దూరదృష్టి, కెరీర్‌పై ప్లానింగ్ ఉన్నప్రతీ మహిళా బయటకు వచ్చి తన ఆలోచనలను షేర్ చేసుకోవాలని, ప్రస్తుతప్రపంచంవారి లీడర్‌షిప్‌నే కోరుకుంటుందని సమంత చెప్పారు. ఓవైపు సినిమాల్లో హీరోయిన్‌గా నటిస్తూనే మరోవైపు ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పేరిట సొంత బ్యానర్‌ను స్థాపించిన సమంత మొదటి సినిమాగా శుభంను నిర్మించి మంచిహిట్‌ను అందు కున్నారు.



# నేటి నుంచి ప్రధాని ఐదు రాష్ట్రాల్లో పర్యటన



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మణిపూర్ సహా ఐదు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఆ ఐదు రాష్ట్రాల్లో మిజోరం, అస్సాం, పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్రాలు ఉన్నాయి. ఈ నెల 13 నుంచి 15 వరకు అంటే రేపటి నుంచి సోమవారం వరకు ఈ పర్యటనలు జరగనున్నాయి. ఈ పర్యటనల్లో భాగంగా ప్రధాని మొత్తం రూ.71,850 కోట్ల అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేయనున్నారు. ఈ మేరకు ప్రధాన మంత్రి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. శనివారం ఉదయం 10 గంటలకు మిజోరం రాజధాని ఐజ్వాల్‌లో రూ.9 వేలకోట్ల అభి వృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత అక్కడ ఏర్పాటు చేసే బహిరంగసభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12.30 గంటలకు మణిపూర్‌లోని చురాచంద్‌పూర్‌లో రూ.7,300 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఇంఫాల్‌లో రూ.1200 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించి బహిరంగసభలో మాట్లాడతారు. సాయంత్రం 5 గంటలకు అస్సాం రాజధాని గువాహటికి చేరుకుంటారు. అక్కడ భారత రత్న భూపేన్ హజారికా 100వ జయంతి వేడుకల్లో పాల్గొననున్నారు. ఆదివారం అస్సాంలో రూ.18,530 కోట్ల విలువైన పారిశ్రామిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఉదయం 11 గంటలకు దర్రాంగ్‌లో వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు.

అనంతరం అస్సాం బయో ఇథనాల్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 1.45 గంటలకు గోలాఘాట్‌లో నుమాలిగఢ్ రిఫైనరీని ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో 16వ 'కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్ 2025' ని ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు.

అనంతరం బీహార్‌కు వెళ్లి పూర్ణియా ఎయిర్‌పోర్టు కొత్త టెర్మినల్ బిల్డింగును ప్రారంభిస్తారు. అనంతరం పూర్ణియాలో రూ.36 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత నేషనల్ మఖానా బోర్డును ప్రారంభిస్తారు.

# భారత్ సైనికుల్ని కరిగించేందుకు చైనా ఆయుధాలు

## అమెరికా సెనెటర్ సంచలన వ్యాఖ్యలు



**వాషింగ్టన్, సెప్టెంబరు 12:** అమెరికా సెనెటర్ బిల్ హాగెర్టీ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత సైనికులను కరిగించేందుకు చైనా విద్యుదయస్కాంత ఆయుధాలను వాడిందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఐదేళ్ల కిందట సరిహద్దు ఘర్షణ సందర్భంగా డ్రాగన్ వాటిని మోహరించిందని పేర్కొన్నారు. పరోక్షంగా గల్వాన్ ఘర్ష ణను ప్రస్తావించారు. 'సుదీర్ఘ కాలంగా చైనా, భారత్ మధ్య సం బంధాలు విశ్వాసలేమితో కొనసాగుతున్నాయి. ఐదేళ్ల క్రితం వివాదాస్పద సరిహద్దు వద్ద ఘర్షణపడ్డాయి. అప్పుడు చైనా విద్యుద యస్కాంత ఆయుధాలను ఉపయోగించింది' అని బిల్ వ్యాఖ్యలు చేశారు. భారత్-చైనా సైనికుల మధ్య 2020లో గల్వాన్ లోయలో ఘర్షణ జరిగింది. ఈ సమయంలో ఇరు దేశాల సైనికులు రాళ్లు, కర్రలతో తలపడ్డారు. ఈ ఘర్షణల్లో 20 మంది భారత జవాన్లు అమరుల య్యారు. తమవైపు ఐదుగురు సైనికులు మర ణించినట్లు చైనా చెప్పింది. అయితే మృతుల సంఖ్య అంతకంటే ఎక్కువే ఉండొచ్చని పలు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఘటన తర్వాత రెండు దేశాల సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. అయితే, ఇటీవల కాలంలో రెండు దేశాల సంబంధాలు కాస్త మెరుగుపడుతోన్న వాతా వరణం నెలకొంది. వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసి)వెంబడి కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలు కుతూ గతేడాది కీలక గస్తీ ఒప్పందం కుదిరింది.

# హోసూరులో అంతర్జాతీయ విమానాశ్రయం

## తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్



**హోసూరు, సెప్టెంబరు 12:** తమిళనాడులోని పారిశ్రామిక నగరం హోసూరులో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తెలిపారు. కృష్ణగిరి జిల్లాలో పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో 2,000 ఎకరాల విస్తీర్ణంలో ఈ విమానాశ్రయాన్ని నిర్మించనున్నట్లు ఆయన వెల్లడించారు. హోసూరులో జరిగిన పెట్టుబడిదారుల సదస్సులో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ సదస్సు వేదికగా తమిళనాడు ప్రభుత్వం భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించింది. మొత్తం 92 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని, వీటి ద్వారా రాష్ట్రానికి రూ.24,307 కోట్ల పెట్టుబడులు రానున్నాయని స్టాలిన్ తెలిపారు. కొత్తపరిశ్రమల రాకతోప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 49,353 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పారిశ్రామిక, వాణిజ్యశాఖ ఆధ్వర్యంలో 53 పెద్ద కంపెనీలతో రూ.23,303 కోట్లకు, ఎంఎస్ఎంఈ శాఖ ద్వారా 39 సంస్థలతో రూ.1003.85 కోట్లకు ఒప్పందాలు జరిగాయి.సభలో సీఎంస్టాలిన్ మాట్లాడుతూ, 'మ్యాన్ ఆఫ్ స్టీల్' మాదిరి తాను తీసుకునే నిర్ణయాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించేలా ఉంటాయని అన్నారు. గతంలో ఒక చిన్న పట్టణంగా ఉన్న హోసూరు, నేడు దేశవిదేశీ పారిశ్రామికవేత్తల ను ఆకర్షించే స్థాయికి చేరిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో 5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.400 కోట్లతో అధునాతన ఐటీ పార్క్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇటీవలే జర్మనీ, ఇంగ్లండ్ పర్యటనల ద్వారా రూ.15,516 కోట్ల పెట్టుబడులు సాధించామని, ఆ ఉత్సాహంతోనే ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8,000 మందికి ఉపాధి కల్పించేలా రూ.1600 కోట్ల విలువైన నాలుగు కొత్త పథకాలకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. తమ నాలుగన్నరేళ్ల పాలనలో కుదుర్చుకున్న ఒప్పందాల్లో 77 శాతం ఇప్పటికే ఫ్యాక్టరీల రూపంలో కార్యరూపం దాల్చాయని స్టాలిన్ వివరించారు.

# బీహార్ ట్రిక్కులు తమిళనాడులో చెల్లవు

## ఓటర్ల జాబితా సవరణపై మంత్రి దురైమురుగన్



**వెల్లూరు, సెప్టెంబరు 12:** తమిళనాడులో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) జరగనివ్వమని డీఎంకే సీనియర్ నేత, ఆ రాష్ట్ర మంత్రి దురై మురుగన్ అన్నారు. 'ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు ఒప్పుకోవడానికి ఇది బీహార్ కాదు. తమిళనాడు. ఇక్కడ ఆ ట్రిక్కులు పనిచేయవు' అని ఆయన వ్యాఖ్యానించారు. తమిళనాడు రాష్ట్రం బీహార్ లాంటిది కాదని, ఇక్కడి ప్రజలు రాజకీ యంగా బాగా చైతన్యం కలిగి ఉన్నారని దురై మురుగన్ అన్నారు. తమిళులను తప్పుదోవ పట్టించడం ఎవరివల్లా కాదని చెప్పారు. వెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన.. బీహార్‌తో పోల్చితే తమిళనాడులోపరిపాలన,నాయకత్వం మెరుగ్గా ఉన్నాయని అన్నారు.మాకు దళపతి నాయకత్వం ఉన్నదని, ఇక్కడ ఆ ట్రిక్కు లు పనిచేయవని వ్యాఖ్యానించారు. ఇప్పటికే బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో కేంద్రఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను సవరించింది. అసెంబ్లీ ఎన్నికలకు కొద్దిరోజుల ముందు ఈసీ హడావిడిగా ఓటర్ల జాబితాను సవరించడం వివాదాస్పదమైంది. ఎన్నికల సంఘం కేంద్రంలోని అధికార బీజేపీకి అనుకూలంగా ఓట్ల చోరీకి పాల్పడుతున్నదని విమర్శలు వెల్లువె త్తాయి. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌చేపట్టే అంశంపై ఎన్నికల సంఘం సమాలోచనలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ప్రయత్నాలను మీడియా దురై మురుగన్ ముందు ప్రస్తావించింది. దాంతో ఆయన పైవిధంగా స్పందించారు.

# సంస్థ సిబ్బందికి బ్రిటిష్ ఎయిర్‌వేస్ కొత్తరూల్స్

**లండన్, సెప్టెంబరు 12:** ప్రముఖ విమానయాన సంస్థ బ్రిటిష్ ఎయిర్‌వేస్ తమ పైలట్లు, క్యాబిన్ సిబ్బంది కోసం కొన్ని కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. సంస్థ ప్రతిష్ఠ, సిబ్బంది వృత్తిప రమైన రూపాన్ని కాపాడే లక్ష్యంతో ఈ ఆంక్షలు విధించినట్లు తెలు స్తోంది. ఇకపై సిబ్బంది యూనిఫాంలో ఉన్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో కాఫీ, టీ లేదా ఇతర శీతల పానీయాలు తాగడంపై పూర్తి నిషేధం విధించింది. విమాన సిబ్బంది యూనిఫాంలో ఉండగా కేవలం నీళ్లు మాత్రమే తాగేందుకు అనుమతి ఉంది. అయితే, ఆ నీటిని కూడా ఇతరులకు పెద్దగా కనిపించకుండా జాగ్రత్తగా తాగాలని స్పష్టం చేసింది. కాఫీ, టీ వంటి ఇతర పానీయాలను కేవలం సిబ్బందికి కేటాయించిన స్టాఫ్ రూములు లేదా కేఫ్టేరియాలలో మాత్రమే సేవించాలని ఆదేశాలు జారీ చేసిం ది. పానీయాలకే పరిమితం కాకుండా, సిబ్బంది సోషల్ మీడియా వాడకంపై కూడా బ్రిటిష్ ఎయిర్‌వేస్ కఠిన ఆంక్షలు విధించింది.

తాము బస చేసే లేఓవర్ హోటళ్లకు సంబంధించిన ఫొటోలు లేదా వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడాన్ని పూర్తిగా నిషేధించింది. అధునాతన ఏఐ టూల్స్ ద్వారా ఫొటోల బ్యాక్‌గ్రౌండ్‌ను విశ్లేషించి హోటల్ లొకేషన్‌ను గుర్తించే ప్రమాదం ఉందని, ఇది సిబ్బంది భద్రతకు ముప్పుగా పరిణమించవచ్చని కంపెనీ ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికే సోషల్ మీడియాలో ఉన్న హోటల్ కంటెంట్‌ను కూడా తక్షణమే తొలగించాలని, లేనిపక్షంలో క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించింది. సిబ్బంది యూనిఫాంలో విధులకు రావడం, ఇంటికి వెళ్లడం వంటివి కూడా చేయకూడదని ఆదేశించింది. సిబ్బందిపై బ్రిటిష్ ఎయిర్‌వేస్ ఇలాంటి కఠిన నిబంధనలు విధించడం ఇదే మొదటిసారి కాదు.

గతంలో కూడా విధుల్లో ఉన్నప్పుడు యూనిఫాంలో ఫొటోలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడాన్ని నిషేధించింది. సంస్థ తన బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుకునేందుకే ఈ మార్పులు చేసినట్లు చెబుతు న్నప్పటికీ, ఈ నిబంధనలపై సిబ్బందిలో అంతర్గతంగా విమర్శలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం.

# చక్రం ఊడిపోవడంతో స్పైస్‌జెట్ వెంటనే టేకాఫ్

**కాండ్లా(గుజరాత్), సెప్టెంబరు 12:** సాధారణంగా విమానంలో ఏలోపం తలెత్తినా పెను ప్రమాదానికి దారితీస్తుంది. అందుకే విమానాల టేకాఫ్‌కు ముందు సుదీర్ఘ తనిఖీ ప్రక్రియ ఉంటుంది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం జరిగినప్పటి నుంచి తనిఖీలు మరింత ఎక్కువయ్యాయి. ఏ చిన్న లోపం ఉన్నా టేకాఫ్‌కు ముందే విమానాలను నిలిపేస్తున్నారు. ఒకవేళ టేకాఫ్ అయిన తర్వాత సమస్యను గుర్తిస్తే వెంటనే తగుజాగ్రత్తలు తీసుకుని సేఫ్‌లాండ్ చేస్తున్నారు. శుక్రవారం కాండ్లా నుంచి ముంబైకి వెళ్తున్న స్పైస్‌జెట్ విమానానికి కూడా పెనుముప్పు తప్పింది. కాండ్లా ఎయిర్‌పోర్టు నుంచి విమానం టేకాఫ్ అయ్యింది. కానీ ఆ తర్వాత ఆ విమానం బయటివైపు చక్రం ఊడిపోయి రన్‌వేపై కని పించింది. దాంతో పైలట్‌ను అప్రమత్తం చేసి ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమనాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించారు. శుక్రవారం మధ్యాహ్నం 15.51 గంటలకు విమానం సురక్షితంగా ముంబై ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయ్యింది. స్పైస్ జట్ అధికార ప్రతినిధి మీడియాకు వెల్లడించారు.

# కిర్క్ హంతకుడిని పట్టుకున్న పోలీసులు: ట్రంప్



**న్యూయార్క్, సెప్టెంబరు 12:** కన్జర్వేటివ్ నేత, పొలిటికల్ ఇన్‌ఫ్లూ యెన్సర్ ఛార్లీ కిర్క్‌ను హత్య చేసిన నిందితుడిని పోలీసులు పట్టుకున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఉటా వాలీ యూనివర్సిటీలో ప్రసంగిస్తున్న కిర్క్‌ను నిందితుడు ఓ బిల్డింగ్ రూఫ్ మీద నుంచి షూట్ చేసి పరారీ అయ్యాడు. అయితే ఆ నిందితుడిని కస్టడీలోకి తీసుకున్నట్లు ట్రంప్ చెప్పారు. మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. నిందితుడికి సన్నిహితంగా ఉన్న వ్యక్తే అతని సమాచా రాన్ని ఇచ్చినట్లు ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఆ వ్యక్తి ఎవరన్న అంశాన్ని చెప్పబోనన్నారు. కానీ దీనికి సంబంధించిన అప్డేట్స్ ఉంటాయన్నారు. కొన్ని క్షణాల క్రితం నిందితుడిని కస్టడీలోకి తీసు కున్నట్లు సమాచారం తనకు అందినట్లు ట్రంప్ ఆ ఇంటర్వ్యూలో వెల్లడించారు. స్థానిక అధికారులు అద్భుతంగా పనిచేసినట్లు ట్రంప్ మెచ్చుకున్నారు. కిర్క్ హంతకుడికి డెత్ పెనాల్టీ విధిస్తారని భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. కిర్క్ చాలా మంచి వ్యక్తి అని, కానీ ఆయన హత్యకు గురికావడం సరిగా లేదన్నారు. కిర్క్‌ను హత్య చేసిన ఘటనకు చెందిన షూటింగ్ వీడియోను చూడాలని లేదన్నారు. కిర్క్‌ను అలా చూడటానికి ఇష్టం లేదన్నారు. చాలా దారుణంగా ఆవీడియో ఉన్నట్లు తెలిసిందన్నారు. నిందితుడి తండ్రే సమాచారం ఇచ్చినట్లు ఓ దశలో ట్రంప్ పేర్కొన్నారు. షూటర్ వయసు 28 లేదా 29 ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు.



## ఉదయం ఢిల్లీ.. మధ్యాహ్నం ముంబయి

# హైకోర్టులకు బాంబు బెదిరింపులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దేశ రాజధాని ఢిల్లీలోని హైకోర్టులో శుక్రవారం తీవ్ర కలకలం రేగింది. ఢిల్లీ హైకోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు ఆగంతుకులు పంపిన ఒక ఈమెయిల్ భద్రతా వర్గాలను ఉరుకులు పరుగులు పెట్టించింది. ఈ బెదిరింపుతో అప్రమత్తమైన పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే హైకోర్టు ప్రాంగణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం లోపు హైకోర్టులో బాంబు పేలుతుందని హెచ్చరిస్తూ గుర్తుతెలియని వ్యక్తులు ఈమెయిల్ పంపారు. సమాచారం అందిన వెంటనే అధికారులు స్పందించారు.ముందు జాగ్రత్త చర్యగా హైకోర్టు ప్రాంగణంలోని సిబ్బందిని, న్యాయవాదులను, ఇతర సందర్శకులను వెంటనే బయటకు పంపించి, ప్రాంగణాన్ని పూర్తిగా ఖాళీ చేయించారు. సమాచారం అందుకున్న బాంబ్ స్క్వాడ్ బృందాలు, డాగ్ స్క్వాడ్‌తో కలిసి హుటా హుటిన హైకోర్టుకు చేరుకున్నాయి. కోర్టులోని ప్రతి గదిని, ప్రాంగణంలోని అన్ని ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాయి. ప్రస్తుతానికి ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు తెలిపారు. మెయిల్ వచ్చిన ఐపీ అడ్రస్‌ను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కనిమొళి తేవిడియా పేరుతో వచ్చిన ఆమెయిల్‌లో ఈ వారంలో తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కుమారుడి పైనా దాడులు చేస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు వెల్లడించారు. బాంబే హైకోర్టుకుకూడా బాంబు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు ముంబై పోలీసులు తెలిపారు. కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయించి గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. న్యాయస్థానం ప్రాంగణంలో ఎలాంటి పేలుడుపదార్థాలు లభ్యంకాలేదని,ఇది నకిలీబాంబు బెదిరింపుగా గుర్తించినట్లు తెలిపారు. మధ్యాహ్నం బాంబేహైకోర్టుకు బాంబుబెదిరింపు మెయిల్ వచ్చింది. దాంతో అధికారులు అప్రమత్తమ య్యారు. లాయర్లను, కేసుల విచారణ కోసం వచ్చిన ప్రజలను, కోర్టు సిబ్బందిని వెంటనే ఖాళీ చేయించారు. పోలీసులు,బాంబ్ స్క్వాడ్‌ను రప్పించి తనిఖీలు చేపట్టారు. ఎలాంటి బాంబు లేదని తనిఖీల్లో తేలడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. మెయిల్ పంపిన వ్యక్తిని ట్రేస్ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

# భారత్‌ను చైనాకు దూరం చేయడమే మా లక్ష్యం

## యుఎస్ రాయబారి సెర్గీ గోర్



**వాషింగ్టన్, సెప్టెంబరు 12:** భారత్-అమెరికాల మధ్య టారిఫ్ వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇరు దేశాల మధ్య సంబంధాలపై భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ కీలక వ్యాఖ్యల చేశారు. భారత్‌ను చైనాకు దూరం చేసి యుఎస్‌కు దగ్గర చేసుకోవడమే తమ ప్రాధాన్య మన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను యుఎస్ వైపునకు తీసుకురావడం అత్యంత ముఖ్యమైన విషయమని గోర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో దాన్ని చైనా నుంచి దూరం చేయాల్సి ఉందన్నారు. తమ ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్ఎన్‌జి కోసం భారత్ ప్రధాన మార్కెట్ కావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొనసాగుతున్న వాణిజ్య చర్చలు కూడా ఆ దిశగానే ఉన్నాయన్నారు. యుఎస్ మొత్తం జనాభా కంటే భారత్‌లో మధ్యతరగతి ప్రజలే ఎక్కువన్నారు. ఆ దేశ మార్కెట్ అమెరికాకు అపారమైన అవకాశాలను అందిస్తుందన్నారు.

ప్రస్తుతం ఇరు దేశాల మధ్య నెలకొన్న అడ్డంకులు త్వరలోనే తొలగిపోతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం, అక్కడి ప్రజలతో యుఎస్ సంబంధాలు దశాబ్దాల నాటివన్నారు. చైనీయులతో కంటే తమతోనే వారికి గొప్ప స్నేహం ఉందన్నారు. భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, ఇతర ప్రతినిధులను ట్రంప్ అమెరికాకు ఆహ్వానించారని గోర్ పేర్కొన్నారు. వారు, అమెరికా వాణిజ్య ప్రతినిది రాయబారి జామిసన్ గ్రిర్‌తో సమావేశమవుతారని వెల్లడించారు. ఈ సమావేశంలో ఆశించదగిన ఒప్పందం జరిగే అవకాశం ఉందన్నారు. అమెరికా ప్రజల ప్రయోజనాలు, పరస్పర ప్రయోజకరమైన వాణిజ్య ఒప్పందాలను తాము కుదుర్చుకుంటామన్నారు.

**ఈ యేడాది చివర్లో భారత్‌కు ట్రంప్?:** నవంబరులో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశంఉందని సెర్గీ గోర్ తెలిపారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నారన్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వెల్లడించారు.

**భారత్‌పై సుంకాలకు జి-7 దేశాలపై ఒత్తిడి:** ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌లో యుద్ధం ముగింపునకు రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని అమెరికా చేస్తోంది. అందులో భాగంగా ఆయా దేశాలపై 50-100శాతం సుంకాలు విధించాలని జి-7దేశాలపై ట్రంప్ సర్కారు ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. జి-7 దేశాల ఆర్థిక మంత్రులు శుక్రవారం (అమెరికా కాలమానం ప్రకారం) విడియో కాల్‌లో మాట్లాడుకున్నారు. ఇందులో సుంకాల విధింపుపై చర్చించుకున్నట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది.

## సంక్షిప్తంగా..

# కర్ణాటకలో మళ్లీ కులగణన: సిఎం సిద్ధరామయ్య



**బెంగళూరు, సెప్టెంబరు 12:** రాష్ట్రంలో మళ్లీ కొత్తగా కులగణన చేపట్టనున్నట్లు కర్ణాటక ముఖ్య మంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. గతంలో ఇచ్చిననివేదికను అంగీకరించబోమని సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్7 మధ్య మళ్లీ కులగణన చేపడతామని వెల్లడిం చారు. గతంలో చేపట్టిన కులగణన సమాచారం దాదాపు పదేళ్ల కిందటిది గనక ప్రస్తుతం సమాజంలోని వాస్తవాలను తెలుసుకోవడానికి కొత్తగా సర్వే అవసరమని ఆయన అన్నారు. సమాజంలో అనేక కులమతాలతో పాటు సామాజిక అసమానతలు కూడా ఉన్నాయి. దేశంలోని ప్రజలంతా సమానమేనని ప్రజలం దరికీ సమాన సామాజిక న్యాయం జర గాలని రాజ్యాంగం చెబుతోంది.దాని ప్రకారమే ప్రజల మధ్య అసమానతలను తొలగించి ప్రజా స్వామ్యానికి బలమైన పునాదులు సృష్టించే దిశగా ముందడుగు వేయడానికి మేము నిర్వహించే నూతన సర్వే ఉపయోగపడుతుంది అని సిద్ధరామయ్య తెలిపారు. 2015లో కర్ణాటక వెనుకబడిన కమిషన్ జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణనచేపట్టగా, ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాష్ హెగ్డే నేతృత్వం లో పూర్తిస్థాయి నివేదిక తయా రుచేసి గతేడాది సర్కార్‌కు సమర్పించిన విషయం తెలిసిందే.

# ట్రంప్ వ్యవహారశైలి గందరగోళం: శశిథరూర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు భారత్‌పై ప్రభావం చూపుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ పేర్కొన్నారు. ఇప్పటికే అనేక మంది ఉద్యోగాలు కోల్పో తున్నారని అన్నారు. ట్రంప్ వ్యవహారశైలి, స్వభావం పూర్తి గందరగోళంగా ఉందంటూ మండిపడ్డారు. సింగపూర్‌లో క్రెడాయ్ ఏర్పాటు చేసిన సమా వేశంలో మాట్లాడుతూ సంప్రదాయ దౌత్య ప్రమాణాలను అమెరికా అధ్యక్షు డు గౌరవించడం లేదన్నారు. ట్రంప్ కన్నా ముందు 44 లేదా 45 మంది అధ్యక్షులుగా పనిచేసి నప్పటికీ వైట్‌హౌస్ నుంచి ఈ రకమైన ప్రవర్తన ఎన్నడూ చూడలేదు. ఏ రకంగా చూసినా ఆయన అసాధారణ అధ్యక్షుడు. సంప్రదాయ దౌత్య ప్రమాణాలను ఆయన గౌరవించడంలేదు. నోబెల్ శాంతి బహుమతికి అర్హుడనని ఏ దేశాధినేత అయినా చెప్పడం విన్నామా? ప్రపంచంలోని అన్ని దేశాలు మా వద్దకే వచ్చి మోకరిల్లుతున్నాయని చెప్పడం విన్నామా? భారత్, రష్యాలవి డెడ్ ఎకానమీలు అనిచెప్పడం ఎప్పుడైనా విన్నామా? ఓ దేశాధ్యక్షుడి నుంచి వినిపించకూడని భాష ఇది అని అన్నారు.

# నటి కంగనా రనౌత్‌కు సుప్రీంలో చుక్కెదురు

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 12:** బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్‌కు సర్వో న్నత న్యాయ స్థానంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన పరువు నష్టం కేసును రద్దు చేయాలని కోరుతూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం తిరస్కరించింది. ఈ సందర్భంగా కంగనా తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మీరు చేసింది కేవలం రీట్వీట్ మాత్రమే కాదు, దానికి మసాలా కూడా జోడించారు అంటూ జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మోహతాలతో కూడిన ధర్మాసనం ఘాటుగా స్పందిం చింది. కంగనా అభ్యర్థనను తోసిపుచ్చుతున్నట్లు స్పష్టం చేసింది.


OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT1)
3rd Floor, Triveni Complex Abids, Hyderabad 500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/1/2025 08-09-2025

UNION BANK OF INDIA
Versus
M/S. LAKSHMI GANESH RICE INDUSTRIES Tummepalli

To
(CD 2) Mr. Thummepalli Mallikarjuna Rao, S/o. Venkateswara Rao, Aged 46yrs, Occ: Business, R/o. 13-170, Sy.No. 275/1A1, Muthyala Road, Jaggaiahpet Town and Mandal, Krishna District-521175
(CD 3) Smt. Tummepalli Padmavathi W/o. T. Mallikarjuna Rao, Aged: 40yrs, Occ: Business, R/o. 13-170, Sy.No. 275/1A1, Muthyala Road, Jaggaiahpet Town and Mandal, Krishna District-521175

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 1) in OA/134/2023 an amount of Rs 46200233 (Rupees Four Crore Sixty Two Lakhs Two Hundred Thirty Three Only) along with pendentellite and future interest @(AS PER RECOVERY CERTIFICATE) % Simple Interest Yearly w.e.f. 03/04/2023 till realization and costs of Rs 245500 (Rupees Two Lakh Forty Five Thousands Five Hundred Only) has become due against you (Jointly and severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 22-10-2025 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date 08-09-2025
Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT1)



దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

టెండర్ ప్రకటన నం. : G/E.29/Tr./Tender Notice/21/2025-26 తేది : 10.09.2025

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.: GTL-TRD-29.eTN-43-2025-26, పని యొక్క పేరు: గుంతకల్ డివిజన్-GTL-WD & GTI-BAY సెక్షన్‌ల భద్రతతో సంబంధించిన మెరుగుపరచటానికి కామన్ లూప్స్ యొక్క వేర్వేరు ఐసోలేషన్ ఏర్పాటు. సుమారు విలువ (రూ): 1,70,75,144/-, బయానా (రూ): 2,35,400/-, ముగింపు తేదీ & సమయం: 03.10.2025 15.00 గం. వద్ద.

గమనిక: 1. టెండర్‌దారులు ఉచితంగా www.ireps.gov.in నుండి టెండర్ డాక్యుమెంట్‌లు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి. టెండర్ సవరణ ఏవైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్

టెండర్ ప్రకటన నం. : GTL-EM-07-2025-26 తేది : 10.09.2025

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.: GTL-EM-07-2025-26, పని యొక్క పేరు: గుంతకల్ డివిజన్-1. ధోన్: TTE's రెస్టోరూమ్-వద్ద AC సౌకర్యాల ఏర్పాటు, పారిశుద్ధ్య ఏర్పాట్లు మరియు చిన్న అరలు, డైనింగ్, వంటగదికి అభివృద్ధిలు-విద్యుత్ ఏర్పాట్లు. 2. GTL-NDL సెక్షన్-మల్లాపురం (MLK), రంగాపురం (RGM), బేతంచెర్ల (BMH), బుగ్గానిపల్లి, సిమెంట్ నగర్ (BEY), క్రిష్ణమ్మ కోన (KEF) & పాణ్యం (PNM) స్టేషన్‌ల వద్ద అవసరమైన విద్యుత్ ఏర్పాట్లుతో రిలే రూమ్‌లలో ఎయిర్ కండిషనర్స్ (AC) యొక్క ఏర్పాటు. సుమారు విలువ (రూ): 55,96,741.47/-, ముగింపు తేదీ మరియు సమయం: 03.10.2025 15.00 గం వద్ద.

టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి. టెండర్ సవరణ ఏవైనా ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును. టెండర్‌దారులు ఉచితంగా http://www.ireps.gov.in నుండి టెండర్ డాక్యుమెంట్‌లు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును
గమనిక: ఇ-టెండర్‌లో పాల్గొనడానికి/బిడ్‌కు టెండర్ దారుడు చెల్లుబాటైన DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండవలెను.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్

బహిరంగ టెండర్ ప్రకటన నం.: B-E29-TRD-TNDR-23-2025-26 తేది : 10.09.2025

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/TrD/విజయవాడ వారిచే IREPSలో క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం.: B-E29-TRD-TNDR-23-2025-26, పని యొక్క పేరు: విజయవాడ డివిజన్-రాజమండ్రి స్టేషన్: దక్షిణ మధ్య రైల్వేలో రాజమండ్రి రైల్వే స్టేషన్ యొక్క పునర్ అభివృద్ధికి సంబంధించి OHEకు మార్పులు మరియు అదనాలు. సుమారు విలువ (రూ): 1,78,33,310.00/-, పూర్తి చేయు కాలం: 06 నెలలు, బిడ్ సెక్యూరిటీ (బయానా) (రూ): 2,39,200/-, ముగింపు తేదీ: 01.10.2025 15.00 గం వద్ద. క్ర.సం.: 1 టెండర్ ఫారం ధర (రూ): నిల్.

పూర్తి వివరాలు మరియు నిబంధనలకు "మా వెబ్‌సైట్" www.ireps.gov.in వద్ద వీక్షించండి.
N.B.: తెరచు తేదీ ఒకవేళ సెలవు తేదీగా సంభవించినట్లయితే, టెండర్, మర్నాటి పనిరోజున తెరవబడును.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, TrD/విజయవాడ

ఇ-టెండర్ ప్రకటన నం. : GNT/SG/36/352, తేది : 09.09.2025

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్/గుంటూరు వారు క్రింద పేర్కొన్న పనులకు 06.10.2025 యొక్క 12.00 గం. వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

ID. నం.: 352, పని యొక్క పేరు: 1) GNT డివిజన్‌లో 5 నం. యొక్క లెవెల్ క్రాసింగ్ గేట్స్ (ట్రాఫిక్) వద్ద విద్యుత్‌తో నిర్వహించబడే లిఫ్టింగ్ బ్యారియర్ (EOLB)తో యాంత్రికంగా నిర్వహించబడే లిఫ్టింగ్ బ్యారియర్ (MOLB) యొక్క రిప్లేస్‌మెంట్. 2) GNT డివిజన్ (ఇంజనీరింగ్) 7 నం. యొక్క లెవెల్ క్రాసింగ్ గేట్స్ వద్ద, విద్యుత్ ఆపరేటెడ్ లిఫ్టింగ్ బ్యారియర్ (EOLB)తో మెకానికల్లీ ఆపరేటెడ్ లిఫ్టింగ్ బ్యారియర్ (MOLB) యొక్క రిప్లేస్‌మెంట్. ప్రకటిత టెండర్ విలువ (రూ): 1,37,71,412.80/-, బయానా/బిడ్ సెక్యూరిటీ (రూ): 2,18,900/-, టెండర్ డాక్యుమెంట్ ధర (రూ): నిల్.

1. టెండర్ తెరచు తేదీ సెలవు తేదీగా ప్రకటించబడితే, తర్వాత రోజున, నిర్దేశిత సమయం వద్ద తర్వాత పని రోజున టెండర్లు తెరవబడతాయి.
2. ఇ-బిడ్స్ యొక్క ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేదీ: 06.10.2025 12.00 గం. వరకు. సవివర సమాచారానికి మా వెబ్‌సైట్: www.ireps.gov.in వద్ద ఇ-పోర్టల్ ద్వారా లాగాన్ అవ్వండి.
3. ఏ తదుపరి కమ్యూనికేషన్/సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలుపబడును.
సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్/గుంటూరు

బహిరంగ టెండర్ ప్రకటన నం.: DRM/Works/BZA/22/2025 తేది : 10.09.2025

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారులు క్రింది పనులకు ఒక్కొక్కదాని ఎదురుగా పేర్కొనబడిన తేదీ మరియు 15.00 గం. వరకు ఇ-టెండర్‌లు కోరుతున్నారు.

క్ర.సం.: 1, టెండర్ నం.: E-30-North-BZA-2025, పని యొక్క వివరాలు: పని యొక్క పేరు: SW-1: BZA డివిజన్-BZA-VSKP సెక్షన్: KVR: కొవ్వూరు స్టేషన్ వద్ద 6m వెడల్పుతో 2వ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ యొక్క ఏర్పాటు. SW-2: BZA డివిజన్-BZA-VSKP సెక్షన్: GVN: గోదావరి స్టేషన్ వద్ద 6M వెడల్పుతో 2వ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ యొక్క ఏర్పాటు. పూర్తి చేయు కాలం: 09 (నెలలు), టెండర్ విలువ (రూ): 4,06,01,442/, బయానా (రూ): 3,53,000/-, ముగింపు యొక్క తేదీ: 04.10.2025.

క్ర.సం.: 2, టెండర్ నం.: E-31-North-BZA-2025, పని యొక్క వివరాలు: పని యొక్క పేరు: SW-I): విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: SSE/Pway/AKP పరిధి: వివిధ యార్డ్‌లలో యార్డ్‌ల అభివృద్ధి & స్థాయి పెంపుదల సంబంధిత భద్రతా ప్రతిపాదన. SW-II: విజయవాడ- విశాఖపట్నం సెక్షన్: SSE/Pway/ TUNI పరిధి. వివిధ యార్డ్‌ల వద్ద యార్డ్‌ల అభివృద్ధి మరియు స్థాయి పెంపుదల భద్రతా ప్రతిపాదన. పూర్తి చేయు కాలం: 12 నెలలు, టెండర్ విలువ (రూ): 1,84,68,606/-, బయానా (రూ): 2,42,400.00/-, ముగింపు యొక్క తేదీ: 04.10.2025.

క్ర.సం.: 3, టెండర్ నం.: E-32-North-BZA-2025, పని యొక్క వివరాలు: పని యొక్క పేరు: SW-I): విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: SSE/Pway/TDD పరిధి: వివిధ యార్డ్‌లలో యార్డ్‌ల అభివృద్ధి & స్థాయి పెంపుదల సంబంధిత భద్రతా ప్రతిపాదన. SW-II: విజయవాడ-విశాఖపట్నం సెక్షన్: SSE/Pway/RJY పరిధి. వివిధ యార్డ్‌ల వద్ద యార్డ్‌ల అభివృద్ధి మరియు స్థాయి పెంపుదల భద్రతా ప్రతిపాదన. పూర్తి చేయు కాలం: 12 నెలలు, టెండర్ విలువ (రూ): 5,63,01,384/-, బయానా (రూ): 431500.00/-, ముగింపు యొక్క తేదీ: 04.10.2025.

1. టెండర్ నిబంధనలు/ఇతర వివరాలు పని పేరు యొక్క పూర్తి వివరాలు, పై పనుల యొక్క ఆటువంటి స్వభావం కలిగి ఉండటం, అర్హతా ప్రమాణాల వగైరాలు వెబ్‌సైట్ వద్ద www.ireps.gov.in పై ప్రచురింపబడిన టెండర్ డాక్యుమెంట్స్‌లో అందుబాటులో ఉన్నాయి.
2. టెండర్ ముగింపు తేదీకి ముందుగానే కాగోరు టెండర్‌దార్లు టెండర్‌కు ఏవైనా మార్పులు/సవరణలు గమనించడానికి వెబ్‌సైట్ www.ireps.gov.in వీక్షించవలసినదిగా సూచించడమైనది.
3. టెండర్ ప్రకటన డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్) S.C. రైల్వే విజయవాడ మరియు ADEN సబ్-డివిజనల్ ఆఫీసులు విజయవాడ డివిజన్ కార్యాలయంలో ఉన్న నోటీస్ బోర్డ్‌పై కూడా టెండర్ ప్రకటన చూడడానికి వీలుగా ప్రదర్శించబడమైనది.
4. రైల్వే వారు దానికి ఏ కారణం చెప్పనక్కర్లే కుండానే టెండర్ రద్దుకు హక్కు వారికి రిజర్వ్ అయి ఉన్నది.
డివిజనల్ రైల్వే మేనేజర్, (వర్క్స్), విజయవాడ

ఇ-టెండర్ ఆహ్వానిస్తూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)

CE/C-VI/SC, నిర్మాణ వ్యవస్థ, S.C. రైల్వే సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున క్రింది పనులకు ఇ-టెండర్ ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1, నిట్ నం.: 22-CAO-C-SC-2025, తేది: 09.09.2025, పని యొక్క పేరు: SCR నిర్మాణ సంస్థ-కర్నూలు వద్ద తుంగభద్రనది నుండి రైల్వేలకు నీటి సరఫరా: i. లోపలి దయా 9m యొక్క 2 సం.ల యొక్క ఇన్‌ఫిల్ట్రేషన్ బావుల యొక్క నిర్మాణం. ii. CMLR వర్క్‌షాప్‌కు, తుంగభద్రనది నుండి పైప్‌లైన్ వేయుట. iii. పంప్ హౌస్ యొక్క నిర్మాణం మరియు ఇతర ముఖ్యమైన పనులు వివరాలు: అంచనా ధర (రూ): 2,64,08,166.58/-, బయానా (రూ): 2,82,100.00/-, పూర్తి చేయు కాలం: 06 (ఆరు) నెలలు, తెరచు తేదీ: 06.10.2025 యొక్క 15.00 గం.

i) టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in లాగిన్ అవ్వండి.
ii) టెండర్‌దారులు వారి ఆఫర్‌లను ఆన్‌లైన్‌లో టెండర్ దాఖలు కాలంలో, టెండర్ యొక్క ముగింపుకు ముందటి పీరియడ్ పదిహేను రోజులలో దాఖలు చేయవచ్చును.
iii) టెండర్‌దారులు టెండర్‌దాఖలు పీరియడ్ యొక్క ప్రారంభం యొక్క తేదీ వరకు (ఆన్‌లైన్ జారీ మాత్రమే) ఏ సవరణ కొరకైనా పరిశీలించవలెను.
చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్/నిర్మాణం/సికింద్రాబాద్
A1402

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://ww.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

## శిల్పకారుల ప్రతిభకు పురస్కారం

# లేపాక్షి హస్తకళల డిజైన్ అవార్డులు


లేపాక్షి హస్తకళల డిజైన్ అవార్డులు సాధించిన కళాకారులు

**విజయవాడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్తప్రతి నిధి:** హస్త కళా కారుల జీవన ప్రమాణ స్థాయి పేరిగినప్పుడే ఆ కళలు భవిష్యత్తు తరాలకు అందుబాటులోకి వస్తాయని లేపాక్షి చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్ డిజైన్ పోటీ 2025 అవార్డుల కార్యక్రమం శుక్రవారం సాయంత్రం విజయవాడ అమ్మ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. శిల్పకళల్లో వినూత్నత ప్రదర్శించిన కళాకారులను ఈ సందర్భంగా సత్కరించారు. రానున్న కాలంలో ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన ప్రతి ఒక్క ఉత్పత్తికి జీ ఐ సాధించేలా కృషి ఈ సందర్భంగా హరి ప్రసాద్ అన్నారు. కార్యక్రమానికి చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా అధ్యక్షత వహించగా అవార్డులు శిల్పకారుల ప్రతిభను మాత్రమే కాదు, రాష్ట్ర సంప్రదాయ కళలకు ప్రోత్సాహాన్ని కూడా ప్రతిబింబించాయన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ అవార్డులు శిల్పకారుల ప్రతిభను మాత్రమే కాదు, రాష్ట్ర సంప్రదాయ కళలకు ప్రోత్సాహాన్ని కూడా ప్రతిబింబించాయి. కొండపల్లి, ఎటికొప్పాక, వుడ్ కార్వింగ్, తోలుబొమ్మలు, కలంకారీ బ్లాక్ ప్రింటింగ్ విభాగాల్లో పోటీ నిర్వహించి నిపుణులతో కూడిన జ్యూరీ ద్వారా నూతన ఆవిష్కరణలను ఎంపిక చేశారు . మొత్తం 15 అవార్డులకు గాను గోల్డ్, సిల్వర్, బ్రోంజ్ మెడల్స్ తో పాటు సర్టిఫికెట్లు, నగదు బహుమతులు కలిపి రూ.3 లక్షలు పంపిణీ చేశారు. నూతక్కి శ్రీనివాసరావు (కొండపల్లి బొమ్మలు - శ్రీనివాస కల్యాణం), టాంగేటి అయ్యన్న (ఎటికొప్పాక బొమ్మలు - మల్టీపర్పస్ యుటిలిటీ బాక్స్), దలవాయి ఆనంతమ్మ (తోలుబొమ్మలు - టేబుల్ ల్యాంప్ షేడ్), సుబ్రహ్మణ్య ఆచార్య (వుడ్ కార్వింగ్ - షోకేస్ ఐటమ్), కె.వి.ఎస్.ఎన్. కిషోర్(కలంకారీ బ్లాక్ ప్రింటింగ్ - వాల్ పెయింటింగ్ క్లాత్) లు బంగారు పతకాలు గెలుచుకున్నారు. అదనంగా ఐదుగురు శిల్పకారులు ప్రత్యేక అవార్డులు అందుకున్నారు. వీరిలో ఒక్కొక్కరికి రూ.10,000, సర్టిఫికెట్లు బహుమతిగా ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా గాంధీ శిల్ప్ బజార్, మాస్టర్‌పీసెస్ ప్రదర్శన - అమ్మకాలు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 14 వరకు ఈ ప్రదర్శన కొనసాగనుంది.



### 22 నుండి తాతయ్య గుంట

# గంగమ్మ నవరాత్రి ఉత్సవాలు

**తిరుపతి,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాల్లోనే ఎంతో ప్రాశస్త్యం కలిగిన, తిరుపతి నగరగ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఈనెల 22వతేదీ నుండి నవరాత్రి మహోత్సవాలు జరగనున్నాయి. ఈ తొమ్మిదిరోజులు ఒక్కోరోజు ఒక్కో అలంకారంలో గంగమ్మ భక్తులకు దర్శనమిస్తారు. దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గంగమ్మ ఆలయంలో ఉభయదారులు భక్తులకు సేవలందిస్తారు. 22వతేదీ సోమవారం ఉదయం శుక్లపాద్యమిరోజు మహాగణపతిపూజ, కలశ స్థాపనతో ఆరంభమవుతాయి. 23వతేదీ మంగళవారం బాలత్రిపురసుందరీదేవి ఆలంకారంలో, 24వతేదీ గాయత్రిదేవి అలంకారం, 25న అన్నపూర్ణాదేవి ఆలంకారం, 26న మహాలక్ష్మీదేవిగా, 27న లలితాత్రి పుర సుందరిదేవిగా, 28న వారాహిదేవిగా, 29న సరస్వతిదేవి అలంకారంలో, సెప్టెంబర్ 30న దుర్గాదేవిగా, అక్టోబర్ 1వతేదీ మహిషాసుం మర్ధినీదేవి అలంకారంలో, 2వతేదీ రాజ రాజేశ్వరిదేవి అలంకారంలో గంగమ్మ భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆలయంలో ఆ తొమ్మిది రోజులు ప్రతిరోజూ ఉదయం 7గంటలకు అభిషేకం, 8గంటలకు హోమం, 9గంటలకు సహస్రనామార్చన, సాయంత్రం ఊంజల్‌సేవ ఉంటుంది. భక్తులు దేవీ నవరాత్రుల్లో అమ్మవారిని దర్శించుకుని కృపకు పాత్రులు కావాలని ఆలయ ఛైర్మన్ మహేశ్‌యాదవ్, ఆలయ ఇఒ జయకుమార్ కోరారు.

# కార్టూన్ల ద్వారా తెలుగు వికాసం

**- ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్**

**- అంతర్జాతీయ స్థాయి కార్టూన్ పోటీలు**

**విజయవాడ,సెప్టెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** 3 వ ప్రపంచ తెలుగు మహా సభలు 2026 సన్నాహాలలో భాగంగా ఆంధ్ర సారస్వత పరషత్తు ఆధ్వర్యంలో ..కార్టూన్ల ద్వారా తెలుగు వికాసం.. కార్టూన్ పోటీలు నిర్వ హించనున్నట్లు ఆంధ్ర సారస్వత పరషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. ఏ వయసు వారైనా పాల్గొనవచ్చునన్నారు. పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి 5116/, ద్వితీయ బహుమతి 3116/, తృతీయ బహుమతి 2116/, మూడు ప్రత్యేక బహుమతులు ఒక్కొకరికి 516/ ప్రశంసా పత్రాలు అందజేయబడతాయని తెలిపారు. ఒక్కొక్కరు రెండు కార్టూన్స్ పంపవచ్చు.కార్టూన్స్ ఏ4 సైజ్ లో వుండాలని, ఇంతకు ముందు ప్రచురితమైనవి పంపరాదని డా.శ్రీనివాస్ కోరారు. కార్టూన్స్ అక్టోబర్ 10 వ తారీఖు లోపున నిర్వాహకులకు అందాలని. విజేతలను అక్టోబర్ 29 వ తారీఖున ప్రకటిస్తామని తెలిపారు. విజేతలకు తెలుగు మహాసభల్లో బహుమతి ప్రదానం చేస్తామని తెలిపారు. ఎంపిక అయిన కార్టూన్లను 3 వ ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రత్యేక వేదికపైన ప్రదర్శిస్తామని, కార్టూన్స్ పంపవలసిన ఈమెయిల్, వాట్సాప్ నెంబర్ .98660 84124. ఈ పోటీలకు సమన్వయకర్తగా ప్రముఖ కార్టూనిస్ట్ బి . హరి వెంకట రమణ వ్యవహరిస్తారని సంస్థ కార్యదర్శి ధవేజీ, ముఖ్య సమన్వయ కర్త పి. రామచంద్రరాజు సహ సమన్వయ కర్త వాసిరెడ్డి విద్యా సాగర్ ,తెలుగు మహాసభలు తెలిపారు.

# మహిళా పాల ఉత్పత్తిదారుల సేవలు భేష్

**- కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి ఎస్పీ సింగ్ బాగల్**



**చంద్రగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** మహిళా పాల ఉత్పత్తిదారుల సేవలు భేష్ అంటూ కేంద్ర మత్స్య, పశుసంవర్ధకశాఖ, డైరీశాఖ మంత్రి ఎస్పీ సింగ్ బాగల్ అభినందించారు. మండల పరిధిలోని మల్లయ్య పల్లిలోని శ్రీజ పాలశీతలీకరణ కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీజ పాల ఉత్పత్తిదారుల సంస్థ అధికారులు, కార్యవర్గ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో డెయిరీ రంగ అభివృద్ధిలో శ్రీజ సంస్థ భాగస్వామ్యం పట్ల అభినందించారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు మహిళలందరూ పాల ఉత్పత్తులతో పాటు కోళ్ళ పెంపక ం, చేపల సాగు, పందుల పెంపకం వంటి రంగాలలో సైతం పాలుపంచుకోవాలన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మహిళలు, మహిళా పాడి రైతులకు, కేంద్రా గ్రామీణాభివృద్ధిసంస్థ అనేక కార్యక్రమాలను తీసుకువచ్చినట్లు తెలిపారు. పాడిపరిశ్ర అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం రైతులకు రాయితీ రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శ్రీజ సంస్థ అధికారులతో సమీక్ష సమావేశం న్విహించి ఎన్‌డిడిబి అందిస్తున్న సహాయ సహకారాలను వివరించారు. ఉత్తమ మహిళా పాడిరైతులను సన్మానించిఒ, జ్ఞాపికలను బహూకరించారు.

# మెడికల్ కాలేజీలపై మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి తప్పుడు ప్రచారం :హోం మంత్రి అనిత


శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న హోం మంత్రి

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 12:** 2027 నాటికి కళాశాలల నిర్మాణాన్ని పూర్తి చేసి వైద్య విద్యను యువతకు అందించే లక్ష్యం తో పీ3 మోడల్‌ను అనుసరిస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మెడికల్ కాలేజీల నిర్మాణంపై జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..."ఫుల్ టైమ్ బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చొని, పార్ట్ టైమ్‌గా తాడేపల్లికి వచ్చి రాష్ట్రంపై బురద జల్లే జగన్‌కు ఈ రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. లండన్ మెడిసిన్ మానేసి మెడికల్ కళాశాలల నిర్మాణంపై ఏదేదో మాట్లాడుతున్నారని, ప్రజలను భయపెట్టి రాజకీయ లాభం పొందడమే జగన్ లక్ష్యం" అని స్పష్టం చేశారు. 17 మెడికల్ కాలేజీలు కట్టాం అని అబద్ధాలు అల్లుతున్న జగన్ రెడ్డి వాస్తవానికి శంకుస్థాపన రాళ్లు, బోర్డులు తప్ప జగన్ కట్టానని చెప్తున్న 17 మెడికల్ కాలేజీల్లో మరేమి లేవు. 17 మెడికల్ కాలేజీలు కట్టడానికి అయ్యే రూ.8,500 కోట్లలో ఐదేళ్లలో జగన్ ఖర్చు పెట్టింది కేవలం 1,450 కోట్లు మాత్రమే. జగన్ కట్టిన మెడికల్ కాలేజీలను చూసి ప్రజలు ఆహా అంటున్నారు అని వైసీపీ నేతలు అనడం హాస్యాస్పదం అన్నారు. మదనపల్లి, మార్కాపురం, బాపట్ల, పాలకొల్లు, నర్సీపట్నం, మచిలీపట్నం, ఏలూరు ఇలా ఎక్కడ చూసినా జగన్ స్థాపించిన మెడికల్ కాలేజీలు అంటే మసిపూసిన మారేడుకాయలే.అని అన్నారు. ఈ కాలేజీల్లో బోర్డును చూసి జనం ఆహా అనుకుంటున్నారు. వీటన్నింటిలో జగన్ ఏదైనా పర్ఫెక్ట్ గా కట్టింది మాత్రం శిలాఫలకాలే.

ఎటువంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయలేదన్నారు. పునాదులకే మెడికల్ కాలేజీలను పరిమితం చేశారన్నారు. తరగతి గదులు, ల్యాబ్‌లు, బోధన సిబ్బందులు ఇలా ఏమి లేకుండా కేవలం బోర్డులు పెడితే మెడికల్ కాలేజీలు నిర్మించడం అయిపోదు.. అవి పూర్తి చేసి యువతకు వైద్య విద్యను అందించాలి. జగన్ హయాంలో కట్టానంటున్న మెడికల్ కాలేజీల పరిశీలనకు 2024 జూన్‌లో వచ్చిన విలీది ప్రతినిధులు తన ఆహా కట్టడాలు చూసి సీట్లు ఇవ్వడానికి నిరాకరించింది. మీరు చేసిన పాపానికి నేడు యువతకు వైద్య విద్య దూరం అయ్యింది" అని మండిపడ్డారు.పీపీపీ అంటే జగన్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ కాదు పీపీపీ మోడల్‌ను జగన్ తప్పుగా చిత్రీకరిస్తూ ప్రజల్లో భయం పుట్టిస్తున్నారన్నారు. పీపీపీ విధానం అంటే జగన్ ఎందుకు ఉలిక్కి పడుతున్నారో అర్థం కావట్లేదన్నారు. పీపీపీ విధానంలో కళాశాల యాజమాన్య హక్కులు అంతా ప్రభుత్వానిదే అని అన్నారు. నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటివి ప్రైవేట్ భాగస్వామ్యంతో జరుగుతాయన్నారు. జీరో ప్రాఫిట్‌తో ప్రైవేట్ సంస్థలు ఈ కళాశాలలను అభివృద్ధి చేస్తాయని, 33 సంవత్సరాల తర్వాత మెడికల్ కాలేజీలు ప్రభుత్వ అధీనంలోకి వస్తాయని, కానీ జగన్ మాత్రం పుకార్ల వ్యాపారం చేస్తున్నారన్నారు.

# గణనాధునికి ఘనంగా విమానోత్సవం

**కాణిపాకం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సిద్దిబుద్ధి సమేతుడైన గణనాధుడు విమాన వాహనంపై కాణిపాకం గ్రామ పురవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఐరాలకు చెందిన కీ॥శే॥ కె.రామకృష్ణ పిళ్ళై కుటుంబీకులు, దేవస్థానం వారు ఉభయదారులుగా వ్యవహరించారు. వీరు పగలు మంగళ వాయిద్యాల నడుమ వరుస ఉభయం తీసుకురాగా అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక అభిషేకాలను, పూజలను నిర్వహించి అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే రాత్రి ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో సిద్దిబుద్ది సమేతుడైన గణనాధుని ఉత్సవమూర్తులను వుంచి మరోమారు వేదపండితుల మం త్రోచ్చారణ నడుమ అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేసి దూదీపనైవేద్యాలను సమర్పించారు. అనంతరం అలంకరించిన విమానవాహనంపై వుంచి మంగళవాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు నారికేళ కరూ ్పర హారతులు సమర్పించి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఈఓ పెంచల కిషోర్, డిప్యూటీ ఈఓ సాగర్‌బాబు, ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, చిట్టిబాబులతో పాటు ఆలయ, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ఆయేషా మీరా తల్లిదండ్రులకు

# సిబిఐ నోటీసులు

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** బీ ఫార్మసీ విద్యార్థి ఆయేషా మీరా తల్లిదండ్రులకు సీబీఐ కోర్టు నోటీసులు జారీ చేసింది.ఆయేషా మీరా హత్య కేసులో పిడదల సత్యంబాబుపై 376, 302 సెక్షన్ల నమోదు చేసినట్లు నోటీసుల్లో పేర్కొన్నారు.ఈ అంవంపై అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఆయేషా మీరా తల్లిదండ్రులకు సీబీఐ కోర్టు నోటీసులిచ్చింది. ఈ నెల 19న విజయవాడ సీబీఐ కోర్టుకు అభ్యంతరాలు తెలపాలని నోటీసులో పేర్కొంది. ఆయేషా మీరా హత్య కేసులో నిందితుడిగా గతంలో ఏడేళ్ళకుపైగా శిక్షను అనుభవించిన పిడతల సత్యంబాబు అనంతర పరిణామాల్లో ఏపీ హైకోర్టు తీర్పు మేరకు నిర్దోషిగా విడుదలయ్యారు.ఈ కేసులో ఏపీ ప్రభుత్వం హైకోర్టు ఆదేశాలను అనుసరించి సీబీఐ విచారణకు ఆదేశించింది. ఈ కేసులో సుదీర్ఘ కాలం విచారణ నిర్వహించింది. అనంతరం విచారణ ముగిసినట్టు ఇప్పటికే కోర్టుకు తుది నివేదిక సిబిఐ కోర్టుకు సమర్పించింది.ఈ కేసులో సీబీఐ నివేదికను అనుసరించి అతనిపైనే నిందితునిగా పేర్కొన్నట్లు కీలక సమాచారం! అయితే ఈ కేసులో సత్యంబాబు నిందితుడు కాదనే అభిప్రాయాన్ని అయేషా మీరా తల్లి దండ్రులు మొదటి నుంచి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో సీబీఐ నివేదికలోని అంశాలపై న్యాయస్దానం వారికి వివరించి, అభ్యంతరాలు తెలపాలని కోరింది.

# అవినీతి ఆరోపణలపై మోపిదేవి పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** విధి నిర్వహణలో అలసత్వం,ఇతర అవినీతి ఆరోపణలపై మోపిదేవి పంచాయతీ కార్యదర్శిని జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందన మోపిదేవి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ఉంటూ .. పెదకళ్ళపల్లి ఇంచార్జి కార్యదర్శిగా ఉన్న ఎం మల్లేశ్వరావు ను జిల్లా అధికారులు సస్పెండ్ చేశారు. ఇంటి పన్నులు వసూలు చేయడంలో అలసత్వం, రాష్ట్ర, జిల్లా అధికారుల కాన్ఫరెన్స్ కు గైర్హాజరవుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వహించినందుకు గాను పంచాయతీ అధికారిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో భారీగా రైల్వే పర్సనల్ అధికారుల బదలీలు

**- బాలమురళీధర్‌కు గుంతకల్లు సీనియర్ డిపిఒగా అదనపు బాధ్యతలు**

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 12,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో పర్సనల్ విభాగంలో భారీగా బదిలీలతో పాటు పలువురికి స్థానచలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జోనల్ ప్రధాన కార్యాలయంలో పారిశ్రామిక సంబంధాల విభాగం డిప్యూటీ సిపిఒగా పనిచేస్తున్న యం బాల మురళీధర్‌కు తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు గుంతకల్లు డివిజన్ సీనియర్ డిపిఒగా అదనపు విధులు, బాధ్యతలు నిర్వహించాలని ఈ మేరకు ఆదేశించారు. అలాగే ఉన్నత శ్రేణి గ్రేడ్‌లో పనిచేస్తున్న మరికొందరితో పాటు గ్రూప్-సి క్యాడర్ నుంచి గ్రూప్-బి(ఏపిఒ)గా ఎంపికైన వారిలో కల్పనకు గుంతకల్లు ఏపిఒగాను, పలువురికి ఖాళీల ప్రతిపాదికన పోస్టింగ్స్ కల్పించారు.



# వేడుకగా ఆరంభమైన రాయలసీమ రంగస్థలి నృత్యోత్సవాలు

**తిరుపతి,సెప్టెంబర్12ప్రభాతవార్తప్రతినిధి:** అంతరించిపోతున్న నాటకరంగాన్ని పునరుజ్జీవం చేయడానికి రాయలసీమ రంగస్థలి కళాసంస్థ చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలతో కళాకారులకు చేదోడు అందించినట్లవుతుందని బిజెపి నాయకుడు పి.నీవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మహతి ఆడిటోరియంలో చిన్నారుల నృత్యప్రదర్శనలు ఇవ్వడం పూర్వజన్మసుకృత మని, అలాంటి వారికి వారి కుటుంబసభ్యులకు టిటిడి అధికారులు 300 రూపాయలు వేంకటేశ్వరస్వామి దర్శన భాగ్యం కల్పిస్తే మరింత పునీతులవుతారని ఆయన సూచించారు. తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో మూడురోజులు పాటు జరిగే రాలయసీమ రంగస్థలి స్వర్ణ నృత్యోత్సవాలు శుక్రవారం ఉదయం వేడుకగా ఆరంభమ య్యాయి. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి, ,కళాకారులు కెఎన్ రాజ, విజయభాస్కర్‌రెడ్డి, సురేష్‌స్వామి, కోండే చెంగారెడ్డి ఉన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి సేవకుల సేవలు అమోఘం

### భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించిన కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్



**తిరుమల, సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కోసం విచ్చేస్తున్న అశేష సంఖ్య భక్తులకు అన్ని రకాలుగా సేవలందిస్తున్న శ్రీవారి సేవకుల సేవలు అమోఘ మని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ కొనియాడారు.శ్రీవారి సేవకులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. స్వయంగా ఆమె భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించి భక్తిభావంతో సేవానిరతిని చాటుకున్నారు. అంతేగాక తనూ స్వయంగా అన్నప్రసాదభవనంలో అన్నప్రసాదాలను స్వీకరించి నాణ్యత, రుచి అద్భుతంగా ఉందని అభినందించారు. భక్తులతో కలసి తానూ అన్నప్రసాదం స్వీకరించడం తన హృదయానికి హత్తుకుందని తెలిపారు. భక్తులను పలకరించి సేవలు గురించి తెలుసుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్ల, భానుప్రకాశ్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు భాస్కర్, రాజేంద్ర, విఎస్‌ఒ సురేంద్ర కేంద్రమంత్రి వెంట ఉన్నారు.అన్నదానం భవనంలోని ఫీడ్‌బ్యాక్ పుస్తకంలోనూ ఆమె తన అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేశారు.

## శ్రీవారి ఆశీస్సులందుకున్న కేంద్రమంత్రి బాగల్



**తిరుమల, సెప్టెంబర్12ప్రభాత వార్తప్రతి నిధి:** దేశ ప్రజలు సుఖసంతోషాలతో వుండాలని, అంతా మంచి జరగాలని కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్ధించినట్లు కేంద్రమంత్రి సత్యపాల్‌సింగ్‌బాగాల్ తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని విఐపి బ్రేక్‌లో దర్శించుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి ఆలయ అర్చకులు, టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి శేషవస్త్రంతో సత్కరించారు.

## తిరుచానూరు పద్మావతిఅమ్మవారికి 22నుండి నవరాత్రి ఉత్సవాలు



**తిరుమల,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశునికి అంగరంగవైభవంగా జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల తరహాలో పట్టపురాణి తిరూచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారికి నవరాత్రి ఉత్సవాలు వేడుకగా జరిపించేందుకు టిటిడి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో తోమ్మిదిరోజులుపాటు పద్మావతిఅమ్మవారికి విశేష అలంకరణలల్లో పూజలు నిర్వహిస్తారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 3గంటల నుండి 4.30గంటల వరకు ఆలయంలోని కృష్ణస్వామి ముఖమండపంలో పద్మావతిఅమ్మవారి ఉత్సవమూర్తికి పాలు,పెరుగు, తేనె ,చందనం, కొబ్బరినీళ్ళతో విశేష స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అక్టోబర్ 2వతేదీ విజయదశమిరోజు పద్మావతిఅమ్మ రాత్రి 7.45గంటలకు విశేషమైన గజవాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు. అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు కారణంగా 10రోజులు కల్యాణోత్సవం రద్దుచేశారు. సెప్టెంబర్ 26న లక్ష్మీపూజ సేవలు రద్దయ్యాయి.

## శ్రీవారి ఆలయం మినీహుండీలో చోరీ తమిళనాడు వ్యక్తి పట్టివేత



**తిరుమల,సెప్టెంబర్12ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తులతోబాటు నిందితుడుగా ఉన్న తమిళనాడు వాసి శ్రీవారిని దర్శించుకున్న తరువాత బంగారుబావివద్ద ఉన్న స్టీల్‌హుండీలో చోరీచేశాడు. ఈ సంఘటనను సిసికెమెరా కమాండ్ రూమ్‌నుండి భద్రత సిబ్బంది గమనించేలోపు అతను తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. ఆలయం వెలుపలకు వచ్చేసమయంలో భద్రత సిబ్బంది పట్టుకున్నారు. గురువారం సాయంత్రం ఈ సంఘటన జరిగింది. తమిళనాడు తిరువణ్ణేలికి చెందిన వేణు భక్తుల్లాగే ఆలయంలోనికి వచ్చాడు. ఆనందనిలయం పక్కనే ఉన్న బంగారుబావి వద్ద స్టీల్‌హుండీలో సాధారణ భక్తుడిలా కానుకలు వేసేలా నటిస్తూ అందులోంచి 4వేల రూపాయలు నగదును చోరీ చేశాడు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిశితంగా గమనించిన భద్రత సిబ్బంది వెంటనే ఆలయంలోని విజిలెన్స్‌కు సమాచారం అందించారు. అతనిని పట్టుకుని తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతను జేబుదొంగ తనాలకు అలవాటుపడి ఇప్పుడు ఏకంగా ఆలయంలోపల మినీహుండీలోనే చోరీచేయడంతో ఆలయంలో భద్రతపై మరింత పటిష్టంగా ఉండాలని భక్తులు కోరుతున్నారు.

# ఎస్వీడబ్ల్యూలో గుజరాత్ అధ్యాపకులు



**తిరుపతి విద్య సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలను గుజరాత్ రాష్ట్రంలోని వడాలి ప్రభుత్వ కామర్స్ కళాశాల అధ్యాపకుల బృందం శుక్రవారం సందర్శించింది. పద్మావతి కళాశాల అటానమస్ సాధించిన తీరు,మౌలిక వసతుల కల్పనపై వారు కళాశాల అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పద్మావతి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ గుజరాత్ అధ్యాపక బృందాన్ని సాదరంగా స్వాగతించి కళాశాలలో నడుస్తున్న కోర్సులు,మౌలిక వసతులపై సమాచారాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఉమాదేవి, గుజరాత్ కళాశాలకు చెందిన ప్రిన్సిపల్ డాక్టర్ కేసరిసింగ్ ఎస్ పర్మార్, అధ్యాపకులు పారేశ్ ఎస్ ఖేతల్,గురుప్రకాష్ సింగ్, శైలేష్ కుమార్ ఎస్ బారియా పాల్గొన్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.24/VMC/CDB/2025-26, Dt.12-09-2025
Roads, Drain, Culvert, Water supply, Lights, repairs (Total 57 works)-Est. Amount Rs.1147.00 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
S/d-
For COMMISSIONER

# 'కూటమి' ప్రభుత్వానికి ఆటో డ్రైవర్ల తరపున ధన్యవాదాలు : పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా



**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 12:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్ సోదరుల కోసం మనసున్న ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆర్థిక సాయం ప్రకటించడం సంతోషంగా ఉందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో కార్మిక, కర్షక ప్రభుత్వం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆటో డ్రైవర్ల తరఫున ధన్యవాదాలు తెలుపు కుంటున్నానని పేర్కొన్నారు. గత వైసీపీ హయాంలో ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు ఇస్తే రూ.20 వేలు లాక్కున్నారని, రూ.10 వేలు వచ్చాయనే లోపే పోలీసుల రూపంలో అధిక ఫైన్లు విధించి ఆటో డ్రైవర్లను పీడించారన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో రూ.1,400 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో ఉన్న గుంతల రహదారులను బాగు చేసిందని, కూటమి ప్రభుత్వ సమర్థవంతమైన పాలనతో జగన్ రెడ్డి ఫస్ట్రేషన్ లో పిచ్చి ఎక్కినట్లు మాట్లాడుతున్నారన్నారు. ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఇవ్వాలని చంద్రబాబు ప్రకటించడం తప్పాఅని అన్నారు. ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఇవ్వొద్దని జగన్ అంటున్నారని, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామన్నారు., 15 నెలల పాలనలోనే ఇచ్చిన హామీలను అమలు చేశామని, గతంలో అమ్మఒడి ఒక బిడ్డకి... మిగిలిన బిడ్డలకు కంటతడి ఉండేది. నేడు తల్లికి వందనం పథకం పిల్లలందరికీ వర్తింపజేస్తున్నా మన్నారు.. అన్నంపెట్టే అన్న క్యాంటీన్లు పున: ప్రారంభించామని తెలిపారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని,. రాష్ట్ర మహిళలు సమస్యలు లేకుండా ప్రశాంతంగా ఉన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటికే ఐదున్నర కోట్ల మంది పేద మధ్య తరగతి మహిళలకు, విద్యార్థినులు ఉచిత బస్సు పథకం ద్వారా ప్రయాణం సాగించారు. వీటిని తప్పు అని జగన్ అంటున్నారన్నారు. . పేదలకు ఉపయోగపడే పథకాలకు రాక్షసుడిలా జగన్ అడ్డుపడుతున్నారని,. అన్నదాతను ఆదుకుంటున్నామన్నారు. . నీటి సంఘాలను నియమించి రైతులను భాగస్వామ్యం చేసి కాలువల పునరుద్ధరణ చేశామని, అన్నదాత సుఖీభవ పథకం విజయవంతంగా అమలు చేశాం. క్రమశిక్షణ, పట్టుదలకు పెట్టింది పేరు నారా లోకేష్ అని అన్నారు. నేపాల్ లో తెలుగు వారు చిక్కుకుపోతే దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ముందుగానే స్పందించి తెలుగు వారిని రాష్ట్రానికి క్షేమంగా తీసుకొచ్చారని, దేశం మొత్తం నారా లోకేష్ సేవలను ప్రశంసిస్తున్నారని అన్నారు.. పీ4 ద్వారా పేదరికం లేని సమాజ నిర్మాణానికి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని ఇవన్ని తప్పని జగన్ రెడ్డి మాట్లాడే పరిస్థితికి వచ్చారన్నారు.



రెవెన్యూ, సర్వే అధికారులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

# ఇంటి పరిసరాల్లో సర్వే!

### మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం మేరకు సర్వే నిర్వహణ

**తాడిపత్రి, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** తాడిపత్రి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం మేరకు రెవెన్యూ, పట్టణ ప్రణాళిక అధికారులు శుక్రవారం వాటర్‌ట్యాంక్ వీధిలోని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటి పరిసరాల్లో ప్రత్యేక సర్వే నిర్వహించారు. సర్వే నంబరు 639, 640, 641లలోని ఎల్‌పీ నం.151-83కు సంబంధించిన ఫ్లాట్ నంబర్లు 2, 15ల లోని స్థలాన్ని కేతిరెడ్డి పెద్దారెడ్డి తన భార్య కేతిరెడ్డి రమాదేవి పేరున 2020లో కొనుగోలు చేసి ఆ తర్వాత ఇళ్లు నిర్మించారు. ఏప్రిల్ 2021లో అప్పటి మున్సిపాలిటి పట్టణ సర్వేయర్ 2, 15 ఫ్లాట్లలోని స్థల విస్తీర్ణం 577.55 చ.గ.లు(11.93 సెంట్లు) ఉన్నట్లు నిర్ధారించడంతో సదరు స్థలం పరిధిలోనే తాము ఇంటిని నిర్మించుకున్నామని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అధికారులతో పేర్కొన్నారు. అయితే ఆయన ఇంటికి ఉత్తరం వైపున ఆరు బయలుగా ఉన్న ఫ్లాట్ నంబర్లు 1, 16లలోని విస్తీర్ణం తక్కువగా ఉందని, సదరు స్థలం కొలతలు ఎల్‌పీ నం. 151-83లో సూచించిన మాదిరిగా ఉండేలా సర్వే చేయాలని ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసి కోరిందని అధికారులు ఆయనకు వివరించారు. ఆ మేరకు 1 నుంచి 16 ఫ్లాట్లను సర్వే చేసి మున్సిపల్ బయలు స్థలం ఉండాల్సిన మేరకు ఉందా లేదా అని నిర్ధారించాలని కౌన్సిల్ కోరడంతో శుక్రవారం తహసీల్దార్ సోమశేఖర్, పట్టణ ప్రణాళిక అధికారిణి సుజాత, ఏడీ నాగరాజు, మున్సిపాలిటీ సర్వేయర్ కౌసల్య సాయి, మండల సర్వేయర్ రామమోహన్‌ల ఆధ్వర్యంలో ఈ సర్వే నిర్వహించారు. ఈ సర్వే విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తిమ్మంపల్లి నుంచి 11.30 గంటలకు తాడిపత్రిలోని తన ఇంటి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సర్వే అనంతరం అధికారులు మీడియాతో మాట్లాడుతూ రికార్డుల్లో ఉన్న కొలతల మేరకు సర్వే నిర్వహించామని, కొంత తేడా ఉన్నట్లు తమ పరిశీలనలో తేలిందని తెలిపారు. తమ సర్వే నివేదికను ఉన్నతాధికారులకు, కోర్టుకు సమర్పిస్తామని టీపీవో తెలిపారు. అనంతరం సర్వే అధికారులు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డితో ఆమోదయోగ్యం కోసం సంతకాలు చేయాలని కోరగా ఆయన సదరు సర్వే తనకు ఆమోదయోగ్యంగా లేదని సంతకాలు చేయడానికి నిరాకరించడంతో వారు వెనుదిరిగారు. దీంతో సర్వే ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లైంది.

# తమిళనాడు పోలీసులను పరుగులు తీయించిన ఘనుడు

## చెన్నై కోయంబేడు వద్ద టిఎన్ ఆర్టీసి బస్సును దొంగిలించిన జిరంజన్ సాహు

**ఆత్మకూరు (నెల్లూరు), సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** ఒరిస్సా రాష్ట్రానికి చెందిన జిరంజన్ సాహూ అనే వ్యక్తి చెన్నై పట్టణంలోని ప్రభుత్వ బస్సుల సముదాయం కోయంబేడు వద్ద నిలిపి ఉన్న తమిళనాడు ఆర్టీసి బస్సును డిపో నుండి గురువారం దొంగిలించి డ్రైవింగ్ చేసుకుంటూ రాష్ట్రం దాటుకొని ఆంధ్రాకు వచ్చేశాడు. డిపోలో బస్సు కనిపించకపోవడంతో తమిళనాడు అధికారులు బస్సులో అమర్చిన జిపిఎస్ ఆధారంగా నెల్లూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తమిళనాడు పోలీసుల సమాచారంతో అప్రమత్తమైన జిల్లా పోలీసు అధికారులు బస్సు నెల్లూరు జిల్లా నెల్లూరు-ముంబాయి రహదారిపై ఆత్మకూరు వైపుకు వెళుతున్నట్లు గుర్తించి ఆత్మకూరు స్టేషన్ వారికి సమాచారం ఇచ్చారు. దీంతో ఆత్మకూరు సిఐ గంగాధర్ వెంటనే తమ సిబ్బందిని అప్రమత్తం చేసి ఈ వాహనాన్ని ఆత్మకూరు ఎస్ఐ జిలాని, సాయి, వారి సిబ్బంది ద్వారా నెల్లూరుపాళెం వద్ద పట్టుకున్నారు. ఆ బస్సును స్వాధీనం చేసుకొని ఆత్మకూరు ఆర్టీసి డిపోకు తరలించారు. తమిళనాడు బస్సును ఆత్మకూరు పోలీసులు స్వాధీనం చేసుకున్న సమాచారంతో చెన్నై నుండి శుక్రవారం ఆర్టీసి అధికారులు , పోలీసులు ఆత్మకూరు చేరుకొని ఆత్మకూరు పోలీసుల అదుపులో ఉన్న నిందితుడిని , ఆర్టీసి అధికారుల సహకారంతో బస్సును చెన్నైకి తీసుకు వెళ్ళారు. ఆత్మకూరు సిఐ గంగాధర్ సారధ్యంలో స్థానిక ఎస్ఐలు జిలాని, సాయి, వారి సిబ్బంది చాకచక్యంగా బస్సును పట్టుకోవడంతో చెన్నై ఆర్టీసి సిబ్బంది, అధికారులు వీరికి అభినందనలు తెలిపారు. ఈ




బస్సును దొంగిలించిన వ్యక్తి పూర్తి వివరాలు తెలుసుకొని తమిళనాడులో కేసు నమోదు చేస్తామని తమిళనాడు పోలీసులు అధికారులు తెలిపారు.

# ఇంద్రకీలాద్రిలో దసరా ఏర్పాట్లు ముమ్మరం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో ఈ నెల 22 నుండి ప్రారంభమయ్యే దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి కావాల్సిన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇఒ వికె శీనా నాయక్ ఎప్పటికప్పుడు పనులను పరిశీలిస్తూ పలు సూచనలు చేస్తున్నారు.

- కాంట్రాక్టర్లతో కలెక్టర్ సమావేశం:

దసరా ఏర్పాట్లకోసం పనిచేస్తున్న కాంట్రాక్టర్లతో శుక్రవారం కలెక్టర్ లక్ష్మీషా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి నిర్ణయించిన మేరకు కాంట్రాక్టర్లు పనులు నాణ్యతతో పనిచేయాలని ఆదేశించారు. సామాన్యభక్తులకు సంతృప్తికర దర్శనం ధ్యేయంగా కాంట్రాక్టర్లు పనులు వేగంగా జరపాలన్నారు. అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఏవైనా ఫిర్యాదులుంటే కలెక్టర్, ఇఒ, దేవదాయ శాఖ కమీషనర్ లకు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

- వేదపాఠశాలలో వైద్యసేవలు:

దుర్గమ్మవారి ఆలయ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఎ ం ఎ ం క ి ల ం లోని వేదపాఠశాలలో వైద్యులు సేవలందించారు. శుక్రవారం నాడు వైద్యులు అక్కడున్న విద్యార్థులకు వైరల్ వ్యాధుల భారినుండి రక్షణకోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. డా కనకారావు అవసరమైన వారికి వైద్య సేవలందించారు.

- నాణ్యతతో రుచి ధ్యేయంగా అన్నప్రసాదం:

దుర్గమ్మ వారి ఆలయంలో భక్తులకు అందించే నిత్యాన్నదానంలో అందించే బోజనంపై భక్తులు తమ అభిప్రాయాలు తెలుపుతూ చాలా రుచితో పాటు నాణ్యంగా వుందంటూ ప్రశంసించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఇఒ అన్నప్రసాదం వద్ద ఏఇఒ వుండి స్వయంగా పర్యవేక్షిస్తుండగా ఇఒ ప్రతిరోజూ అన్నప్రసాదం నాణ్యత, రుచిలను పరిశీలిస్తున్నారు.



నెల్లూరు కలెక్టర్ దంపతులకు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఓ

- దుర్గమ్మ సేవలో నెల్లూరుకలెక్టర్:

దుర్గమ్మవారిని నెల్లూరు కలెక్టర్ హిమాన్షుశుక్లా దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. వారికి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు ఇఓ అందించగా వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# అనధికార లేఅవుట్లను ఎల్ఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకోవాలి

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి




**కోవూరు (నెల్లూరు), సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలో నుడా నిబంధనలు పాటించకుండా అనధికార లేఅవుట్లు 123 ఉన్నాయని, వాటిని ఎల్ఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకునేలా తగు చర్యలు తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం నుడా అధికారులతో కలిసి లేఅవుట్ రెగ్యులేషన్స్ స్కీమ్‌పై అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి అనధికార లేఅవుట్లు కారణంగా ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడడమే కాకుండా ప్లాట్లు కొనుగోలు చేసిన వారు కూడా నష్టపోయే పరిస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనధికారంగా వేసిన లేఅవుట్లలో ప్రజా ప్రయోజనం కోసం వదలాల్సిన 10 శాతం స్థలాన్ని వదలలేదన్నారు. ఇటువంటి వారిలో అవగాహన కల్పించి 7 శాతం అపరాధ రుసుము కట్టించుకోవడంతో సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. ఇటువంటి అక్రమ లేఅవుట్ల విషయంలో ఆదిలోనే అధికారులు కఠినంగా వ్యవహరించి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి రాదన్నారు. ప్రస్తుతం కోవూరు నియోజకవర్గంలో గుర్తించిన 123 అనధికార లేఅవుట్లు 90 శాతానికి పైగా గత ప్రభుత్వంలో వేసినవే అన్నారు. ఈ అక్రమ లేఅవుట్ల నుంచి వసూలు చేసిన అపరాధ రుసుము ద్వారా స్థానికంగా రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, ఈ అవకాశాన్ని రియల్ ఎస్టేట్ యాజమానులతో పాటు ప్లాట్లు కొనుగోలు చేసిన వారు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో 14 శాతం ఉన్న అక్రమ లేఅవుట్ల రెగ్యులైజేషన్ ఫీజును కూటమి ప్రభుత్వం 7 శాతానికి తగ్గించిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజలు నుడా అనుమతులు ఉన్న లేఅవుట్లలోనే ప్లాట్లు కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. 2025 అక్టోబర్ 30వ తేది లోపల ఎల్ఆర్ఎస్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్‌లతో పాటు జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీహరికోట విజయలక్ష్మి, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి, జొన్నవాడ ఉత్సవ కమిటీ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, ఎంపీపీ పార్వతి, ఏఎంసీ చైర్మన్ వంశీకృష్ణారెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, నుడా అధికారులు అల్లంపాటి పెంచలరెడ్డి, హిమబిందు, ఐదు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# ప్రభుత్వ రంగసంస్థల బలోపేతంపై దృష్టి సారించాలి

## ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి.టి.జీవన్

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి, కొత్త ఉద్యోగ నియామకాలపై ప్రభుత్వం ప్రత్యేక చోరువ చూపాలని ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్య దర్శి జీ.టి.జీవన్ ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ఏర్పడి పుష్కర కాలం గడుస్తుందని,ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగుల క్రమబ ద్ధికీకరణపై ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న కార్పోరేషన్లలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు,కొత్త నియమాకాలపై సీఎంకు వినతి పత్రం అందించి పరిస్థితిని వివరిస్తామ న్నారు. తెలంగాణలో 93 ప్రభుత్వ రంగ కార్పోరేషన్లు నడుస్తాయని,32 కార్పోరేషన్లు ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడంతో పాటు ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారిధిగా పని చేస్తున్నాన్నారు. ప్రభుత్వానికి ఎన్నో లాభాలని అర్జించి పెడుతున్న సంస్థల్లో కొత్త ఉద్యోగ నియామాలపై ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాలన్నారు.తెలంగాణఏర్పడి చాల కాలం గడుస్తున్నా ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న కార్పోరేషన్ల సమస్యలను చాలవరకు పరిష్కారం కాలేదన్నారు.ఈ సమస్యను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. కార్పోరేషన్లకు ఛైర్మన్లకు,పరిపాలన అధికారులుగా ఐఏఎస్ అధికారులను నియమిస్తూ సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్పోరేషన్లలో అవసరమైన ఉద్యోగులు లేకపోవడంతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై ఆధారపడాల్సి వస్తుందన్నారు.కొన్ని సంస్థలకు ఎండీలు లేక పోవడంతో ఇంచార్జులతో కొనసాగిస్తూడటంతో కార్పోరేషన్లలో పురోగతి సాధించడం లేదన్నారు.కార్పోరేషన్ల రీ అర్గనైజింగ్ కమిటీని ఏర్పాటు చేయడం,ఈ బాధ్యతలను మాజీ సీఎస్ శాంతి కుమారికి అప్పగించడం పై హర్షం వ్యక్తం చేశారు.వారి దృష్టికి కూడ కార్పోరేషన్లలోని సమస్యలను తీసుకెళ్లి వివరిస్తామన్నారు.ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమా పథాకాలను వారికి చేరవేయడంలో కార్పోరేషన్ల ఎంతో కృషీ చేస్తున్నాయన్నారు.ప్రభుత్వానికి ఆదాయన్ని సమకూర్చే సంస్థలతో పాటు, వ్యవసాయ రంగం లో5 విభాగాల్లో రైతులకు సేవలు అందించడం చేస్తున్నాయన్నారు.

# టిడిపిపై వైఎస్సార్సీ అసత్య ప్రచారాలకు అంతులేకుండా పోతోంది

## - రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్



**గుంటూరు -ప్రభాత వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 12:** తిరుమల తిరుపతి దేవస్థానంపై వైసీపీ నిరంతరం అసత్య ప్రచారాలు చేస్తోం దని బ్రాహ్మణ కార్పొ రేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, వైసీపీ ముఠా ఆలయాల పవిత్రతను దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. చంద్రగ్రహణం సమయంలో ఆలయ మహాద్వారానికి తాళం వేయడం ఆనవాయితీ అని, అయితే ఈ సందర్భాన్ని వైసీపీ దుష్ప్రచారానికి వాడుకుంటోందని రాంప్రసాద్ ఆరోపించారు. చంద్రగ్రహణం సందర్భం కొంతమంది విలేఖరులు సరదాగా తాళం వేస్తున్నట్లు ఫోటోలు తీశారు. వీరిలో వైకాపా మీడియాకు సంబంధించిన వ్యక్తి కూడా ఉన్నారని తెలిపారు. సరదా ఫోటోలను టీటీడీ భ్రష్టుపట్టినట్లు చిత్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారు అని అన్నారు.కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్నప్పుడు నిబంధనలకు విరుద్ధంగా స్వామివారి ఏకాంత సేవలో బయటి వ్యక్తులతో పాల్గొని, తిరుమల పవిత్రతను దెబ్బతీశారని ఆరోపించారు. తిరుపతిలో కొండపై నల్ల రాయి ఉందని, దాన్ని పాత చెప్పుతో కొడితే ఏమవుతుందని ఆర్ఎస్‌యూ అధ్యక్షుడిగా భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజలు మరిచిపోలేదు అని గుర్తు చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆలయాలకు రక్షణ లేకుండా పోయిందని, అధికారం కోల్పోయిన తర్వాత కూడా కొత్త కుట్రలతో దుష్ప్రచారం చేస్తున్నారని రాంప్రసాద్ విమర్శించారు. జరగని సంఘటనలను జరిగినట్లు, లేని అవమానాలను ఉన్నట్లు చూపించి సోషల్ మీడియాలో విషప్రచారం చేస్తున్నారు. ఇది ఆలయాలపై దాడి మాత్రమే కాదు, కోట్లాది భక్తుల విశ్వాసంపై దాడి అని అన్నారు. శ్రీవారి ప్రసాదాల కల్తీ విషయంలో వైసీపీకి టీటీడీ పవిత్రత గుర్తుకు రాలేదని, అసత్య ఆరోపణలతో పార్టీని బతికించుకోవడానికి జగన్ ఆరాటపడుతున్నారని విమర్శించారు.

# రుషికొండ రిసార్ట్సను సైన్స్, ఆర్ట్స్, హెరిటేజ్ మ్యూజియంగా ఏర్పాటు చేయాలి

## - సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి రాఘవులు

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాత వార్తప్రతినిధి:** రుషికొండ రిసార్ట్సను అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సైన్సు, ఆర్ట్సు, హెరిటేజ్ మ్యూజియం ఏర్పాటు చేయడానికి వినియోగించాలి అని సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి రాఘవులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కోరారు. ఈమేరకు ఆయన శుక్రవారం సిఎంకు లేఖ రాశారు. ప్రధానంగా రాష్ట్రంలోని బాలబాలికల మనోవిజ్ఞాన వికాసాలకు, టూరిజం అభివృద్ధికి, ఇటువంటి మ్యూజియం ఉపయోగపడుతుంది. అన్ని ప్రముఖ నగరాలలో ప్రసిద్ధిగాంచిన సైన్సు మ్యూజియంలు ఉన్నాయన్న విషయాన్ని కూటమి ప్రభుత్వం గమనించాలని ఆయన లేఖలో పేర్కొన్నారు. అలాగే కొత్త రాష్ట్రానికి అన్ని హంగులు కలిగిన గొప్ప నగరంగా రాష్ట్ర రాజధానిగా అమరావతిని నిర్మిస్తామని సిఎం చంద్రబాబు పలుమార్లు ప్రకటించారు. రాజధాని నగరంలో ఉండాల్సిన ఇతర హంగులతోపాటు, భవిష్యత్తు తరాల విద్యా విజ్ఞాన, వినోద సాధనాలుగా సైన్సు మ్యూజియం, జంతు ప్రదర్శనశాల, బొటానికల్ గార్డెన్స్ కూడా ముఖ్యం. ఈ మూడు సౌకర్యాల గురించి కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలి అని సిఎంకు రాసిన లేఖలో రాఘవులు కోరారు.

# గ్లోబల్ స్థాయికి తెలుగు సినిమా

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కేంద్రాన్ని సందర్శిస్తున్న పవన్

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ సినిమాగా మారుతోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఆయన శుక్రవారం నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ఎస్‌డీ క్యాంపస్ చూస్తుంటే మినీ ఇండియాను చూసినట్టు అనిపించింది. నాకు నటనలో శిక్షణ ఇచ్చిన గురువు సత్యానంద్ ఎన్ఎస్‌డీ గురించి తరచుగా చెప్పేవారు. కళలు లేని సమాజంలో హింస ప్రబలే అవకాశం ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, కళా రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు చేసే ఆలోచన ఉందని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తానని ఆయన తెలిపారు.

# సి ఆర్ మీడియా అకాడమీ లో డిప్యూటీ డైరెక్టర్ హోదాలో పదవి బాధ్యతలు చేపట్టిన ఎం. భాస్కర నారాయణ

**విజయవాడ,సెప్టెంబరు 12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సమాచార కేంద్రం( విజయవాడ), లో సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తూ న్న ఎం.భాస్కర నారాయణ పదోన్నతి పై సి ఆర్ మీడియా అకాడమీ లో శుక్రవారం డిప్యూటీ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టారు.. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. పదవి బాధ్యతలు స్వీకరించిన ఎం భాస్కర్ నారాయణ ను సి ఆర్ మీడియా సెక్రెటరీ వి. మణిరాం, అకౌంట్ ఆఫీసర్ శాంతారాం, లైబ్రేరియన్ వి. శేఖర్, జూనియర్ అసిస్టెంట్ ఎం. లోవ రాజు, ఆదిత్య అభినందించారు.

# 2047 నాటికి సువర్ణ ఆంధ్ర నిర్మాణం

## ఎన్ఆర్ఐ వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయవాడ,సెప్టెంబర్ 12,ప్రభాతవార్తప్రతినిధి: ఒక కుటుంబం - ఒక వ్యాపారవేత్త లక్ష్యంతో 2027 నాటికి ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు నెలకొల్పుతున్నామని ఎంఎస్ఎంఈ, ఎస్ఈఆర్‌పీ, ఎన్ఆర్ఐ వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. హైదరాబాద్‌లో ఏఎస్ఎంఈ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మెకానికల్ ఇంజినీరింగ్ కాంగ్రెస్ ఎక్స్‌పోసిషన్ 2025లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికను వివరించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ 166 బిలియన్ అమెరికన్ డాలర్ల జీఎస్‌డీపీ, ఆరు పోర్టులు, మూడు అంతర్జాతీయ విమానాశ్రయాలతో తూర్పు దేశాలకు గేట్వేగా ఎదుగుతోందని తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీ 4.0లో పెట్టుబడి సబ్సిడీలు, టెక్నాలజీ అప్‌గ్రేడేషన్, పన్ను రాయితీలు వంటి అనేక ప్రోత్సాహాలు ఉన్నాయని వివరించారు. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, అలాగే విశాఖ, రాజమహేంద్రవరం, తిరుపతి, ఎన్టీఆర్ జిల్లా, అనంతపురంలో ప్రాంతీయ కేంద్రాలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో 9.2 లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టులు ఆమోదమయ్యాయని, సెమీ కండక్టర్, ఐటి, క్వాంటం టెక్నాలజీలలో రాష్ట్రం ముందడుగు వేసిందని పేర్కొన్నారు. 2047 నాటికి సువర్ణ ఆంధ్ర నిర్మాణం లక్ష్యమని, నవంబర్ 14-15న విశాఖపట్నంలో జరిగే పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-2025కు పెట్టుబడిదారులను ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు, ఎంఎస్ఎంఈల వృద్ధి, క్లస్టర్ అభివృద్ధి, మార్కెట్ లింకేజీలపై ప్రభుత్వ ప్రయత్నాలను వివరించారు. చంద్రబాబు నాయుడు నేతృత్వం వల్ల హైదరాబాదు టెక్‌హబ్‌గా ఎదిగిందని, అదే దిశలో నూతన ఆంధ్రప్రదేశ్ కూడా బలమైన తయారీ కేంద్రంగా రూపుదిద్దుకుంటోందని అన్నారు.

# దేశంలో మోడీ పాలనలో ప్రతి రంగం వేగంగా అభివృద్ధి

## టిఎస్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** వికసిత్ భారత్-2047 లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశంలోని రైతులు, వ్యాపారులు, మౌలిక సదుపాయాతోపాటు ప్రతి రంగంలోనూ వేగంగా అభివృద్ధి చెందు తుందని ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడారు.

ఈ నెల 17వ తేదీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా నిర్వహించబోయే సేవాపక్షం అభియాన్ దేశ వ్యాప్తం గా నిర్వహించడం జరుగుతుందన్నారు.

తెలంగాణలో సైతం సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహిం చుకుంటున్నామని, 15 రోజులపాటు నిర్వహించే సేవా పక్వాడ్ కార్యక్రమం సమాజం పట్ల మన బాధ్యతను సేవ ఆవశ్యకతను తెలియ జేయడంతోపాటు సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించడంలో మార్గనిర్దేశం చేస్తుంద న్నారు. సేవా పక్షం అభియాన్ సందర్భంగా ఈ 15 రోజుల పాటు ప్రజల కు అభివృద్ధి,

సామాజిక సేవ, ఆత్మనిర్భరత, ఎన్విరాన్మెంట్ కేర్, యువత భాగస్వామ్యమయ్యేలా వివిధ కార్యక్రమాలను విజయవంతం చేయాలి.

ముఖ్యంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఆసియా కప్‌లో.. మహాపోరు






## హై వోల్టేజ్ మ్యాచ్‌పై దృష్టి

## పాకిస్థాన్‌తో టీమిండియా ఢీ

**న్యూఢిల్లీ:** యుఎఇపై టీమిండియా ఘన విజయం సాధించిన తర్వాత, ఇప్పుడు అందరి దృష్టి పాకిస్థాన్‌తో జరగబోయే హైవోల్టేజ్ మ్యాచ్‌పై పడింది. ఈ నెల 14 సూపర్ సండే రోజున జరిగే ఈ మహా పోరులో భారత జట్టులో ఏయే ఆటగాళ్లు ఉంటారో అనేదానిపై బిసిసిఐ సెలక్టర్ల కమిటీ కసరత్తు చేస్తోంది. పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఐదుగురు బ్యాట్స్ మెన్లు, ముగ్గురు ఆల్ రౌండర్లు, ముగ్గురు బౌలర్లు ఈ 11 మందితోనే టీమిండియా బరిలోకి దిగే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. యూఎఇతో ఆడిన జట్టునే పాకిస్థాన్‌తో కూడా ఆడనుంది.

భారత ప్లేయింగ్ ఎలెవన్ బ్యాట్స్‌మెన్లుగా శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్) ఇక ఆల్‌రౌండర్లుగా హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, బౌలర్లుగా కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా ఉండనున్నారు. మరోపక్క భారత్‌తో తలపడే పాకిస్థాన్ జట్టులో సల్మాన్ అలీ అఘా (కెప్టెన్), అబ్రర్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫకార్ జమాన్, హ్యారీస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ టలట్, ఖుష్దిల్ షా, మహమ్మద్ హారీస్(కీపర్), మహమ్మద్ నవాజ్, మహమ్మద్ వసీం జూనియర్, సహిబ్జాదా ఫర్హాన్, సయీమ్ అయుబ్, సల్మాన్ మిర్జా, షాహిన్ షా అఫ్రిది, సుఫ్యన్ మోఖీమ్ ఉన్నారు. ఇక ప్రస్తుత ఫామ్‌ను పరిగణలోకి తీసుకున్నా టీమిండియానే హాట్ ఫేవరేట్‌గా కనిపిస్తోంది. టీ20ల్లో టీమిండియా వరల్డ్ ఛాంపియన్‌గా ఉండగా, పాకిస్థాన్ 8వ స్థానంలో ఉంది. అంతేకాకుండా పాక్‌లో సీనియర్ ఆటగాళ్లు ఎవరూ లేరు. ఆ జట్టు పూర్తిగా కుర్రాళ్లతో ఉంది. మరోవైపు భారత్ వరల్డ్ బెస్ట్ టి20 ప్లేయర్లతో భీకరంగా కనిపిస్తోంది.

అయితే టి20 ఫార్మాట్‌లో ఏజట్టును తక్కువ అంచనావేయలేం. అంతేకాకుండా భారత్-పాక్ మ్యాచ్ అంటే ఒత్తిడితో కూడినపోరు. ఎవరు ఈ ఒత్తిడిని అధిగమిస్తే ఆ జట్టునే విజయం వరిస్తుంది. కాగా ఆసియా కప్‌లో భారత్‌దే పూర్తి ఆధిపత్యం. 1984లో ఈ టోర్నీ మొదలవ్వగా ఇప్పటి వరకు 16 ఎడిషన్స్ జరిగాయి. ఇందులో భారత్, పాకిస్థాన్ 15 ఎడిషన్స్ ఆడాయి. అత్యధికంగా భారత్ 8 సార్లు విజేతగా నిలిస్తే పాకిస్థాన్ కేవలం రెండు సార్లు మాత్రమే గెలుపొందింది. శ్రీలంక 6సార్లు గెలిచింది. భారత్, పాకిస్థాన్ ఆడిన 15 ఎడిషన్లలో ఇరు జట్లు ఒక్కసారి కూడా ఫైనల్లో తలపడలేదు.




## హాంకాంగ్ ఓపెన్.. సెమీఫైనల్లో

## సాత్విక్, చిరాగ్ జోడీ

**న్యూఢిల్లీ:** హాంకాంగ్ ఓపెన్ 2025లో సాత్విక్ చిరాగ్ జోడీ అద్భుతమైన విజయంతో సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. మూడు గేమ్‌ల థ్రిల్లర్‌లో భారత ద్వయం మలేషియాకు చెందిన జునైదియాప్‌ను ఓడించింది. శుక్రవారం జరిగిన హాంకాంగ్ ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత స్టార్ పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి-చిరాగ్ శెట్టి మలేషియాకు చెందిన ఆరిఫ్ జునైది-రాయ్ కింగ్ యాప్‌పై విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఇటీవలి బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన తర్వాత ప్రపంచ 9వ ర్యాంక్‌లో ఉన్న ఈ జంట, సమన్వయం, అవిశ్రాంతమైన దాడి ప్రదర్శించి, 64 నిమిషాల ఉత్కంఠభరితమైన టోర్నీలో మలేషియా ప్రత్యర్థులను 21-14, 20-22, 21-16 తేడాతో ఓడించారు. ఎనిమిదో సీడ్ జట్టు ఆట మొదలుపెట్టినప్పటికీ, తొలి గేమ్‌లో 12 పాయింట్లను నమోదుచేసుకుంది. రెండవ గేమ్‌లో జునైది-యాప్ భారత్‌తో హోరాహోరీగా నిలిచారు. 6-ఆల్‌తో సమం చేశారు. సాత్విక్-చిరాగ్ 20-ఆల్‌తో సమంచేయడానికి పోరాడినప్పటికీ, మలేషియన్లు అడ్డుకున్నారు. అయితే, మూడవ గేమ్‌లో, భారత ఆటగాళ్లు తమస్థాయిని గణనీయంగాపెంచుకుని చివరినాలుగులో తమస్థానాన్ని పదిలం చేసుకున్నారు.

## గ్రాండ్ స్విస్‌లో నిహాల్, వైశాలి విజయం

### గుకేష్ వరుసగా మూడో ఓటమి



**న్యూఢిల్లీ:** గ్రాండ్ స్విస్ 2025లో నిహాల్ సరిన్, వైశాలి విజయాలు సాధించి ఆధిక్యాన్ని సాధించారు. ఇదే సమయంలో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేష్ టోర్నమెంట్‌లో వరుసగా మూడో ఓటమిని ఎదుర్కొన్నాడు. ఉజ్బెకిస్థాన్‌లో శుక్రవారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ నిహాల్ సరిన్, గ్రాండ్ మాస్టర్ వైశాలి రమేష్‌బాబు తమ తమ విభాగాలలోని 7వ రౌండ్‌లో విజయాలు నమోదు చేసి మంచి ఫామ్‌ను కొనసాగించారు. నిహాల్ సరిన్ అప్పటి ఛాంపియన్ ఇరాన్‌కు చెందిన పర్హామ్ మాగ్‌సూద్లూపై విజయం సాధించాడు.

ఇప్పుడు 5.5/7 పాయింట్లతో జర్మనీకి చెందిన మాథియాస్ బ్లూబామ్‌తో కలిసి ఓపెన్ విభాగంలో టోర్నమెంట్‌లో జాయింట్ లీడర్‌గా ఉన్నాడు. మథియాస్ అర్జున్ ఎరిగైసిని ఓడించి నిహాల్‌తో సమం చేశాడు. దీంతో ఏడు ఆటలలో అతని ప్రస్తుత 4.5 పాయింట్లతో అర్జున్ లీడర్‌బోర్డ్‌లోని టాప్ 10 నుండి పడిపోయాడు. ఇక మహిళల గ్రాండ్ స్విస్‌లో వైశాలి ఏకైక ఆధిక్యంలో ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ వైశాలి, చైనాకు చెందిన గువో క్విపై ఏడో రౌండ్ విజయంతో మహిళల విభాగంలో మరోసారి ఏకైక ఆధిక్యాన్ని సాధించి టైటిల్‌ను దక్కించుకోవాలనే పట్టుదలతో ఉంది. ఆమె ఇప్పుడు ఏడు ఆటల నుండి 6 పాయింట్లను కలిగి ఉంది. అలాగే ఓపెన్ విభాగంలో డిఫెండింగ్ ఛాంపియన్ విదిత్ గుజరాతీ వరుసగా రెండు విజయాలతో టోర్నీలోకి తిరిగి వచ్చాడు. మరోవైపు ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజు పోరాటం కొనసాగింది. అతను ఈ టోర్నీలో వరుసగా మూడో ఓటమిని ఎదుర్కొన్నాడు. లీడర్‌బోర్డ్‌లో టాప్ 80 నుండి బయటపడ్డాడు.

## భారత్, ఆసీస్‌ల మధ్య

## 14 నుంచి వన్డే సిరీస్




**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా, భారత మహిళల జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఈ నెల 14 నుంచి ప్రారంభం కానుంది. తొలి రెండు మ్యాచ్‌లు న్యూ చండీగఢ్‌లోని మహారాజా యాదవీంద్ర సింగ్ స్టేడియంలో జరగనున్నాయి. మూడో వన్డేకు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. ఇప్పటి వరకు భారత్, ఆస్ట్రేలియా జట్లు వన్డే క్రికెట్‌లో 56 సార్లు ముఖాముఖిగా తలపడ్డాయి. ఇందులో 46 మ్యాచ్‌ల్లో ఆసీస్ విజయం సాధించింది. టీమ్‌ఇండియా కేవలం 10 మ్యాచ్‌ల్లోనే గెలిచింది. చివరి ఐదు వన్డేల్లోనూ ఆసీస్ గెలవడం గమనార్హం. సెప్టెంబర్ 30 నుంచి మహిళల వన్డే ప్రపంచకప్ జరగనుంది. ఈ మెగాటోర్నీకి భారత్, శ్రీలంక దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. ఈ క్రమంలో ఈ మెగాటోర్నీకి సన్నాహకంగా వన్డే సిరీస్‌ను ఉపయోగించుకోవాలని ఇటు భారత్, అటు ఆస్ట్రేలియాలు భావిస్తున్నాయి. భారత్, ఆస్ట్రేలియా మహిళల వన్డే సిరీస్ షెడ్యూల్ ప్రకారం తొలి వన్డే ఈ నెల 14న, రెండో వన్డే 17న, మూడో వన్డే 20న జరగనుంది. భారత జట్టులో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతి రెడ్డి , రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, సయాలీ సత్‌ఘరే, రాధా యాదవ్, శ్రీ చరణి, స్నేహ రాణా, ఉమా చెత్రీ (వికెట్ కీపర్). ఇక ఆస్ట్రేలియా జట్టులో అలిస్సా హీలీ (కెప్టెన్), నికోల్ ఫాల్టమ్, ఫోబ్ లిచ్‌ఫీల్డ్, బెత్ మూనీ, జార్జియా వోల్, తహ్లియా మెక్‌గ్రాత్ (వైస్ కెప్టెన్), ఆష్లీ గార్డనర్, కిమ్ గార్త్, గ్రేస్ హారిస్, అలానా కింగ్, చార్లీ నాట్, ఎల్లీస్ పెర్రీ, అన్నాబెల్ సదర్లాండ్, డార్సీ బ్రౌన్, సోఫీ మోలినెక్స్, మేగాన్ షట్, జార్జియా వేర్‌హామ్ ఉన్నారు.

## వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో..

## ఒకే ఒక్క ఆశాకిరణం గాథా ఓటమి

### పతకం లేకుండా ముగిసిన భారత్ ప్రచారం



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్, ఆర్ఒ16లో ఒకే ఒక్క ఆశాకిరణం గాథా ఖడకే నిష్క్రమణతో భారత్ రికర్వ్ ఆర్చరీ ప్రచారం పతకం లేకుండా ముగిసింది. దక్షిణ కొరియాలోని గ్వాంగ్జులో శుక్రవారం జరిగిన ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ 2025లో 15 ఏళ్ల గాథా ఖడకే యొక్క ఆశాజనక ప్రదర్శన 16వ రౌండ్‌లో ముగిసింది. ఆమె దక్షిణ కొరియాకు చెందిన పారిస్ ఒలింపిక్ ఛాంపియన్ లిమ్ సిహియోన్ చేతిలో 0-6 తేడాతో వరుస సెట్ల ఓటమిని ఎదుర్కొంది. అనుభవజ్ఞురాలైన లిమ్ సిహియోన్ ముందు గాథాకు ఎలాంటి అవకాశం దక్కలేదు. ఆమె మ్యాచ్‌ను 30 పరుగులతో ప్రారంభించి, తొలి సెట్‌ను 4 పాయింట్ల తేడాతో గెలుచుకుంది. గాథాకు ఎటువంటి లయతో పాటుగా, 10-రింగ్‌లో ఒక్క షాట్ కూడా దొరకలేదు, అలాగే 8-రింగ్‌లో రెండు షాట్లు కూడా వేసింది. ఇది లిమ్‌కు మరింత అవకాశంగా మారింది. దీంతో గాథా చివరి 8 స్థానాల్లోకి చేరుకోలేకపోయింది. ఆమె నిష్క్రమణతో భారత్‌వరుసగా మూడవ ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రికర్వ్ విభాగంలో పతకం లేకుండా పోయింది. ఈ ఛాంపియన్‌షిప్‌లలో భారతదేశం కేవలం రెండు పతకాలను మాత్రమే సాధించింది.

**ముంబయి,సెప్టెంబరు 12:** దేశీయ ఈక్విటీమార్కెట్ల బెంచ్‌మార్క్ సూచీలు వరుసగా ఎనిమిదోరోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. ప్రత్యేకించి వారాంతంరోజున నిఫ్టీ 50 సూచీ 25,100వద్ద నమోదుచేసింది. ఇండోఅమెరికా ఉద్రిక్తతలు కొంతమేర సడలుతాయన్న అంచనాలు, అమెరికా



కార్మికగణాంకాల విడుదల కూడా సెంటిమెంట్‌కు తోడయింది. ఫెడ్‌రిజర్వు రేట్‌కట్ కూడా ఉండవచ్చన్న అంచనాలు సూచీలకు మద్దతునిచ్చాయి. అలాగే భారత్‌పై సుంకాలు వేయాలన్న అమెరికా డిమాండ్‌ను ఈయూ దేశాలు తిరస్కరించవచ్చని ఇన్వెస్టర్లు బలంగా నమ్మారు.

## ఎనిమిదోరోజూ లాభాల్లోనే సెన్సెక్స్,నిఫ్టీ!

అలాగే రిటైల్‌ద్రవ్యోల్బణ గణాంకాలు విడుదలయినా మార్కెట్ల తర్వాతే రావడంతో ప్రభావం కనిపించలేదు. ఇక ఖనిజవనరుల కంపెనీలు, ఆర్థికసేవల కంపెనీలు లాభాల్లో ముగిస్తే ఎఫ్ఎంసిజి, పిఎస్‌యు బ్యాంకులు క్షీణించాయి. రక్షణరంగ షేర్లు భారీగాపెరిగాయి. ఆరు భావితరం సబ్‌మెరైన్ల తయారీకి చర్చలు ప్రారంభించడమే ఇందుకు కారణం, బిఎస్‌ఇ సెన్సెక్స్ 355.97 పాయింట్లుపెరిగి 81,904.70 పాయింట్లవద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ కూడా 108.50 పాయింట్లుపెరిగి 25,114వద్ద ముగిసింది. ఎనిమిది సెషన్లలో నిఫ్టీసూచీ 2.17శాతం పెరిగింది. ఇక బెల్ 3.67శాతం, బజాజ్‌ఫైనాన్స్ 3.41శాతం, ఐసిసిఐబ్యాంకు 1.13శాతం నిఫ్టీలోపెరిగాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.09పెరిగితే స్మాల్‌క్యాప్‌సూచీ 0.27శాతం క్షీణించాయి. 2061 కంపెనీల షేర్లు పెరిగితే 2082 షేర్లు క్షీణించాయి. 168 షేర్లు స్థిరంగా కొనసాగాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు 88.25వద్ద ముగిసాయి. ఎంసిఎక్స్‌లో గోల్డ్‌ఫ్యూచర్స్ అక్టోబరు మూడోతేదీనాటికి 0.34శాతంపెరిగి 1,09,354గా నిలిచింది. బ్రెంట్‌ముడిచమురు నవంబరునెలకకుగాను 30 సెంట్లు తగ్గి బ్యారెల్ ఒకటీ66.6డాలర్లుగా నడిచింది.

## 3.2 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణలో 'అలీబాబా'




వాణిజ్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** అంతర్జాతీయంగా ఈకామర్స్ విస్తరణతోపాటు క్లౌడ్ బిజినెస్‌ను మరింతగా పెంచుకునేందుకుగాను చైనాకు చెందిన అలీబాబా గ్రూప్ హోల్డింగ్స్ 3.2 బిలియన్ డాలర్ల నిధులు సమీకరించాలని చూస్తోంది. కన్వర్టిబుల్ సీనియర్‌నోట్స్, జీరోకూపన్ పద్ధతిలో ఈనిధులు సమీకరించనున్నట్లు చైనాసంస్థచెపుతోంది. 2032 నాటికి ఈనోట్స్ విముక్తికి అంటే కాలపరిమితి తీరిపోతుంటాయి. ప్రైవేటు ఆఫరింగ్ ద్వారా అమెరికాయేతర ఇన్వెస్టర్లుకు మాత్రమే ఈ బాండ్లను విక్రయిస్తుంది. ఎలాంటి వడ్డీ చెల్లించదు కాని బాండ్ హోల్డర్లు వీటిని ఆలిబాబా అమెరికా లిస్టింగ్ ఉన్న షేర్లుగా మార్చుకునే వెసులుబాటు ఉంది. అయితే బదలీ తర్వాత కంపెనీ షేర్లరూపంలోకానీ, నగదు రూపంలోకానీ లేదా రెండుపద్ధతుల్లోకూడా చెల్లించే వీలుంది. ఈ నిధుల్లో 80శాతం క్లౌడ్ ఇన్‌ఫ్రాకోసం, డేటా సెంటర్లను విస్తరించాలని, టెక్నాలజీ మెరుగుదల, సేవల్లో మరింత మెరుగుదలను చూపించేందుకు వాడతామని చెపుతోంది. ఇక 20 శాతం మాత్రం అంతర్జాతీయ ఈకామర్స్ రంగాల్లో వినియోగిస్తామని చెపుతోంది. అంతర్జాతీయంగా మార్కెట్ విస్తరణ, మనుగడ, ఉనికి, సామర్థ్యం మరింతపెంచుకోవాలని అలీబాబా నిర్ణయించింది. హాంకాంగ్ లిస్ట్ అయిన షేర్లు 0.4శాతంపెరిగి హాంకాంగ్ డాలర్స్‌లో 143.30గా నడిచాయి. హ్యాంగ్‌సెంగ్ సూచీ 0.4శాతం క్షీణించినా కంపెనీషేర్లుపెరిగాయి. ఈ ఏడాదిలోనే కంపెనీ షేర్లు 72శాతంపెరిగాయి. హ్యాంగ్‌సెంగ్ 30శాతం పెరిగితే కంపెనీ షేర్లు 72శాతం పెరగడం గమనార్హం. అంతకుముందే కంపెనీ 12 బిలియన్ హాంకాంగ్ డాలర్ల నిధులను బదలీకి సానుకూలమైన బాండ్లరూపంలో సమీకరించింది. 29 రీజియన్లలో 89 జోన్లలో ఆలిబాబా క్లౌడ్ కొనసాగుతోంది. అంతేకాకుండా ఆలిబాబా కొత్త ఎఐచిప్‌ను కూడా డెవలప్‌చేస్తోంది.

## పసిడి తులం రూ.1.11 లక్షలు!

### మళ్లీ నింగిని తాకుతున్న బంగారం

**ముంబయి, సెప్టెంబరు 12:** బంగారం ధరలు మళ్లీ జోరందుకున్నాయి. ఒకరోజు స్వల్పంగా తగ్గినా మరుసటిరోజు నింగిని తాకుతున్నాయి. ముందురోజు స్వల్పంగా తగ్గిన ధరలు శుక్రవారం మళ్లీ నింగికి ఎగిసాయి. పండగ సీజన్ సమీపిస్తుండటంతో బంగారం కొనుగోలు చేయాలనుకు మహిళలకు షాకిస్తూ నేడు పసిడి ధరలు భారీగా పెరిగాయి. ఈ పెరుగుదల ఇలాగే కొనసాగితే వచ్చే ఏడాది బంగారం ధర 4,500 డాలర్ల వరకు వెళ్లే అవకాశం ఉందని గోల్డ్‌మాన్‌శాక్స్ సూచించింది. భారతదేశంలో రూ. 1.45 లక్షల వరకు ఉంటుందని అంచనా వేసింది. నిపుణుల ప్రకారం దీపావళి నాడు 10 గ్రాముల ధర 1.25 లక్షలకు చేరవచ్చని అంచనా. శుక్రవారం తెలుగు రాష్ట్రాల్లో 10 గ్రాములు బంగారం ధర రూ.1,11,280 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 100 గ్రాములు బంగారం ధర రూ.7,700 పెరిగి రూ. 11,12,800 వద్ద ట్రేడ్ అవుతోంది. సెప్టెంబర్ 12, శుక్రవారం బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము ధర రూ.77 పైసలు పెరిగింది. ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.11,128 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర 10,200 వద్ద ట్రేడ్ అవుతోంది.




ఇక 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.8,346 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.7,700 పెరిగి రూ. 11,12,800 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ. 10,20,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.8,34,600 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను పరిశీలిస్తే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,02,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,460 గా నమోదైంది. విజయవాడ విషయానికి వస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,02,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,460 గా నమోదైంది. చెన్నైలో బంగారం ధరలను చూసినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,710 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,02,400 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.84,550 గా నమోదైంది. బంగారం ధరలపై గోల్డ్‌మన్ సాచ్స్ షాకింగ్ నివేదిక ధంతేరస్, దీపావళికి పసిడి కొనుగోలు చేసేవారికి బిగ్ అలర్ట్ ముంబైలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,02,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,460 గా నమోదైంది. ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,430 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బ్నీ ధర రూ. రూ. రూ.1,02, 150 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,610 గా నమోదైంది. ఇక అహమ్మదాబాద్ లో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,330 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల ధర రూ.1,02,050 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,510 గా నమోదైంది. బెంగుళూరులో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,02,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,460 గా నమోదైంది. కలకత్తా విషయానికి వస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,02,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,460 గా నమోదైంది. విశాఖపట్నం విషయానికి వస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,11,280 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,02,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.83,460 గా నమోదైంది.

## 10% విక్రయానికి బాలాజి వాఫర్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** గుజరాత్‌కేంద్రంగా పనిచేస్తున్న బాలాజి వాఫర్స్ నాలుగువేల కోట్ల విలువైన వాటాలను విక్రయించేందుకు నిర్ణయించింది. వచ్చే ఐపిఒలోనే ఈ వాటాల విక్రయం జరుగుతుందని అంచనా. పదిశాతం వాటా విలువలు సుమారు 40 వేల కోట్లుగా కంపెనీల విలువలున్నట్లు వెల్లడి అయింది. ఎఫ్ఎంసిజి రంగంలో ఇదే పెద్ద డీల్ అవుతుందని నిపుణుల అంచనాగా ఉంది. ఐటిసి, పెప్సికో వంటిప్రముఖ సంస్థలు కొనుగోలుకు ఆసక్తిచూపిస్తున్నట్లు మార్కెట్ వర్గాల సమాచారం. చందుబాయ్ విరాని స్థాపించిన ఈ కంపెనీ నేడు బహుముఖంగావిస్తరించింది. ఆలు చిప్స్, నమ్‌కీన్స్ ఇతర ఉత్పత్తులు యుకె, యుఎస్, పశ్చిమాసియాలకు కూడా ఎగుమతి అవుతున్నాయి. రెండు,మూడోశ్రేణి మార్కెట్లలో లీడర్‌గా మారుతోంది. పెప్సికో, లేస్, ఐటిసి బింగో వంటి వాటిని కూడా అధిగమిస్తోంది. ఇపుడు 10% వాటా విక్రయంతో నాలుగువేలకోట్ల నిధులు సమీకరించాలని ప్రైవేటు ఈక్విటీ, సంస్థాగత ఇన్వెస్టర్లనుంచే నిధులు సమీకరణకు నిర్ణయించింది.

## నెక్స్‌జెన్ సెమికండక్టర్స్ రూ.1500 కోట్ల నిధుల సమీకరణ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** నెక్స్‌జెన్ సమికండక్టర్స్ కంపెనీ గుజరాత్‌లో ఏర్పాటుచేయనున్న చిప్ ఫ్యాక్టరీకోసం రూ.1000 నుంచి 1500 కోట్లు నిధులు సమీకరించాలని నిర్ణయించింది. ఈక్విటీ ఇతర మార్గాల్లో వచ్చే 12నెలల్లోనే ఈనిధులను సమీకరిస్తామని కంపెనీ ప్రకటించింది. నెక్స్‌జెన్ దశలవారీగా 8800 కోట్లు నిధులు సమీకరించి భారత్‌లో పూర్తిస్థాయి సమీకృత సిలికాన్, సిలికాన్ కార్బైడ్ పవర్ సెమికండక్టర్ ప్లాట్‌ఫామ్‌గా గుజరాత్‌లోని ధోలేరాలో నిర్మిస్తామని చెపుతోంది. నెక్స్‌జెన్‌ప్రస్తుతం వేఫర్‌లనుంచి పవర్ ఎలక్ట్రానిక్స్ విడిభాగాలకు విస్తరిస్తోంది. సెమికండక్టర్ రంగంలో భారత్ స్వయంసమృద్ధి దిశగా విస్తరించేందుకువీలుగా ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలకుతోడు ప్రైవేటు ఈక్విటీనిధుల సమీకరణతో కంపెనీలు విస్తరణ బాటపట్టాయి. ఇందులోభాగంగానే నెక్స్‌జెన్ కంపెనీ కూడా ఇపుడు 1500 కోట్లు సమీకరిస్తోంది. మొత్తంగా దశలవారీగా భారత్‌లో కీలక పరిశ్రమగా ఎదిగేందుకు కంపెనీని బహుముఖంగా విస్తరించాలని మొత్తం 8800కోట్లునిధులు సమీకరిస్తామని చెపుతోంది. భారత్‌లో ఇపుడు సెమి కండక్టర్లయుగం నడుస్తోంది. మలేసియా కంపెనీఐవిపి, మాల్వికా అగర్వాల్, హర్ష్‌అగర్వాల్, ఆయుష్ గోయల్‌లకు చెందిన ట్రాన్స్‌వరల్డ్,మైయోటిక్ వంటి సంస్థలు ముందుకువస్తున్నాయి.

## 2.07%గా రిటైల్ ద్రవ్యోల్బణం!

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 12:** భారత్ రిటైల్‌ద్రవ్యోల్బణం ఆగస్టునెలలో 2.07శాతంగానమోదయింది. అంతకుముందు నెలలో 1.61 శాతంనుంచి స్వల్పంగా పెరుగుదలనమోదయింది. కేంద్ర అర్థగణాంకశాఖ విడుదలచేసిన వివరాలప్రకారం తొమ్మిదినెలలపాటు ధరల్లో సడలింపులు కనిపించాయి. అందువల్లనే జులై వరకూ ద్రవ్యోల్బణం రిజర్వుబ్యాంకు అంచనాలకు అనుగుణంగానే నడిచింది. ఇపుడు ఆగస్టులో కూడా అంచనాలకు అనుగుణంగానే ఉన్నప్పటికీ గతనెలతో పోలిస్తే కొంతమేర పెరిగింది. ఆహారద్రవ్యోల్బణం ఆగస్టునెలలో మైనస్ 0.69శాతంగా ఉంది. 107 బేసిస్‌పాయింట్లుపెరిగింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ద్రవ్యోల్బణం మైనస్ 0.70గా న,మైనస్ 0.58 శాతంగానే ఉన్నాయి. రాష్ట్రాలవారీగాచూస్తే కేరళలో అత్యధిక ద్రవ్యోల్బణం నమోదయింది. 9.04శాతంగా నిలిస్తే అస్సాంలో మాత్రం కనిష్టంగా అదికూడా ప్రతికూలంగా నమోదయింది. మైనస్ 0.66శాతంగా ఉన్నట్లు ప్రకటించింది. గత ఏడాది గణాంకాలనుచూస్తే అక్టోబరులో 6.21శాతంగాఉంది. అప్పటినుంచి తగ్గుతూ వచ్చింది. ఆ తర్వాత 2.82శాతం, 2.1శాతం, 1.55 శాతంగా నమోదయ్యాయి. ఆహార ఉత్పత్తుల ధరలు పెరగడంవల్ల ఆగస్టునెలలో



కొంతమేర ద్రవ్యోల్బణం పెరుగుతుందని రాయిటర్స్ వంటి సంస్థలు అంచనా వేసాయి. జులైలో అయితే ఎనిమిదేళ్ల కనిష్టానికి అంటే 1.55శాతం నమోదయింది. ఇక పట్టణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం 2.47శాతంగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణం వరకూ మైనస్ 1.90శాతంగాఉంది. అదే 2025 ఆగస్టులో మైనస్ 0.58 శాతంగా నమోదయింది. గ్రామీణప్రాంతాల్లో కీలక ద్రవ్యోల్బణం ఆహార ద్రవ్యోల్బణం పరంగా ఆగస్టునెలలో 1.69శాతంగా ఉంది. అదే గతనెలలో 1.18శాతంగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14